RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 359 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఏప్రిల్, 6, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## భద్రాద్రిలో నేడు శ్రీసీతారాముల కళ్యాణం

**హాజరు కానున్న సీయం రేవంత్**

భరీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

తొమ్మిది సంవత్సరాల తర్వాత ప్రభుత్వం తరపున సీఎం హెూదాలో భద్రాద్రికి రేవంత్ రెడ్డి
స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ దంపతులు
2015, 2016 సంవత్సరాలలో జరిగిన సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
అప్పటి నుంచి నేటి వరకూ భద్రాద్రిలో జరిగే శ్రీరామ నవమి వేడుకలలో పాల్గొనని కేసీఆర్
9 సంవత్సరాల తర్వాత నేడు రామయ్య కళ్యాణానికి సీఎం హెూదాలో రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక:** దక్షిణ అయోధ్య భద్రాద్రి పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి పురస్కరించుకొని మిథిలా స్టేడియంలోని శిల్పకళా శోభిత కళ్యాణ మండపంలో శ్రీ సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. తొమ్మిది సంవత్సరాల తర్వాత ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రా లు సమర్పించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015, 2016 సంవత్సరా లలో జరిగిన సీతారాముల కళ్యాణానికి మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వా మి వారికి పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చారు. అప్పటి నుంచి నేటి వరకూ భద్రాద్రిలో జరిగే శ్రీరామ నవమి వేడుకలలో కేసీఆర్ పాల్గొనలేదు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రులు ఒక సారి ప్రభుత్వ సీఎస్ దంపతులు, మరోసారి కేసీఆర్ మనమడు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమ ర్పించారు. 9 సంవత్సరాల తర్వాత నేడు ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి రామయ్య కల్యాణానికి ప్ర భుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించేందు కు భద్రాద్రి రానున్నారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులతో భద్రాద్రి భక్తా ద్రిగా మారిపోతుంది. రామయ్య కల్యాణానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పలువురు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయ మూర్తులు రానున్న నేప థ్యంలో భద్రాచలం పట్టణంలో శనివారం నుం డేభారీబందోబ స్తు నిర్వహించారు. విధుల్లో ఉండను న్నారు.మావోయి స్టు ప్రభావిత ప్రాంతం కావ డంతోప్రత్యేక భద్రతా బలగాలు ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. భద్రాద్రిలో నేడు జరిగే శ్రీసీతారాముల కళ్యాణంతిలకించడానికి ఇప్పటికే పెద్ద ఎత్తున భక్తులు భద్రాద్రి తరలి వచ్చారు.

## హెచ్‌సియు భూముల తప్పుడు ప్రచారంపై..

# ప్రభుత్వం సీరియస్

- ఏఐ ఆధారిత ఫేక్ ఫొటోలు, వీడియోలతో సోషల్ మీడియాలో అపోహలు
- కేంద్ర మంత్రులు, సినీ ప్రముఖులు కూడా ఫేక్ కంటెంట్‌కు బలి - ఫేక్ కంటెంట్ విస్తరణపై కోర్టు విచారణ కోరనున్న రాష్ట్ర ప్రభుత్వం



**హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమ ంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నె ంబర్ 25లో ఉన్న భూము ల్లో గత 25 ఏండ్లుగా ఎ న్నో ప్రాజెక్టులు నిర్మిం చారు. ఐఎస్బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐ ఐటీ, ప్రైవేటు బిల్డింగ్ లు, రెసిడెన్షియల్ అపార్టుమె ంట్లు, హైదరాబాద్ యూనివ ర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మిం చేటప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందో ళనలు జరగలేదని అధికారులు ముఖ్య



మంత్రికి దృష్టికి తీసుకు వచ్చా రు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ వి ధ్వంసం లాంటి వివా దాలు కూడా లేవన్నారు. అలాంట ప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎ కరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎం దుకు వివాదాస్పదమైందని సమా వేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీ య స్థాయిలో చర్చకు దారి తీసిందని అధి కారులు ముఖ్యమంత్రికి వివరించారు. వా స్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిం దని అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడి యోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలుతయారు చేశారనిపోలీసు అధి కారులు సీఎంకు వివరించారు.

# వచ్చే ఎన్నికలలో కొత్తవారికి ప్రాధాన్యం

## ఆయారాం గయారాంలు మనకొద్దు - తేల్చి చెప్పిన కెసిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక:** రాబోయే ఎన్నికలలో ఎక్కువ మందికి స్థానం కల్పిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసా ఇచ్చారు. ఆయారాం గయారాం నేతలు మనకొద్దని తేల్చి చెప్పారు.. పార్టీ వీడిన వారిని తిరిగి చేర్చుకునే ప్రసక్తి లేదన్నారు.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పలు సీట్లకు ఉప ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలుపొందడం ఖాయమన్నారు. అలాగే.. మనకు బీజేపీ, కాంగ్రెస్ ఎవరూ పోటీ కాదన్నారు. కాంగ్రెస్ పాలనను అనుభవిస్తున్న ప్రజలు పదేళ్లవరకు మళ్లీ దానికి ఓట్లు కూడా వేయం న్నారు. అందుకే ప్రజలు ఎన్నికల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని.. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పీడ పోతుందా అని చూస్తున్నారని అన్నారు. మళ్లీ వారు బీఆర్ఎస్ ప్రభు త్వం రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. విపక్షం లో ఉన్నప్పడు ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని హితవు పలికారు.



## కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్

# తదుపరి టార్గెట్..

*- రాహుల్ సంచలన వ్యాఖ్యలు*

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 05:** వక్ఫ్ బిల్లుపై వివాదం ఓవైపు కొనసాగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ "ఆర్గనైజర్"లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యాథలిక్ సంస్థలు 7 కోట్ల హెక్టార్ల భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లోని ఆర్టికల్ పేర్కొన్నట్టు రాహుల్ తెలిపారు."వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్గనైజర్ ఆర్టికల్ ఆధారంగా వచ్చిన ఒక వార్తా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్‌జతచేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా పలువులు బీజేపీ నేతలు ఈ బిల్లుకు క్రైస్తవ సంఘాలు, కేరళ కేథలిక్ బిషప్ కౌన్సిల్ మద్దతు తెలిపినట్టు



చెప్పారు. దేశంలో వక్ఫ్‌కు 39 లక్షల ఎకరాలు ఉన్నట్టు ఒక అంచనాగా ఉందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తెలిపారు.

## కుల వివక్షతను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి

# బాబు జగ్జీవన్ రామ్ : స్పీకర్



హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక: చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సంద ర్భంగా శనివారం వికారాబాద్ పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు అన్నా రు. స్వాతంత్ర్య సమరంలో సైతం పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆ యన సొంతం అన్నారు. 1936 నుంచి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు.అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రి గా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. 1971లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయం లో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న ఆయన నాటిప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగ ణంగా విజయవంతంగా సేనలను నడిపించ డం తో పాటు గా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వ హించారని తెలిపారు.

## రేషన్ షాపుల్లో ఇచ్చేది ప్రధాని మోడీ బియ్యమే!

### బండి సంజయ్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలో మొన్నటి నుంచి కాంగ్రెస్ ప్రారంభించిన సన్న బియ్యం పథకం.. ప్రధాని మోడీబియ్యమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శనివారం ఆయన బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. మో డీ బియ్యాన్ని సక్రమంగా అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. అన్ని రేషన్ దుకాణాల్లో మోడీ బియ్యం తీసుకోడానికి ప్రజలు బారులు తీరుతున్నారని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం బియ్యం అం దిస్తుంటే.. మంది పెండ్లీ కి పోయి మంగళ హారతి పట్టినట్లు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రధాని మోడీ, కేంద్రం పేరు ప్రస్తావించకుండా వాళ్ల పథ కంగా చిత్రీకరించారని ఆరోపించారు. బియ్యం పంపిణీ పథకంపై వీధి నాటకాలు వేసే వారికంటే కాంగ్రెస్ పార్టీల నేతలు అంతకు మించి నటిస్తున్నారని ఆరోపించారు. రేషన్ బియ్యానికి డబ్బులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమని, పేరు చెప్పుకునేది మాత్రం కాంగ్రెస్ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సేంద్రియ వ్యవసాయమే అత్యంత ప్రయోజనకరం

### - కేంద్ర మంత్రి జితేందర్ సింగ్

**హైదరాబాద్,ఏప్రిల్,5,తెలంగాణ పత్రిక:** ప్రకృతిని పరిరక్షించే సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి కలిగి ముందుకు సాగాల ని కేంద్ర శాస్త్ర సాంకేతిక, భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ స్పష్టం చేశారు. శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్య ంలో రెండు రోజుల పాటు రైతు సమ్మేళనం జరిగింది. రెండవ రోజైన శనివారం కేంద్ర మంత్రి జితేందర్ సింగ్, షేక్ ఎన్ మీరా, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, విజయవాడ శాసన సభ్యుడు సుజనా చౌదరి, అఖిలభారత కార్య కారిణి సదస్సులు వి. భాగయ్య, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేష న్ చైర్మన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ మాట్లాడుతూ .. ప్రస్తుతం దేశంలో ఎంతమంది కొత్త కొత్త రోగాలతో బాధపడుతున్నారని అందుకు ఆహారపు అలవాట్లే కారణమని స్పష్టం చేశారు.



## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షతన నేరేడుచర్ల మున్సిపాలిటీ నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వారి ఫోటోకు పూలమాలతో అలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు భారతదేశానికి ఉప ప్రధానిగా మరియు కేంద్ర క్యాబినెట్లో చాలా సంవత్సరాలు పనిచేసే బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా సేవలను అందించి మరియు సమ సమాజం స్థాపన కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి తక్కెళ్ళ నాగార్జున సురకారపువెంకన్న రాపోల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## మోటకొండూరు మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన...ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.దొడ్డు బియ్యం వల్ల ఎక్కువగా వ్యాపారం జరుగుతుందని, ఉన్నవాడు తినే సన్న బియ్యాన్ని' పేదలు తినాలనే ఉదేశ్యం తో తెలంగాణ రాష్ట్ర లో ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పంపిణీ చేస్తున్నారని.అందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ మాజి ఉపప్రధాని బాబుజగ్జీవన్ 118వ జయంతి వేడుకలు



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్05(తెలంగాణ పత్రిక):భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక పట్టణ మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట ఎసురెడ్డి మాట్లాడుతూ బాబుజగ్జీవన్ గొప్ప రాజకీయ వేత్తగా, సామాజిక, సమానత్వం, కోసం జీవిత కాలం పోరాడిన మహనీయుడని కొనియాడారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాడని బాబు జగ్జీవన్ రామ్ దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన జీవితమంతా అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుబ్బాక పరశురాములు, తాజా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, దేవుని రాజు, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ఆకుల భరత్, మల్లుగారి రామచంద్రారెడ్డి, దత్తం స్వామి 13వ వార్డు ఇంఛార్జి, మిద్దె ప్రసాద్, 20వ వార్డు ఇన్చార్జి ఐరేని సాయితేజ గౌడ్, గుండెల్లి దుర్గయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు చెక్కుల పంపిణి



చిన్నకోడూరు, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీలతకు నాయిని నర్సింహారెడ్డి, మీసం నాగరాజ్ యాదవ్ లు కలిసి శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల కాంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయం అన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# "శ్రీరామ జయరామ జయ జయ రామ రామ" మంత్రం

## సకల కార్యాల విజయ సిద్ధి తంత్రం..!! హిందువులకు ముఖ్యమైన పండగ.. శ్రీరామనవమి..!! నేడు శ్రీ రామనవమి సందర్భంగా ప్రత్యేక కథనం...!



శ్రీరామ నవమి చరిత్ర మననం చేసుకుంటే రామాయణంలో అయోధ్యకు రాజైన దశరథునికి ముగ్గురు భార్యలు కౌసల్య సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని.అప్పుడు వశిష్ఠ మహాముని రాజుని పుత్ర కామేష్టి యాగం చేయమని సలహా ఇచ్చారు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతను అప్ప చెప్పమన్నారు. వెంటనే దశరథుడు అయన ఆశ్రమానికి వెళ్ళి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వచ్చాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికిచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరదుడు. అందులో సగ భాగం మొదటి భార్య కౌసల్యకూ రెండో సగ భాగం చిన్న భార్య యైన కైకేయికి ఇచ్చారు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చారు. కొద్దికాలానికే వారు ముగ్గురూ గర్భం దాల్చారు. చైత్ర మానం తొమ్మిదవ రోజైన నవమినాడు మధ్యాహ్నం కౌసల్య రామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతుడికి సుమిత్ర లక్షణ శతృఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థల అవతరించిన శ్రీ మహా విష్ణువు యొుక్క పరవ అవతారం. రావణుని అంతమొందించడానికి అవతరించినవాడు. శ్రీరామనవమి ఉత్సవం ఈ పండగ సందర్భంగా హిందువులు సాధారణంగా తను ఇళ్ల లో చిన్న సీతారామ విగ్రహాలకు కల్యాకోత్సవం నిర్వహిస్తుంటారు.చివరగా విగ్రహాలను వీధుల్లో ఊరేగిస్తాం చైత్ర నవరాత్రి లేదా వసంతోత్సవంలో తొమ్మిది రోజు పాటు సాగే ఈ ఉత్సవాలను ముగిస్తారు. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ మూహర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతా యుగంలో దశరథ మహారాజు కౌసల్య దంపతులకు శ్రీరామచంద్రుడు జన్మించాడు.ఆ మహనీయుని జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా ప్రజలంతా శ్రీ రామనవమి పండుగ జరుపుకుంటారు. భక్తులంతా ఇళ్లలో సైతం సీతారాముల విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో కళ్యాణం చేస్తారు. శ్రీ రామచంద్రుడు శ్రీ మహావిష్ణువు యొుక్క ఏడవ అవతారంగా భక్తులు విశ్వసిస్తారు. ఈ భూమిపై చెడుని సంహరించేందుకు ఆయన రామావతారంలో జన్మించాడని భావిస్తారు.శ్రీ రామనవమినాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. దేశవ్యాప్తంగా ఈ వేడుకలు జరుగుతాయి. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలోని భద్రాచలంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని ఏటా వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకను చూడటానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడు జరిగినదని ప్రజల విశ్వాసం.శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు తెలంగాణలో గల భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. ఇటీవల జరిపిన జ్యోతిష శాస్త్ర పరిశోధనల ఆధారంగా శ్రీరాముడు క్రీ.పూ. 5114, జనవరి 10 న జన్మించి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఉత్సవంలో విశేషాలు ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణం ఈ ఉత్సవానికి భక్తులు - సంఖ్యలో తరలి వస్తారు. అల్లం మరియు మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనది.ఉత్సవ మూర్తుల ఊరేగింపు రంగు నీళ్ళు చల్లుకుంటూ ఉల్లాసం సాగే వసంతోత్సవం. ఈ సందర్భంగా హిందువులు ఉపవాస దీక్షను పాటిస్తారు. లేదా పరిమితమై ఆహారం స్వీకరిస్తారు. దేవాలయాలను అందంగా విద్యుద్దీపపు కాంతులతో అలంకరిస్తారు. రామాయణాన్ని పారాయణం చేస్తారు. శ్రీరామునితో పాటు సీతాదేవిని లక్ష్మణుని ఆంజనేయుని కూడా ఆరాధించడం జరుగుతుంది. భద్రాచలంలో రామదాసుచే కట్టబడిన రామాలయంలో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవం వైభవంగా చేస్తారు. ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి సీతారామ కళ్యాణ సందర్భంగా తలంబ్రాలకు వాడే ముత్యాలను తీసుకుని వస్తారు.ఇస్కాన్ దేవాలయం వారు ఈ వేడుకలను నానాటికి ఎక్కువవుతున్న భక్తుల సంఖ్యను దృష్టి ఉంచుకుని ఇంకా ఘనంగా నిర్వహిస్తోంది. కొన్ని చోట్ల స్వామి నారాయణ్ జయంతిని కూడా దీనిలో కలిపి జరుపుకుంటారు. రామరాజ్యం దేశంలోని ప్రజలంగా సిరిసంపదలతో సుఖ సంతోషాలతో ఉంటే అది రామరాజ్యము హిందువుల విశ్వాసం.మహాత్మా గాంధీ కూడా స్వాతంత్ర్యానంతరం భారతదేశం రామరాజ్యం విలసిల్లాలని భావించాడు. సాధారణంగా ఈ పండుగ మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో వస్తుంది. ఉదయాన్నే సూర్యభగవానునికి ప్రార్థన చేయడంలో ఉత్సవం ఆరంభమౌతుంది.శ్రీరాము: జన్మించినట్లుగా చెప్పబడుతున్న సమయం మధ్యాహ్నం కావున ఈ సమయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.ప్రత్యేకించి ఉత్తర భారతదేశంలో భక్తులను విశేషంగా ఆకర్షించేది ఉరేగింపు, ఉత్సవం.ఈ ఉత్సవంలో ప్రధాన ఆకర్షణ అందంగా అలంకరించిన రథం, అందులో సీతా రామ లక్ష్మణ హనుమంతుల వేషాలు ధరించిన నలుగురు వ్యక్తులు. ఈ రథంతో పాటు పురాతన వేషధారణతో రాముని సైనికుల్లా కొదమంది అనుసరిస్తారు. ఊరేగింపులో పాల్గొనేవా చేసే రామరాజ్యాన్ని గురించిన పోగర్తలు నినాదాలలో యాత్ర సాగిపోతుంది .శ్రీరామనవమి వేసవి కాలం ప్రారంభంలో వస్తుంది.వేసవిలో సూర్యుడు ఉత్తరార్ధ గోళానికి చేరువగా వస్తాడు.సూర్యుడు,రాముడు జన్మించిన సూర్యవంశానికి ఆరాధ్యుడిగా చెబుతారు.ఈ వంశానికి చెందిన ప్రముఖ రాజులు దిలీవూడు రఘు మొదలైనవారు. వీరిలో రఘు కచ్చితంగా మాట మీద నిలబడే వాడిగా ప్రసిద్ధి గాంచాడు.శ్రీరాముడు కూడా ఆయన అడుగు జాడల్లోనే నడిచి తండ్రి తన పినతల్లి కైకకు ఇచ్చిన మాటకోసం పదునాల్గేళ్ళు వనవాసం చేశాడు. దీనివల్లనే రాముని రఘురాముడు రఘునాధుడు రఘుపతి.రాఘవేంద్రుడు మొదలైన పేర్లతో పిలవబడుతుంటాడు. 'రామ' యనగా రమించుట అని అర్థం. బాస మనము ఎల్లప్పుడు మన హృదయ కమలమందు వెలుగొందుతున్న ఆ శ్రీరాముని కనుగొను చుండవలె ఒకసారి పార్వతీదేవి - పరమశివుని కేనోపాయేన లఘునా విష్ణోర్నామ సహస్రదం, విష్ణ సహస్రనామ స్తోత్రమునకు
కాస్త సూక్ష్మమైన మార్గం చెప్పమని కోరుతుంది. దానికి పరమేశ్వరుడు. ఓపార్వతీ! నేను నిరంతరము ఆ ఫలితము కొరకు జరిపించేది ఇదే సుమా!" అని ఈ క్రింది శ్లోకంతో - మంత్రోపాసన చేస్తారు.

శ్లోకం? శ్రీ రామ రామ రామేతి.. రమే రామే మనోరమే..
సహస్ర నామతత్తుల్యం.. రామనామ వరాననే..!!

ఈ శ్లోకం మూడుమార్లు స్మరించితే ఒక్క విష్ణ సహస్రనామ పారాయణ ఫలితమే కాదు భక్తులకు శివ సహస్ర నామ పలితం కూడా లభిస్తుంది. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థమై, చైత్ర శుద్ధ నవమి నాడు అనుగ్రహాలు ఉచ్ఛస్థితిలో ఉన్న కాలముందు పునర్వసు నక్షత్రంతో కూడిన కర్కాటక - లగ్నంలో పగటి సమయాన సాక్షాత్తు ఆ శ్రీహరియే కౌసల్యాపుత్రుడై ఈ భూమిపైన జన్మించిన పర్వదినాన్ని మనం శ్రీరామనవమిగా విశేషంగా జరుపుకుంటాం.ఏ భక్తులు కాశీలో జీవిస్తూ ఆ పుణ్య క్షేత్రమందు మరణిస్తారో వారి మరణ సమయాన భక్త వశంకరుడే ఈ తారకమంత్రం వారి కుడి చెవిలో చెప్పి వారికి సద్గతి కలిగిస్తాడన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసం ఇక భక్త రామదాసు అయితే సరేసరి! శ్రీరామునామ గాన మధు పానాన్ని భక్తితో సేవించి శ్రీరామ నీ నామ మేమి రుచిరా ఎంతో రుచిరా మరి ఎంతో రుచిరా... అని కీర్తించాడు.మనం శ్రీరామనామాన్ని ఉచ్చరించేటప్పుడు రా అనగానే మన నోరు తెరచుకుని మనలోపల పాపాలన్ని బయటకు వచ్చి ఆ రామనామ అగ్నిజ్వాలలో పడి దహించుకుపోతాయట! అలాగనే "మ"అనే అక్షరం ఉచ్చరించినప్పుడు మన నోరు మూసుకుంటుంది.కనుక బయట మనకు కనిపించే ఈ పాపాలు ఏవీ మనలోకి ప్రవేశించలేవట.అందువల్లనే మానవులకు రామనామ స్మరణ' మిక్కిలి జ్ఞానాన్ని జన్మ రాహిత్యాన్ని కలిగిస్తుందట! శ్రీ రామనవమి రోజున వీధులలో పెద్ద పెద్ద పందిళ్ళు వేసి సీతారామ కళ్యాణం చేస్తారు. ఇళ్ళల్లో కూడా యధాశక్తిగా రాముని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం చేసి అందరు పంచుతారు.

జై శ్రీ రామ్!!.. జై శ్రీరామ్!!.



వ్యాసకర్త : పోతుగంటి సంపత్ కుమార్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్, యాదాద్రి భువనగిరి జిల్లా.

## భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని కుల రహిత సమాజం కోసం పాటుబడిన బడుగు బలహీన వర్గాల నేత అని,, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన కొనియాడారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం యావత్ జీవితం పోరాడిన మహా నేత అని, స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ



భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తక్కెళ్ళ నాగార్జున చారగుండ్ల సాయి,,కోదూరి వినయ్, రాహుల్, గణేష్ యరమాద శేఖర్ పాల్గొన్నారు

## శ్రీరామ నవమి వేడుకలు.. ప్రారంభం...

# -కల్లూరు గ్రామం అంతా రామమయం

### దిగ్విజయంగా ద్వార పాలకులు, శిఖరం పున: ప్రతిష్ట కార్యక్రమం



నేరేడుచర్ల: తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ప్రారంభించారు. 2012లో ఆనాటి గ్రామ పెద్దలు నిర్మించిన ఆలయం నాటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ కొంగు బంగారంగా కొలుస్తున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నూతనంగా ద్వారపాలకలు, శిఖర పున: ప్రతిష్ట కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కోదాడ బ్రహ్మశ్రీ వావిలాల లక్ష్మీనారాయణ సిద్ధాంతి వారి శిష్య బృందం, గ్రామ పురోహితులు నాగులపాటి రాఘవ శర్మ ఆధ్వర్యంలో కల్లూరు శ్రీ కోదండ రామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హెూమాలు నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాలతో సహా అందరూ తరలివచ్చి కనులారా తిలకించాలని స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్ రావు, కొడాలి భాస్కర్ రావు, కొడాలి పట్టయ్య, వల్లభనేని శ్రీహరి, చలసాని మాధవ రావు, కొంజేటి కరుణాకర్ రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వరరావు, సిరికొండ జానకి రాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురువయ్య, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్ కుమార్, మేకపోతుల నాగరాజు, సిరికొండ నవీన్, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, సంకబుడ్డి శ్రీనివాస్, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, లక్కమల్ల నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామికి అష్టోత్తర కలశాభిషేకం



తుర్కపల్లి, ఏప్రిల్ 5( తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆంజనేయ స్వామికి అష్టోత్తర కళాశాభిషేకం, పంచామృత అభిషేకం, మన్య సూక్త సహిత సకల దేవత హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు రమాకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 5: 30 నిమిషాలకు శ్రీ సీతారాముల వారికి పంచామృతాభిషేకాలు, మధ్యాహ్నం 12:42 నిమిషాలకు శ్రీ సీతారా ముల కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 1:45 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మల్లి లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు ఘనంగా

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 05 న్యాల్కల్ మండల స్వాతంత్ర్య సమర యోధులుగా, సంఘ సంస్కర్తగా ,రాజకీయవేత్తగా సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మల్గి బి ఆర్ పార్టీ కార్యాలయం లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి యువ నాయకులు సిద్ధూ ఉమేష్ గౌడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## ఆరోగ్య హక్కు చట్టం అవసరం

ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలను అనుసరించి ఆరోగ్యానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రజలందరికి రక్షిత మంచినీరు, సమతుల ఆహారం అందించాలి. పటిష్ట ఆసుపత్రుల వ్యవస్థ, సరిపడ ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించాలి. దీనితో పాటు ప్రజలందరికి అందుబాటు ధరల్లో మందుల లభ్యత మొదలగు నవన్నీ కల్పించడం ద్వారా రోగులకు ఉపశమనం కల్గించడం ప్రధానం గా ప్రభుత్వ బాధ్యత. కానీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మందుల ధరలను నియంత్రించే బాధ్యత నుండి అడ్డగోలుగా తప్పుకున్నది. అసలే వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ధరల పాలసీ రోగులపై మరింత భారం అవుతుంది. ఇటీవల ఏప్రిల్ 1వ తేదీ నుండి 800 రకాల మందుల ధరలు పెరగడం ఈ విధానంలో భాగమే. మందుల కంపెనీ యజమానులకు అనుకూల విధానాలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడటం లేదు. ఈ ధరాఘాతం బి.పి, షుగర్ (పట్టిక) మాత్రమేగాక%ా%అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందుల పైనా పడి ప్రజలు భారం మోయలేకున్నారు. ప్రభుత్వ విధానాలే అనుకుంటే%ా%ఇటు మందుల కంపెనీల అనైతిక వ్యాపార విధానాలు బజారులో పెచ్చుమీరుతున్నాయి. వైద్యులను, ఫార్మసీల యజమానులను ప్రలోభపెట్టడం, విపరీతమైన కమీషన్లు–ప్రోత్సాహకాలు ఇవ్వడం, విదేశీ యానాలు, ఖరీదైన బహుమ తులు ఇవ్వడం, బల్క్ పర్చేజ్ పేరుతో ఆసుపత్రులు, ఇన్‌స్టిట్యూషన్ల పర్చేజ్ పేరిట డిపార్టుమెంటు సిబ్బందికి విపరీతమైన లాభాల మార్జిన్లు ఆఫర్ చేయడంతోపాటు, బల్ల కింద లంచాల వరకు అన్ని రకాల అనైతిక చర్యలకు మందుల కంపనీల యాజమాన్యాలు పాల్పడుతున్నా యి. ఈ ఫార్మా కంపెనీల మందుల అమ్మకాల విధానాలపై చట్టపరమైన నియంత్రణ వుండాలని చాలా సంవత్సరాలుగా జన్ స్వాస్థ్య అభియాన్ (జె.ఎస్.ఎ), ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎమ్.ఆర్.ఎ.ఐ), ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ కమిటీ (ఎ.ఐ.డి.ఎ.సి) వంటి స్వచ్ఛంద సంస్థలు పోరాడుతున్నాయి. యుసిపిఎంపి ముసాయిదాను చట్టం చేసి, పటిష్టంగా అమలు చేసి, చట్టాన్ని ఉల్లంఘించే యజమానులను శిక్షించాలని పోరాడుతున్నాయి. కానీ కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం కనీసం యు.సి.పి.ఎం.పి పై పార్లమెంటులో చర్చించకుండా, దాన్ని చట్టంగా కాకుండా కేవలం కంటి తుడుపు చర్యగా స్వచ్ఛందంగానే ఈ కోడ్‌ని అమలు చేసుకోమని ఫార్మా కంపెనీలకు అప్పచెప్పింది. అంటే ఫార్మా కంపెనీ యజమానుల కమిటీ సభ్యులే మందుల మార్కెటింగ్‌లో కంపెనీలు ఈ కోడ్ అమలు చేసే రీతిని సమీక్షించి నివేదిక ఇస్తారన్న మాట. పర్యవసానంగా మందుల కంపెనీలు నిర్ద్వంద్వంగా రోగులను లూటీ చేసే పరిస్థితి ఇంకా పెరుగుతున్నది. యుసిపిఎంపి చట్టాన్ని అమలు చేసి రోగులకు ఉపశమనం కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం చాలా ఉదాసీనంగా వ్యవహరించడానికి కారణం ఇటీవల ఎన్నికల బాండ్ల ద్వారా మందుల కంపెనీలు బిజెపికి కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం. ఈ వ్యవహారం కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన క్విడ్ ప్రో కో అని అర్థం చేసుకోవాలి. ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా గమనిస్తే మన దేశంలో కేవలం 9 బడా మందుల కంపెనీల యజమానులే బిజెపికి 400 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల ద్వారా చందా ఇచ్చారు. ఇంకా చిన్నా పెద్దా కంపెనీలు కలసి ఎన్ని కోట్ల రూపాయల చందాలు ఇచ్చాయో తెలియాలి. ఇది పెద్ద స్కామ్. ఈ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీల జాబితాలోని ఒక కంపెనీయే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం మందులు తయారు చేసినట్టుగా ఇటీవల చాలా వార్తలు పత్రికల్లో రావడం చూశాం. యుసిపిఎంపి చట్టం అమలు లేకపోవడంవల్లే బాబా రాందేవ్ లాంటి వ్యాపారవేత్తలు బిజెపి ప్రభుత్వ వత్తాసుతో తమ పతంజలి ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు, తప్పుడు మార్కెటింగ్ విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యాపారాన్ని విస్తరించుకోవడం, దానిపై ఇటీవల సుప్రీం కోర్టు పతంజలి కంపెనీపై సీరియస్ అవ్వడం, పతంజలి కంపెనీ బహిరంగ క్షమాపణ చెప్పడం చూశాం. గణాంకాల ప్రకారం మన దేశంలో 47 నుంచి 50 శాతం వైద్య ఖర్చును ప్రజలు తమ జేబుల నుండే పెట్టుకుంటు న్నారు. అసలే ఒక పక్క ద్రవ్యోల్బణం పెరుగుతూ ప్రజల ఆదాయాలు తగ్గుతూ, పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్య, ఇతర రోజువారీ ఖర్చులు సగటు మనిషికి పెనుభారం అవుతుంటే ప్రభుత్వం%ా%రోగాల చికిత్సలు, మందులు ఇతర వైద్య ఖర్చులపై విపరీతమై జిఎస్‌టి పన్ను భారం వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య వేదిక (పిఎవి), జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వంటి సంస్థలు ఆరోగ్య హక్కు చట్టంగా తేవాలని అప్పుడే ప్రజలందరికి వైద్య ఖర్చుల భారం నుండి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. 2024 ఎన్నికల నేపథ్యంలో పిఎవి ఆరోగ్య హక్కు చట్టం ముసాయిదాని రూపొందించి అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. అలాగే తమ మ్యానిఫెస్టోలో ఆరోగ్య హక్కు చట్టంపై అన్ని పార్టీలు తమ విధానం తెలియజేయాలని డిమాండు చేసింది. కేవలం వామపక్ష పార్టీలు మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించలేదు. పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ హెల్త్ ఇన్సూరెన్సే సంజీవని అని ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు ప్రతీ ప్రభుత్వం జిడిపిలో 5 శాతాన్ని బడ్జెట్ ప్రజారోగ్యంపై కేటాయించాలి. మన దేశంలో ప్రభుత్వాలు 1.5 శాతం–1.8 శాతం మించి కేటాయిం పులు చేయడం లేదు. ఇంత తక్కువ బడ్జెట్‌లో ప్రైమరీ ఆసుపత్రులను మొదలుకొని టెర్షియరీ కేర్ ఆసుపత్రుల వరకు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం, మందులు/వైద్య పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ, అంబులెన్సుల నిర్వహణ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సరిపడ వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకాలు, వారి జీతాలు%ా%ఎలా సాధ్యం? తక్కువ బడ్జెట్ కేటాయింపుల కారణంగానే ప్రైమరీ కేర్ మొత్తం నిర్వీర్యం అయ్యింది. ప్రభుత్వాలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోడానికి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ ఇన్సూరెన్సు స్కీములను తీసుకొచ్చాయి. రోగుల భవిష్యత్ అంతా ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇన్సూరెన్సు కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇన్సూరెన్స్ విధానంలో ఆసుపత్రులు–ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై మరింత దోపిడి చేసే అవకాశం ఉంది. కాగ్ నివేదిక ప్రకారం 2022–23లో ఆయుష్మాన్ భారత్ స్కీము అమలులో 13,51,299 కేసులు నకిలీవని తేల్చింది. ఈనివేదికపై మోడీ ప్రభుత్వం మౌనం వహించింది. లక్షల మరణాలు, ఆసుపత్రులలో ఆక్సిజన్ మొదలుకొని పడకలు, మందులు, వైద్య పరికరాల అందుబాటు, సిబ్బంది కొరత ఇలా ప్రతీ అంశంలో మన ఇన్సూరెన్సు మోడల్ ఆరోగ్య వ్యవస్థలో లోపాలు బయటపడ్డాయి.

## చత్తీస్ ఘడ్‌లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి

# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

### ఐ.ఎఫ్.టి.యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05 ఆపరేషన్ కగారు పేరిట మధ్యభారతంలో ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా అత్యాకాండము తెగబడుతున్నాయని,చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారని,ఈ హత్యాకాండను,ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మేధావులు ఆలోచన పరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కోరారు.శనివారం నాడు ఆలేరు వైయస్సార్ గార్డెన్లో చత్తీస్గడ్ లో ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీ పీ ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ కార్యదర్శి ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ అడవినీ,అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మారణకాండను కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి సంకీర్ణ ప్రభుత్వం ప్రయోగిస్తుందని ఆరోపించారు.కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులలోని అపారమైన సహజ సంపదలను,ఖనిజ నిక్షేపాలను,వనరులను పరిరక్షించడం కోసమే ఆదివాసి,గిరిజన,అడవిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజలు పోరాడుతున్నారని,ఆ పోరాటానికి సిపిఐ మావోయిస్టు లాంటి అనేక కమ్యూనిస్టు విప్లవ పార్టీలు మద్దతు తెలుపుతున్నాయని,దీన్ని జీర్ణించుకోలేని మోడీ బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగాఈ పోరాటాలను ప్రధానంగా అడవిపై జీవిస్తున్న ఆదివాసీలను అడవుల నుండి నిర్దాక్షిణ్యంగా గెంటి వేయడం కోసం ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధాన్ని ప్రజలపై ప్రయోగించిందని,దీని ఫలితంగా వందలాదిమంది ఆదివాసి సామాన్యులు హతమవుతున్నారని ఇది దేశ ప్రజలపై సాగిస్తున్న దారుణమైన మారణకాండగా అభివర్ణించారు.నక్సల్స్ రహిత భారతదేశాన్ని నెలకొల్పుతామని నరేంద్ర మోడీ అమిత్ షా లు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ బడా కార్పొరేటర్ లైన అంబానీ,ఆధాని లాంటి సంపన్న వర్గాలకు ఊడిగం చేయడం కోసం దేశ సంపదను, కోట్లాది రూపాయల అటవీ ఖనిజ సంపదను దోచిపెట్టడానికి రెడ్ కార్పెట్ పరిచి దేశద్రోహానికి, ప్రజా ద్రోహానికి మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్) రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి,సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ..రాజ్యాంగానికి,చట్టానికి లోబడి పాలనను కొనసాగిస్తామని ప్రమాణాలు చేసిన భారత పాలకవర్గాలు దానికి భిన్నంగా అధికారంలోకి రాగానే రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కి అమాయకులైనటువంటి ఆదివాసీల హక్కులను, స్వేచ్ఛను హరించి వేస్తూ అడవి సంపదను యదేచ్ఛగా దోచుకుని,దోచిపెట్టడమే ఏకైక లక్ష్యంగా ఎంచుకున్నటువంటి ఈ బడా పాలకవర్గాలు దేశానికి,దేశ ప్రజలకు తీరని అన్యాయాన్ని తలపెడుతున్నాయని,దీన్ని వ్యతిరేకించిన కమ్యూనిస్టులను,ప్రజాస్వామిక వాదులను,మేధావులను నిర్దాక్షిణ్యంగా అణిచివేయడానికి తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి ప్రాణాలతో ఉన్న ఆదివాసీ బిడ్డలను,మావోయిస్టులను పట్టుకొని కాల్చిచంపుతున్నారని అందులో భాగంగానే ఆపరేషన్ కగారు అనే ఆయుధాన్ని ప్రయోగించి ఈ దేశ మూలవాసులైనటువంటి ఆదివాసీలను హతం చేస్తున్నారని,మోడీ అమిత్ షా ప్రజాస్వామిక దుర్మార్గపు విధానాలను వ్యతిరేకిస్తూ దేశ ప్రజలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో



సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్), ప్రజా సంఘాలు, తెలంగాణ ప్రజా ఫ్రంట్,రిటైర్డ్ ఉపాధ్యాయులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు, విద్యార్థి యువకులు,మహిళలు, రైతు.కూలీ సంఘాలకు చెందిన నాయకులు మంగ నరసింహులు,చెక్క వెంకటేష్, కళ్లెపు అడవయ్య, బేజాడి కుమార్,కడకంచి కిష్టయ్య, పూల నాగయ్య,ఎం.డీ.ఖుర్షిద్ పాష,ఆర్.సీత,బైరి విశ్వనాథంచింతకింది వెంకటేష్,పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు,మామిడాల సోమయ్య,మామిడాల బాల మల్లేష్,కాశపాక మహేష్, చిన్నయ్య,గంగ దారి శ్రావణ్,పోతుగంటి సంపత్, మోరిగాడి చంద్రశేఖర్,దాసి శంకర్, ఇక్కిరి శ్రీనివాస్, బోలగాని సత్యనారాయణ, కళ్లెం కృష్ణ, మారుజోడు సిద్దేశ్వర్,మంచన మల్లేష్, సిరిగిరి స్వామి,ఉపేందర్, కూళ్ళ సిద్ధులు,ఎం.డీ.ఎగ్బాల్,గుండు మహేందర్,గుండు మధుసూదన్,తమ్మడి అంజయ్య, ఆర్.ఉదయ్, శికిలం కుమారస్వామి,సుంచు రాములు,కొంగరి సాయిరాం,పురుమ చంద్రయ్య,పంజాల మురళి,చిరుబోయిన కొమరయ్య,వంగాల నర్సింహారెడ్డి కొమ్మిడి గోపాల్ రెడ్డి,కుర్రి మార్కండేయ,తలారి వెంకటేష్,పురిమిండ్ల బాబు, ఓరుగంటి మైసయ్య,కుండే బీరు మల్లయ్య,బుడిగే లక్ష్మయ్య,నమిలే అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం

# ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05:సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారుశనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ సంఘ నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా మాత్రమే కాకుండా,స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు.ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రి గా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా,రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్థవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో–పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం లో ఆయన పాత్రను మరువలేమని అన్నారు.విద్యార్థులు ఆయన ఆదర్శంగా తీసుకొని తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే కావున కష్టపడి చదువుకొని సమాజంలో ముందు ఉండాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి ఆర్థికంగా ఎదగాలని అన్నారు.సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని,



డా.బి.ఆర్.అంబేద్కర్ తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయ పడ్డారు. పట్టణంలోని మిగిలి ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేసుకొని ప్రారంభించుకొని విద్యార్థులు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం ఉందని అన్నారు.నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలాని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ అన్నారు.ప్రభుత్వం యువకుల కోసం రాజీవ్ యువ వికాసం ప్రవేశపెట్టినందున ఈనెల 14 వ తేదీ వరకు గడువు ఉన్నందున ప్రతి ఒక నిరుపేద కుటుంబాలు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎస్సీ కులాల సంక్షేమ, అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ , ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5,, (తెలంగాణ పత్రిక):: జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ గారు. బాబు జగ్జీవన్‌రామ్ గారి ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్‌రామ్ గారు 1908లో బీహార్ రాష్ట్రంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించారని, ఆయన చిన్నప్పటినుండే అన్యాయాలకు, కులవివక్షకు ఎదురునిలబడి చదువులో ప్రతిభ చూపుతూ సమాజాన్ని మార్చాలనే సంకల్పంతో ముందుకెళ్లారు అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. స్వతంత్ర్యానంతరం రక్షణ శాఖ మంత్రిగా పదవి అధిష్టించి, దేశానికి ఎంతో సేవ చేశారు .బాబు జగ్జీవన్‌రామ్ గారి జీవితమే ఒక పాఠశాల వంటిది. సామాజిక న్యాయం కోసం పేద ప్రజల కోసం వెనుకబడిన తరగతుల కోసం ఆయన పోరాడిన తీరు మనందరికీ ఆదర్శప్రాయం అని మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ గారు అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్, ఎఆర్.డియస్పీ నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి, డీసీఆర్బీ ఎస్ఐ బక్కయ్య, సత్యనారాయణ, పెంటయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీరామనవమి వేడుకలు

### సాంప్రదాయంగా జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05 రాజపేట మండల కేంద్రంలోని అతి పురాతన, మహిమాన్విత, కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం శ్రీ స్వామివారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నారు.ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ శోభారాణి దంపతులు పాల్గొనగా ఈ కార్యక్రమం జరగనుంది.ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వైదిక పూజా కార్యక్రమాలు కళ్యాణ తంతును నిర్వహిస్తారని నిర్వాహకులు చెప్పారు. భద్రాచలంలో శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ సమయంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్యక్రమం జరగనుందని అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.సాయంత్రం భజన కోలాట భజనతో పల్లకి సేవ కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

మెదక్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5,, (తెలంగాణ పత్రిక):: ఆయన విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. ఆంజనేయులు గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూజగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన, అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ గురించి నేటి తరం పిల్లలు తెలుసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు. ఆయన కూతురుగా మీరాకుమార్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లును పార్లమెంటులో ఆమోదం తెలిపిన ధీరవనిత అన్నారు. ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఇప్పటికే బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపిలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మేఘమాల నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మనిదీప్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్,నరేష్ చందు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీవీ - భక్తి టీవీ పంచాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్,5 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్టీవీ – భక్తి టీవీకి సంబంధించిన పంచాంగం ఆవిష్కరించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టీవీ ఆధ్వర్యంలోని భక్తి టీవీ సమక్షంలో ఉగాది పంచాంగం పుస్తకాన్ని రూపొందించారు. కాగా, పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్టివి ఆధ్వర్యంలో రాజకీయ విశ్లేషణలు, భౌగోళిక, సామాజిక సమస్యలే కాకుండా ధార్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహించడం, స్వయంగా నిర్వహించడం అభినందించ తగిన విషయమని ఆయన కొనియాడారు. ఉరుకుల, పరుగుల జీవితంలో డిజిటల్ మీడియా పాత్ర క్రియాశీలకంగా ఉన్న సమయంలో కూడా ధార్మిక కార్యక్రమాలను చేపడుతూ దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి ఏటా రాష్ట్ర రాజధాని లోని ఎన్టీఆర్ గార్డెన్ లో నెలరోజుల పాటు కోటి దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయం అన్నారు. అదే కోణంలో ప్రతి ఉగాదికి ఉగాది పంచాంగం పుస్తకాన్ని రూపొందించి పాఠకులకు, వీక్షకులకు అభిమానులకు పంపిణీ చేయడం సంతోషం అన్నారు. తమవంతుగా అన్ని విధాల సేవలందిస్తున్న ఎన్ టీవీ సంస్థలను వారు అభినందించారు.

# ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి::టియస్‌యుటిఎఫ్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యారంగాన్ని బలోపేతం చేయుటకోసం బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టియస్‌యుటిఎఫ్ యాదాద్రి – భువనగిరి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. శనివారం భువనగిరిలో గోపి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య,మెతుకు సైదులు మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 15% కేటాయించాలని క్రమంగా దీనిని 20%కు పెంచాలని,వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రాథమిక పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక కేంద్రీకరణ జరగాలని, పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేయాలని, వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. బకాయి పడిన ఐదు వాయిదాల డిఎ ను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదిక తెప్పించుకుని సంఘాలతో చర్చించి అమలు చేయాలని,ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ పథకం సక్రమంగా అమలు చేయాలని,సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ జెఎసి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అక్కెనపల్లి వెంకటాచారి,మమత కోశాధికారి ముత్యాలు,జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి,రాజగోపాల్, సుధర్మారెడ్డి కొణతం శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,రమణ రావు, శ్రీదేవి, %ఖీఔఖీ% కన్వీనర్ రవి కుమార్,ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్,సభ్యులు బాలయ్య,సాంస్కృతిక కమిటీ కన్వీనర్ దొడ్డి రవి,సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



సదాశివపేట, ఏప్రిల్ 5, (తెలంగాణ పత్రిక )సంగారెడ్డి జిల్లా/సదాశివపేట పట్టణంలో స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని,కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకలు సుక్కల నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,జయంతి సందర్భంగా ప్రముఖులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్,పురపాలక సంఘం కమీషనర్ ఉమా,సదాశివపేట పోలీస్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్,మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు అపర్ణ శివరాజ్ పాటిల్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు,బాబు జగ్జీవన్ రామ్ గారికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు,అనంతరం సుక్కల నాగరాజ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను దైర్యంగా ఎదిరించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ బీహార్ లోని చంద్వ గ్రామంలో తండ్రి శోబీరం తల్లి బసంతిదేవి గార్లకు 8వ సంతానం 1908 ఎప్రిల్ 5 నాడు జన్మించారు,జగ్జీవన్ రామ్ దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారు. స్వతంత్ర భారతదేశ రాజ్యాంగ రూపకల్పనలో సభ్యునిగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విదంగా వ్యవహరించారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ,రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు వారి సొంతం. దానితో పాటుగా 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉ ఒడడం ప్రపంచ రికార్డు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే వారు అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారు. నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శం. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ గారు. భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారు. తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ద సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ ఇందిరాగాంధీ గారి ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం కల్పించారు,బాబు జగజ్జీవన్ రామ్ గారి ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని అని అన్నారు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కిష్టపురం రాజు,సుక్కల శ్రీకాంత్,మారెపల్లి రమేష్,నాగులపల్లి కుమార్, మారెపల్లి సాయికుమార్,సుక్కల చింటు, కంది దుర్గ ప్రసాద్,కిష్టపురం రామరాజు,మారెపల్లి మల్లేశం, సిద్దాపురం శంకరయ్య,సుక్కల మణయ్య,మలగల లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల అమలు,ప్రభుత్వ విద్య బలోపేతం ద్వారానే సామాజిక న్యాయం

## టి ఎస్ యూ టి ఎఫ్ యాదాద్రి జిల్లా కమిటీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05 టి ఎస్ యూ టి ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం రోజు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య,మెతుకు సైదులు మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారు సూచించిన విధంగా సమాజంలో మార్పు విద్య ద్వారానే సాధ్యమని నమ్మి సామాజిక న్యాయం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను, బాధ్యతలను విస్మరించడం వల్ల,ప్రభుత్వాలు చేసిన చట్టాల అమలు మందుకొడిగా ఉండడం వల్లనే సామాజిక న్యాయం సాధ్యం కాలేదని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేయబడినా కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించడం జరగడం లేదు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కోరలు పీకిన పాముగా మారింది,ప్రభుత్వాలు ఎన్ని మారినా దేశవ్యాప్తంగా ప్రైవేటైజేషన్ పాలసీ ముందుకు వెళుతుంది తద్వారా రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయి. దేశ ప్రజల పైన జిఎస్టి భారాలు విపరీతంగా మోపి బడా కార్పొరేట్ వ్యక్తులకు లక్షల కోట్ల రూపాయల రుణమాఫీలు చేయడం జరుగుతుంది, %చీజూ%– 2020 పేరుతో విద్యను పూర్తిగా కార్పొరేట్, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేద ,బలహీన, బడుగు వర్గాల పిల్లలకు కనీస స్థాయి విద్యను కూడా దూరం చేసే కుట్ర ముందుకు వచ్చింది,దేశ ప్రజల్లో కుల,మతపరమైన వైశ్యామ్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి తద్వారా దేశంలో సామాజిక న్యాయం కుంటుపడుతుంది. కావున సామాజిక న్యాయం సాధించబడాలంటే ఇప్పటికే ప్రభుత్వాలు చేసిన చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి. రేపు రాబోయే తరమైన పిల్లలకు నాణ్యమైన, సమానమైన విద్య అందించబడాలి. దానికోసం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి. వీటి ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటాచారి,మమత, కోశాధికారి ముత్యాలు,జిల్లా కార్యదర్శులు స్వామి,రాజగోపాల్,సుధర్మారెడ్డి, శ్రీనివాస్, రవికుమార్,వెంకట్ రెడ్డి, జీవి రమణారావు శ్రీదేవి, కరుణాకర్,బాలయ్య,అనిల్ కుమార్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకలు.. ప్రారంభం...

# కల్లూరు గ్రామం అంతా రామమయం

## దిగ్విజయంగా ద్వార పాలకులు, శిఖరం పున: ప్రతిష్ట కార్యక్రమం







నేరేడుచర్ల: తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5:సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ప్రారంభించారు. 2012లో ఆనాటి గ్రామ పెద్దలు నిర్మించిన ఆలయం నాటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ కొంగు బంగారంగా కొలుస్తున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నూతనంగా ద్వారపాలకులు, శిఖర పున: ప్రతిష్ట కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కోదాడ బ్రహ్మశ్రీ వావిలాల లక్ష్మీనారాయణ సిద్ధాంతి వారి శిష్య బృందం, గ్రామ పురోహితులు నాగులపాటి రాఘవ శర్మ ఆధ్వర్యంలో కల్లూరు శ్రీ కోదండ రామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హోమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాలతో సహా అందరూ తరలివచ్చి కనులారా తిలకించాలని స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్ రావు, కొడాలి భాస్కర్ రావు, కొడాలి పట్టయ్య, వల్లభనేని శ్రీహరి, చలసాని మాధవ రావు, కొంజేటి కరుణాకర్ రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వరరావు, సిరికొండ జానకి రాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురువయ్య, బుడిగె రంగయ్య, బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్ కుమార్, మేకపోతుల నాగరాజు, సిరికొండ నవీన్, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, సంకబుడ్డి శ్రీనివాస్, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలి భార్గవ్, లక్కమల్ల నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## - మోహన్ రెడ్డి సంతాప సభలో

# పాల్గొన్న. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 5: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఇరిగేషన్ ఇంజనీర్ గూడూరు మోహన్ రెడ్డి సంతాప సభలో చిత్రపటానికి పూలమాలవేసి శనివారం బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో మండల పరిధిలోని తన సొంత గ్రామమైన ఏదుళ్ళగూడెం గ్రామంలో రైతులకు సాగునీరు అందించేందుకు గూడూరు మోహన్ రెడ్డి ఇరిగేషన్ ఇంజనీరింగ్ గా ఉండి తన సొంత గ్రామంలో 2005 నుండి2006 సంవత్సరంలో లిఫ్టు ఇరిగేషన్ ద్వారా రైతులకు సుమారు 600 ఎకరాలకు పైపు లైన్ ద్వారా సాగు అందించడానికి నిధులు మంజూరు చేయించి వారి కలను నెరవేర్చారని చెప్పారు అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పైప్ లైన్ కోసం 28 లక్షలు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించి రైతులు కన్న కళలను నెరవేర్చారని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి పడమటి మమతారెడ్డి వారి కుటుంబ సభ్యులు గూడూరు లక్ష్మారెడ్డి పల్లవి గూడూరు అరవింద్ రెడ్డి సిల్వి రెడ్డి మనవడు మనవరాలు విదీశారెడ్డి రియాన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మాజీ సర్పంచులు బోడపట్ల భారతమ్మ జాన్ రెడ్డి బుర్ర స్వామి కొంతం శ్రీను ఎంపీటీసీ గూడూరు వెంకట్ రెడ్డి కందాడి యాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దేగల పాండు యాదవ్ కొమురెల్లి బాలకృష్ణారెడ్డి రేపాక సందీప్ రెడ్డి ఎర్ర అశోక్ రెడ్డి మునుకుంట్ల వెంకులు చేకూరి భారతమ్మ గోపాల్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.... సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని కుల రహిత సమాజం కోసం పాటుబడిన బడుగు బలహీన వర్గాల నేత అని,, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన కొనియాడారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం యావత్ జీవితం పోరాడిన మహా నేత అని, స్వాతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తక్కెళ్ళ నాగార్జున చారగుండ్ల సాయి,,కోదూరి వినయ్, రాహుల్, గణేష్ యరమాద శేఖర్ పాల్గొన్నారు.

## వరి పంట రక్షణ విద్యుత్ వైర్ కి తగిలి మృతిచెందిన గొర్రె

# గొర్రెల కాపల దారునికి 20 వెల ఆస్తి నష్టం


డోర్నకల్ ఏప్రిల్ 06(తెలంగాణ పత్రిక)వరి పంట పంట రక్షణ కోసం ఏర్పాటు చేసిన అంగడి లక్ష్మయ్య అనే రైతు కోతుల బెడదతో విద్యుత్ వైర్ అమర్చుకున్నాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం లో గుండెపూడి గ్రామానికి చెందిన రైతు విద్యుత్ వైర్లు అమర్చుకున్నారు. అదే గ్రామానికి చెందిన రేఖ లింగస్వామి గొర్లు మేపుతుండగా ఒక గొర్రెపోతు సడన్గా నీరు తాగడానికి వెళ్ళింది వెంటనే పంట రక్షణకు అమర్చిన విద్యుత్ వైర్ తగలడంతో ఆ గొర్రె అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గ్రామంలో కలకలం రేపింది. కరెంటు వైర్ తో అమర్చొద్దు అంటూ చెప్పిన పలుమర్ల వినలేదు అంటున్నారు. గ్రామ చివరిగా రోడ్డుకు దగ్గరగా ఉండడంతో పలు మార్ల గ్రామ ప్రజలు పాఠశాల దగ్గర ఉండడంతో పిల్లలకు మర్చిపోయి తగులుతది అని ఆ రైతుకు చెప్పిన వినిపించుకోలేదు. విద్యుత్ వైర్లు అమర్చొద్దు అంటూ పిల్లల యొక్క తల్లిదండ్రులు చెప్పిన అతను పెడచెవిన పెట్టడంతో అనుకోని సంఘటనలో విద్యుత్ వైర్లు తగిలి గొర్రె మృతి చెందడం గ్రామ ప్రజలు ఆందోళన గురయ్యారు. వరి పంటకు కోతుల బెడద రక్షించుకునే క్రమంలో ఏర్పరచిన విద్యుత్ తీగలు తగిలి గొర్రె మృతి చెందడంతో స్థానికులతో పాటు, మండల వాసులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఎదురుకాకుండా పంటచేను రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చకుండా సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పిన వారు పట్టించుకోకపోవడంతోనే గొర్రెపోతు కరెంటు తీగలకు బలి కావలసి వచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా మండలంలో పంటచేనుల రక్షణ కోసం విద్యుత్ తీగలు అమర్చకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

## ఎస్టి జాతీయ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్...

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 5 ములుగు జిల్లా వెంకటాపురం మండలం చింతపల్లి గ్రామంలో బాండ్ మొక్కజొన్న వేసి ప్రాణాలు కోల్పోయిన రైతు కుంటుంబాలను పరామర్శించడానికి వచ్చిన జాతీయ ఎస్టి కమిషనర్ జేటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు,ఆదిమ జాతి తెగలు వెనుక బడి ఉన్నారని, మా చట్టాలు జీవోలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే మాకు ప్రత్యేకంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే మా జీవన విధానానికి లా ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో ఫిర్యాదు చేసినప్పటికీ ధర్నాలు రాస్తారో చేసినప్పటికీ ఈ ప్రభుత్వం ఆదివాసులపై నిరంకుశ విధానాన్ని చూపుతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తర్వాత భద్రాచలంకి కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేసి ఆదివాసి జీవన విధానానికి తోడ్పడేలా చూడాలని కోరడం జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,వెంకటాపురం మండల నాయకులు పర్శిక అనిల్,పూనెం అర్జున్, బాబురావు ఈ కార్యక్రమంలో ఉన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం



చేర్యాల, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):చేర్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిల సహకారంతో చేర్యాల మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు చేతులమీదుగా చేర్యాల పట్టణంలోని ఎండీ ఖాజా పాషా రూ.60.000, యాంసాని అనసూర్యకు రూ.42.500, అయెసా తష్మిన రూ.60.000, అంకాని అజయ్ కుమార్ (పెద్దరాజుపేట) రూ. 60.000, పొన్నబొయన కవిత (వీరన్న పేట) రూ. 25.000 లు మొత్తం రూ.2,47500.00ల విలువైన చేక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో చేర్యాల మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా, సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్టి యాదగిరి, వెలగల దుర్గయ్య, తుమ్మలపల్లి శ్రీనివాస్, ఎర్రమైసగల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత కు ఘన సన్మానం "



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05:ఆలేరు పట్టణానికి చెందిన పసుపునురి వీరేశం సమాజ సేవలను గుర్తించి సర్వేజనా సుఖినోభవంతు జాతీయ సమస్త సేవ రత్న,ఉగాది పురస్కారం అవార్డు అందించిన సందర్భంగా వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో వీరేశం శనివారం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆలేరు వాసవి పరపతి సంఘము అధ్యక్షులు సముద్రాల ఐడియా శ్రీనివాస్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చొల్లేటి ప్రకాష్ గంప కృష్ణ గందే అంజయ్య ఆర్య వైశ్య సంఘం పట్టణ నాయకులు సముద్రాల రవి అయిత వెంకటేష్ కస్తూరి వెంకటేష్ తోట ప్రశాంత్ బెలదే కాశీ బిల్దే సంతోష్ సముద్రాల శీను మురారి శెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 05:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని చౌరస్తా లో డాక్టర్, బీఆర్ అంబెడ్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఆ తర్వాత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ వన్ రామ్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా..మండపారాధన కళ్యాణానికి భారీగా ఏర్పాట్లు

మెదక్ జిల్లాప్రతినిధి:: ఏప్రిల్ 5,, (తెలంగాణ పత్రిక):: మెదక్ జిల్లా పరిధిలోని పాపన్నపేట పాతూరులో లక్ష్మి,పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారిని పల్లకీ లో విగ్రహాల ఊరేగింపు శనివారం ఈశ్వరాలయం ముందు నుండి పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు కనుల పండుగ సాగింది.పాపన్నపేట లోని పాతూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ట ఉత్సవాలు మెదటి రోజు వైభవంగా జరిగాయి.వేద బ్రహ్మణులు విశ్వనాథం శర్మ,శ్రీనివాస్ శర్మ,రాము శర్మ,అనంత శర్మ,హరిశర్మ లు గణపతి పూజ,మండపారాధన,యాగశాల ప్రవేశం, లధివాసం,బింబశుద్ధి,హెూమం,ప్రదోష పూజ నిర్వహించారు.పొతేదార్ మల్లన్న సోదరులు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా గ్రామ యూత్ సభ్యులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఆదివారం శ్రీరామ నవమి సందర్బంగా సీతా రాముల కళ్యాణం జరగనుంది.సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం,ధ్వజ శిఖర ప్రతిష్ట,యంత్ర ప్రతిష్ట ఉత్సవానికి రంగంపేట పిఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఈ పూజ కార్యక్రమంలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.భక్తుల రద్దీకి తగు ఏర్పాట్లు చేశామన్నారు...







# ఎం.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



ధర్మసాగర్ ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక): సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకను ప్రజా నాయకుడు మహాజననేత పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమం ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ విచ్చేసి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత సింహం అని బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో ఏప్రిల్ 5న 1908 జగ్జీవన్ రామ్ జన్మించారని ఆయన తండ్రి శోభిరామ్ తల్లి వసంతీదేవి అని ఆయన జన్మదినాన్ని భారతదేశమంతట సమతా దివసుగా జరుపుకుంటారని పాఠశాల విద్య కొనసాగిస్తున్నప్పుడు మొదటిసారిగా ఆయన వివక్షను ఎదుర్కొన్నారని విశ్వవిద్యాలయంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ వివక్షను ఎదుర్కొన్నారనీ సమాజంలో ఒక వర్గంపై జరుపుతున్న సామాజిక బహిష్కరణ కు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయనకి ప్రేరేపన వచ్చి అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి షెడ్యూల్ కులాలను ఆయన సంఘటితం చేశారనీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొన్నారని సామాజిక చైతన్యం సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్అఖిల భారతీయ రవిదాస్ మహాసభకు పునాది వేశారని అలాగే 1935లో అక్టోబర్19న దళితులకు ఓటు హక్కు కోసం హామండ్ కమిషన్ ముందు వాదన వినిపించారనీ రాజ్యాంగ సభలో సభ్యుడుగా ఆయన పాత్ర ఎనలేనిదని దళితుల సామాజిక న్యాయ రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారనీ 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటుచేసిన తాత్కాలిక ప్రభుత్వ క్యాబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారని స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా సంస్కరణ తీసుకొచ్చి తర్వాత కమ్యూనికేషన్ రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో బాధ్యతలు నిర్వహించారనీ దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడానికి జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారనీ అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలోనూ 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానిగా పనిచేసి 1936 నుంచి 1986 వరకు 5 దశాబ్దాలు పైగా చట్ట సభసభ్యుడుగా కొనసాగారనీ దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగా ఆయన రికార్డు సృష్టించారనీ దళిత హక్కుల కోసం కాదు మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చూరుగా పాల్గొనేవారనీ అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాల్లో వెలుగొందిన మహెూన్నతమైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగారపూ శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాడ కుమార్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రొండి రాజు మాజీ ఎంపిటిసి బొడ్డు శోభా సోమయ్య మాజీ ఎంపిటిసి కూనూర్ రాజు మాజీ సర్పంచ్ బొడ్డు ప్రదీప్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల రవీందర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీరాముల విజయ్ బిజెపి మండల నాయకులు జాలిగాపు దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు రమణాకర్ బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎండి శంషుద్దీన్ ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల బాబు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పుట్ట ప్రశాంత్ చిలుక రాజు బొడ్డు ప్రణయ్ కొట్టే ప్రణయ్ భాస్కర్ గొల్లపెల్లి అనిల్ బొడ్డు రఘు ప్రసాద్ బొడ్డు శ్రావణ్ కుమార్ కొట్టే శంకర్ బొక్క ప్రేమ్ నక్క ప్రవీణ్ నక్క శ్రీను రిపిక మహేష్ ఇసంపెల్లి సంజీవ మాచర్ల శీను మునిగాల శ్రీను మాచర్ల బాబు చిలుక అభిలాష్ గంగారపు ప్రదీప్ కుమార్మాచర్ల పౌలు మునిగాల కరియప్ప కొట్టే సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు



చిన్న శంకరం పేట ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక):చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జగ్జీవన్ రామ్ గురించి మాట్లాడుతూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు.1946లో, అతను జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. అతను భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడిగా నలభై సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశాడు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు తన జీవితమంతా అంటవానితనం అసమానతలకు వ్యతిరేకంగా రాజులేని పోరాటం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముత్తిగల రామచంద్రం డప్పునర్సింలు ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి. మన్నె బాలస్వామి మాజీ సర్పంచులు రాజిరెడ్డి.శ్రీమాన్ రెడ్డి.పోతరాజు జనార్దన్. రమేష్ గౌడ్ జీవన్ శివకుమార్ దుర్గ పతి. బందెల్లి సాయిలు. మోహన్ నాయక్. జనార్దన్. మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బందెల సుధాకర్. మైనార్టీ సెల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి

## - జి.తిరుపతి రెడ్డి, టిపిటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు



సిద్ధిపేట, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల చట్టం పేరిట పాత పెన్షన్ నిబంధనల్లో మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని టిపిటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక బిల్లులో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందని చెప్పారు. ఈ సవరణ పాత పెన్షన్ (ఓ పి ఎస్)లో కొనసాగుతున్న పెన్షనర్ల జీవితాలకు గొడ్డలిపెట్టు అవుతుందని అన్నారు. తక్షణమే దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని(సీపీఎస్ ను) రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్(ఓపీఎస్) అమలు చేయాలనిదేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమిస్తున్న తరుణంలో సిపిఎస్ స్థానంలో ఎలాంటి భద్రత లేని ఏకృత పెన్షన్ పథకం (యుపిఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురి చేస్తోందని వాపోయారు. మరో వైపు పాత పెన్షన్ పొందే వారికి కూడా అన్యాయం చేస్తూ అందులో సవరణలు చేస్తోందని అన్నారు. వేతన సవరణలు ఉండవని, పెరిగే ద్రవ్యోల్బణాన్ని తట్టుకొని నిలబడే ఆర్థిక శక్తిని కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు ఇది భంగకరం కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల పేరిట పెన్షనర్లను దొంగదెబ్బ తీసిందని మండిపడ్డారు. పౌర సేవల నిబంధనల సవరణల బిల్లు ను వెంటనే రద్దు చేసి దేశంలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)ను కొనసాగించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# దేశ అభివృద్ధి ప్రధాతగా బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం- ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5(తెలంగాణ పత్రిక):మన దేశ అభివృద్ధి ప్రధాతగా బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లోని ఐడిఓసీ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర జిల్లా అధికారులు, సంబంధిత కుల సంఘాల నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. అనంతరం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ మాజీ ఉప ప్రధాని, కార్మిక శాఖ మంత్రిగా దేశ అభివృద్ధి ప్రధాతగా బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయమన్నారు. మొదటిసారి అంటరానితనం, అణచివేతలకు గురైన దళితుల పక్షాన నిలబడి కుల వివక్షపై ఆగ్రహించిన తొలి నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. పేదలు, శ్రామికులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకుల పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

మహబూబాబాద్ ఏప్రిల్05(తెలంగాణ పత్రిక)నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలో జయంతి వేడుకలను ఘనంగా నివాళులర్పించామని అన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ యొక్క సేవలను కొనియాడారు.వారి ఆశయాలను సాధించే దిశగా ముందడుగు వెయ్యలని అన్నారు.రాబోయే తరాలకు ఆయన చరిత్ర ను వివరించే విధముగ ఆయన బాటలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డా.రామచంద్రనాయక్, మార్కెట్ చెర్మెన్,అధికారులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## నర్సాపూర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ నిర్వహించచ్చరు



నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:05( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ వారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.....ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్ ,మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బుచ్చెష్ యాదవ్,మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి , నర్సాపూర్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు నాగేష్ గౌడ్ , బోడ పద్మ , బోడ చైతన్య , లక్ష్మణ్ యాదవ్ , నర్సింగ్ రావు ,శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## డా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లోమాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఏప్రిల్ 5)జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని చింతలగట్టు చౌరస్తా వద్ద మహనీయుడు డా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక కాలం పార్లమెంటేరియన్ గా పని చేసిన ప్రజా హృదయభ్రాత బాబు జగ్జీవన్ రామ్ అని వారు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్ హుగ్గెలి రాములు ఎయంసి డైరెక్టర్ అశోక్ ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్ రాజ్ కుమార్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ అశోక్ ముర్జల్ జగదీష్ స్వామి మునీర్ అశ్రఫ్ ఇక్బాల్ తతిధర నాయకులు పాల్గొన్నారు

## బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీజీఎస్సీడీసీ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 5)ఈ రోజు భారత దేశ మాజీ ఉపప్రధాని డా:బాబు జగ్జివన్ రామ్ గారి జయంతి సందర్భంగా టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు పస్తాపూర్ గ్రామంలో గల బాబు జగ్జివన్ రామ్ గారి విగ్రహానికి మరియు కోహిర్ మండలం చింతల్ ఘాట్ చౌరస్తా వద్ద గల బాబు జగ్జివన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జరిగిన పస్తాపూర్ గ్రామంలో ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వై.నరోత్తం గారు మాట్లాడుతూ వారు దేశానికి ఎంతో సేవ చేసారని కుల రహిత సమాజం కొరకు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు పోరాడిన మహానేత అని వారిని మనమందరం స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేస్తూ మనమందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదాం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్ మాజీ ఎంపీటీసీ సంపత్ కుమార్ రాజేందర్ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి బాల్ రాజ్ ధన్ రాజ్ సామెల్ విఠల్ చెంగల్ జైపాల్ రాజ్ కుమార్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు



## నేటి యువత డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి :ఎమ్మెల్యే.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:ఏప్రిల్ 5,,(తెలంగాణ పత్రిక)::డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి మంత్రి దామోదర రాజనరసింహ తో కలసి మాజీఎమ్మెల్యే చింత ప్రభాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు...ఆయన సేవలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు...

## ముచ్చర్ల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు...



మెదక్ జిల్లా ప్రతినిధి::ఏప్రిల్ 5,,(తెలంగాణ పత్రిక)::హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలో నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ముచ్చర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆ మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామపంచాయతీ కార్యదర్శి. దినేష్ కుమార్. తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షులు మీనంపల్లి శ్రీశైలం. మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా దేశంలోని అణగారిన సమాజం ఉద్ధరణ గురించి మాట్లాడినా, దళితుల హక్కుల కోసం పోరాడాలనే మాట వచ్చినా.. సువర్ణాక్షరాలతో గుర్తుపెట్టుకునే పేరు బాబు జగ్జీవన్ రాం. భారతదేశం మొత్తం 'బాబూజీ' అని పిలుచుకునే రామ్. ఏప్రిల్ 5 1908న బిహార్ లో జన్మించాడు. ఈ రోజున సమతాదివస్ గా కూడా జరుపుకుంటారు అని అన్నారు ఈ కార్యక్రమంలో యాదయ్య. దుర్గయ్య. నర్సింలు,సందీప్ , లక్ష్మీనారాయణ బుడ్డి, కిరణ్. మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు...

## చనిపోయిన కుటుంబానికి ఆత్మీయ పరామర్శ.



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5(తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన నిమ్మల మొండయ్య ఇటీవల మరణించగా తొమ్మిదవ రోజు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ఆయన ఆత్మ కు శాంతి చేకూర్చాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ టేకుమట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి. నిమ్మల దేవేందర్. నిమ్మల రాజు. నిమ్మల స్వామి. వైనాల తిరుపతి. నిమ్మల సమ్మయ్య. నిమ్మల తిరుపతి. తదితరులు పాల్గొన్నారు

## చనిపోయిన కుటుంబానికి ఆత్మీయ పరామర్శ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5(తెలంగాణ పత్రిక): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామానికి చెందిన నిమ్మల మొండయ్య ఇటీవల మరణించగా తొమ్మిదవ రోజు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ఆయన ఆత్మ కు శాంతి చేకూర్చాలని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ టేకుమట్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి. నిమ్మల దేవేందర్. నిమ్మల రాజు. నిమ్మల స్వామి. వైనాల తిరుపతి. నిమ్మల సమ్మయ్య. నిమ్మల తిరుపతి. తదితరులు పాల్గొన్నారు



# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

## - పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం- బిజెపి పార్టీ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తోంది- మండల ఇంచార్జి జంగిడి శ్రీనివాస్

– జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5 (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ పరిరక్షణ దేయంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రెండవ రోజు మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లిలో ప్రారంభమై గుండ్ల కర్తి మరియు కాసులపాడు వరకు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జి లిజంగిడిశ్రీనివాస్ లు హాజరై కాంగ్రెస్ నాయకులతో కలిసి, బిజెపి మత రాజకీయాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని నినాదాలు చేస్తూ యాత్రను కొనసాగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకునేందుకు రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు శ్రీ.రాహూల్ గాంధీ, జాతీయ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సూచన మేరకు మొగుళ్ళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర నిర్వహించబడుతుం దన్నారు. పాదయాత్ర లో ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమ మండల ఇన్చార్జ్ జంగిడి శ్రీనివాస్ లు మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడంమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నా రు. అమిత్ షా అంబెద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ,అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. బిజెపి దేశంలో అధికారం చేపట్టాక ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాం గాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీ.%=ూా% ను దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంత సిద్ధం కావాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను, దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకుల ఎవరి పాత్ర లేదని వారు గుర్తు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్న సందర్భంలో దేశ స్వాతంత్రంలో ప్రపంచ పటంలో భారతదేశాన్ని గర్వాంగా నిలబెట్టిన



కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత మన పైన ఉందని నాయకులు అన్నారు.. భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.. ఈ మతతత్వ బిజెపి,ఆర్ ఎస్ ఎస్, భజరంగ్ ధల్ పార్టీలపై స్వతంత్ర పోరాట స్ఫూర్తితో మరొక పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం అసన్నమైనదని ప్రజలు టిఆర్ఎస్ బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీల పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందని గాజర్ల అశోక్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో.జిల్లా ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు.మండల నాయకులు. మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు. మొట్లపల్లి. గుండ్ల కర్తి కాసులపాడు గ్రామ ప్రజలు.పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి

నార్సింగి ఏప్రిల్ 05 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా స్వతంత్ర్య భారత దేశ తొలి ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఏ ఆనంద్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది తో పాటు బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి అఖిల పక్ష నాయకులు నివాళులు అర్పించారు. మండల పరిధి గ్రామమైన శేరిపల్లి లో మాజీ ఉప సర్పంచ్ సీహెచ్ బాలాజీ అధ్యక్షతన బాబూ జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు జగ్జీవన్ దేశానికి, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయనను కొనియాడారు. అణగారిన వర్గం నుంచి వచ్చి సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేశారని, జీవిత కాలం లోని 30 సంవత్సరాలు వివిధ శాఖల మంత్రి గా దేశానికి సేవ చేశారని, దేశం కరువు పరిస్థితులలో ఉ న్నప్పుడు వ్యవసాయ శాఖా మంత్రిగా దేశాన్ని కాపాడి ముందుకు సాగిన విధం నేటి నాయకులకు ఆదర్శమని అన్నారు. రాష్ట్ర, దేశ ప్రభుత్వాలు జగ్జీవన్ సేవలను గుర్తించి భారత రత్న ఇవ్వాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. జగ్జీవన్ జీవితాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకుని



ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మ్యాతరి సిద్దిరాములు, చీగులపల్లి ప్రభాకర్, రోమాల రాజు, మాజీ వార్డు సభ్యుడు జోగు జీవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బాబా గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, తాళ్ళ పెద్ద కృష్ణా గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్, లక్ష్మి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకర్తి గ్రామంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులుదర్శనాల చంద్ర మొగిలి..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,5 (తెలంగాణ పత్రిక):జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం గుండ్ల కర్తి గ్రామంలో రేషన్ షాప్ లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు దర్శనాల చంద్రమొగిలి. మరియు కాంగ్రెస్ నాయకులు. చంద్రమొగిలి మాట్లాడుతూ తెలంగాణలో సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని ప్రతి ఒక్క మధ్యతరగతి వాళ్లకు సన్న బియ్యం ఒక వరం లాంటిది తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సంవత్సరం నర కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో తీసుకెళు _న్నారని వారు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి..

## - రెండు నెలలైనా అందని వేతనాలు - పని ప్రదేశాల్లో కానరాని సౌకర్యాలు - ఉపాధి హామీ చట్టంలో మార్పులతో పనులకు కూలీలను దూరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.....



చేర్యాల ఏప్రిల్ 5:తెలంగాణ పత్రిక:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తెచ్చి వ్యవసాయ కూలీలను పనులకు దూరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టే విధంగా వ్యవసాయ కార్మికులు ఐక్యమై ఈ ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శనివారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో పనులు నిర్వహిస్తున్న కూలీలను పని ప్రదేశంలోకి వెళ్లి వారి సమస్యల ను అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పేరుగుతున్న ఈ తరుణంలో కూలీలకు పని దొరకడం లేదనే ఉద్దేశంతో 20 సంవత్సరాల క్రితం వామపక్షాల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం సదుద్దేశంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టింది. పనిముట్లు పని ప్రదేశంలో మంచినీరు ,ఫస్ట్ హెడ్ బాక్స్, కూలీల పిల్లలను ఆడించేందుకు ఆయా సౌకర్యము, గడ్డపార సానా పెట్టడానికి చార్జీలు, ఏ రోజు ఎంత పని చేశారు ఎన్ని డబ్బులు వచ్చాయి అని తెలిపే పే స్లిప్పులు, ఎండాకాలంలో పని చేసినందుకు సమ్మర్ అలవెన్సెస్ ఈ రకమైన సౌకర్యాలను ప్రభుత్వం అందించేది. ప్రస్తుతం ఇందులో ఏ ఒక్క దాన్ని అమలు చేయకుండా చేసిన పనులు సకాలంలో ఇవ్వకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహ రిస్తూ రెండు పూటలా కూలిలను ఫోటో తీసే సిస్టం తెచ్చి కూలీలను తమంత ట తామే పనిలోకి రాకుండా వేధింపులకు గురి చేస్తున్నారని గ్రామంలో జాబు కార్డు వారందరికీ పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదని ప్రస్తుతం రెండు నెలలైనా చేసిన పనులకు కూలీలకు కూలి డబ్బులు చెల్లించడం లేదని గ్రామంలో పనులు చేయించే ఫీల్డ్ అసిస్టెంట్ కు మూడు నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వడం లేదని ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై వ్యవసాయ కూలీలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తే తప్ప ప్రభుత్వ విధానాల్లో మార్పు రాదని ఇందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీలకు అండగా నిలుస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు తీరును కూలీలకు అనుకూలంగా మార్చుకోవాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయల కూలీ పెంచే విధంగా, ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలను సాధించుకునేందుకు మండలంలోని కూలీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు మల్కనీ ఎల్లయ్య, మేక భాగ్యలక్ష్మి, కుంట పోశవ్వ, బందిగా రేణవ్వ, స్వప్న, లక్ష్మి, రజిత, కిష్టయ్య, యాదయ్య, చిన్న ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజు కొనసాగిన కాంగ్రెస్ పాదయాత్ర....




నంగునూరు, ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మూడోరోజు పాదయాత్ర నిర్వహించారు. నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, భాష గూడెం, కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో నిర్వహించిన ఈ పాదయాత్రలో టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ దేశ సంరక్షణ, భారత రాజ్యాంగ సంరక్షణ, ప్రతి భారతీయుడి భాధ్యత అన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇందు కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ పాదయాత్ర లో ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, బ్లాక్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, రాజేశం, తిప్పని రమేశ్, చేర్యాల బాలయ్య, బాలరాజు, మోతెకాని కనకయ్య, బంగారు నర్సింలు, విక్రమ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రజినీకాంత్, ఘనపురం భాను, నాయకులు, ముస్త్యాల యాదగిరి, తిమ్మాయిపల్లి, భాష గూడెం, కోనాయిపల్లి, వెంకటాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం కోసం మండలంలోని ఔత్సాహికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది - ఎంపీడీవో ఆనంద్

నార్సింగి ఏప్రిల్ 05 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆనంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరము ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం మండలంలోని ఔత్సాహికుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ఈ పథకానికి అర్హులు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ప్రభుత్వం యువత స్వయం ఉపాధి కోసం అందిస్తున్న అవకాశాన్ని అందుకోవడం కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మండలం నుంచి శుక్రవారం సాయంత్రం వరకు రాజీవ్ యువ వికాసం కోసం మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయన్నారు.అందులో ఎస్సి కార్పొరేషన్ లో 55, ఎస్టీ కార్పొరేషన్ లో 6, ఈబీసీ 2, మైనారిటీ 10 దరఖాస్తులు రాగా అత్యధికంగా బీసీ కార్పొరేషన్ కోసం 84 అర్జీలు వచ్చాయని తెలిపారు. పథకం కోసం దరఖాస్తు చేయడానికి



చివరి తేదీ ఈ నెల 14 అన్న విషయాన్ని ప్రజలు గమనించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# సదాశివపేట పట్టణంలో జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలోఈద్ మిలాప్ సభ

సదాశివపేట, ఏప్రిల్ 5, (తెలంగాణ పత్రిక )సదాశివపేట పట్టణంలోని జమాతే ఇస్లామీయ హింద్ శాఖ తరఫున స్థానిక ఎస్ ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈద్ ముబారక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి టీజీఐఐసి చైర్మన్ ? ఖలెద్ ముబాషీర్ జమాతే ఇస్లామిక్ రాష్ట్ర అధ్యక్షులు , రామ్ రెడ్డి సి డి సి చైర్మన్ , చింత సాయికుమార్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొంటూ ప్రసంగించారు ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ఈరోజు మనము కలిసికట్టుగా జరుపుకుంటున్న ఈ ఈద్ మిలాప్ కార్యక్రమం, కేవలం పండుగ వేడుక మాత్రమే కాదు?ఇది ఒక సామాజిక సంఘర్షణకు ప్రత్యామ్నాయంగా ఒకతనానికి ఇచ్చే పిలుపు.ఈద్ అనేది త్యాగం, స్వచ్ఛత, భక్తి, మరియు సహానుభూతి యొక్క ఉత్సవం. ఒక నెలరోజుల రమజాన్ ఉపవాసం తర్వాత ముస్లింలు ఈద్ జరుపుకుంటారు. కానీ ఇది కేవలం వారి ఆనందం మాత్రమే కాదు ఇది సమాజానికి సంకేతం, సహవాసానికి చిహ్నం, అన్ని మతాల మధ్య ప్రేమకు పురావస్తువు.మన దేశం భారతదేశం ఇది వివిధ మతాలు, భాషలు, జాతులు మరియు సంప్రదాయాల దేశం. కానీ ఈ భిన్నతల మధ్య మనం ఒకటిగా నిలబడతాం అదే భారతీయత.ఈ సభ, ఇక్కడ మతాలకతీతంగా మనమంతా కలిసిన విధానం ఇది భారతీయ సమాజం యొక్క జీవశక్తి. మనం చెరిపివేయాలసిన గోడలు కాదు, నిర్మించవలసిన వంతెనలు కావాలి.ధర్మం అంటే ప్రేమ, ద్వేషం కాదు ప్రతి మతం, నిజమైన మతం, ఒకటే విషయాన్ని చెబుతుంది నిజాయితీగా బ్రతకాలిబలహీనుల పక్షాన నిలవాలి?పేదవారికి సహాయం చేయాలి?మనసు శుభ్రంగా ఉంచుకోవాలి దురదృష్టవశాత్తు, కొందరు మతాన్ని ద్వేషానికి ఆయుధంగా మలుచుకుంటున్నారు. మన బాధ్యత అటువంటి పూర్వగ్రహాలపై ప్రేమతో, బుద్ధితో, సహనంతో స్పందించడమే.జమాత్ ఎ ఇస్లామీ హింద్ అనేది శాంతియుత, సేవాపర, ప్రజా మిత్ర సంస్థ. మేము?నైతికత మరియు



మానవతా విలువలను ప్రోత్సహిస్తాము?మతాల మధ్య సంభాషణ, సహకారం పెంపొందిస్తాము?విద్య, వైద్యం, సేవా రంగాల్లో నిరంతరంగా పనిచేస్తున్నాము?సమాజంలోని ప్రతి వర్గానికి సమాన గౌరవాన్ని ఆశించాము?మనమంతా కలిసికట్టుగా ముందుకు సాగుదాం?ఇప్పటి కాలంలో నిరుద్యోగం, నైతిక పతనం, సామాజిక అసమానతలు పెరుగుతున్నాయి.ఇలాంటి సమయంలో మనం చేయవలసింది?కరికి తోడుగా ఉండటం?పండుగలలో, కష్టాలలో కూడా పాల్గొనడం యువతకు ప్రేమ, సహనం, సమానత్వం నేర్పడంహింసా ప్రసంగాలకు బదులుగా సద్భావన చైతన్యం పెంచడం?మానవులారా మేము మిమ్మల్ని ఒక పురుషుని, ఒక స్త్రీ నుండి సృష్టించాము. మిమ్మల్ని జాతులు, తెగలుగా చేశాము, మీరు పరస్పరం తెలుసుకోవాలని.ఇది మనసు కలవడం, కలసి పనిచేయడం, కలిసిన భారతదేశాన్ని నిర్మించడం ఇదే మన బాధ్యత అన్నారు. అశ్వక హుస్సేన్ జమాతే ఇస్లామీ హుమ్ అధ్యక్షులు , అక్బర్ హుస్సేన్ ఈద్గా కమిటీ అధ్యక్షులు , సుజావుద్దీన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు , మాజీ చైర్పర్సన్ సత్యనారాయణ , పట్నం సుభాష్ , మహేష్ పంతులు, గిరి ప్రసాద్ పాస్టర్ తో పాటు మాజీ కౌన్సిలర్లు రాజకీయ నాయకులు సంఘ సేవకులు తోపాటు అనేకమంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడిగా గొప్ప సంఘ సంస్కర్తగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్

## - పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్-డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 05,(తెలంగాణ పత్రిక):స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప సంఘసంస్కర్తగా, మంచి పరిపాలనా దక్షుడిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. గజ్వేల్ లో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత పదవులు అలంకరించి పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్ కుల వివక్షత, అంటరానితనం, హరిత విప్లవం, ఆర్థిక వెనుకబాటుతనం తదితర అంశాలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన ఆయన ఉప ప్రధానిగా కూడా దేశ సంక్షేమం, పేద వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా కలకత్తా లోని బెనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన ఆయన ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయస్సు గల మంత్రిగా పనిచేసి కార్మిక శాఖకు వన్నె తెచ్చినట్లు తెలిపారు. దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో చక్కటి సేవలందించగా, ఒక సమయంలో కేంద్ర మంత్రి పదవి కూడా తృణప్రాయంగా వదులుకున్నట్లు చెప్పారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన ఆయన పేదల అభ్యున్నతి,



ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన బాబు జగ్జీవన్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంక్షారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నేతలు మైసరాములు మాదిగ, సత్యనారాయణ, కిష్టయ్య, రాములు, సురేష్, శివులు, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, డాక్టర్ వహీద్, గుంటుకు శ్రీను, అస్గర్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జింక మల్లేశం, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ హటావో.. దేశ్ బచావో..

## -కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక): జైభీమ్ జైబాపు జైసంవిధాన్ అనే నినాదంతో మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మూడవరోజు చిన్నకోడూరు మండల పరిధిలోని ఓబులాపూర్ గోనెపల్లి గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్లు సిద్దిపేట 37 వార్డు కౌన్సిలర్ సాకీ ఆనంద్ డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్, ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి గంప మహేందర్ రావు సీనియర్ నాయకులు న్యాయవాది జనార్దన్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై బీజేపీ నాయకులు చేస్తున్న కుట్రను గ్రామస్థాయిలోనే ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు బీజేపీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంద బోయిన పరుశురాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, యూత్ కాంగ్రెస్ మండల



ఉపాధ్యక్షులు ఉడత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, బత్తుల మల్లేశం, నాయకులు జంగిటి బాలరాజ్, బాబుమియా, చెవుల రాజు, గొర్రె వెల్లి మహేష్, లంకల భాస్కర్, శ్రీనివాస్, మల్లేశం, మాసం శేషు, మృత వేణు, నక్క రాజు, కాల్వ జగన్, ఏగుర్ల రాములు, మండల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల9న,చిన్నగూడూరు మండల కేంద్రంలో మెగా ఉచిత కంటి ఆపరేషన్లు

## ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు

డోర్నకల్ ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక) ఈనెల 09న,చిన్నగూడూరు మండల కేంద్రంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా శనివారం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలొ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 09న, బుధవారం రోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లొ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉ



చితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ బర్పటి రాధ,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, వివిధ గ్రామాల కో ఆర్డినేటర్ లు తుడుం అనిల్, జినక కృష్ణమూర్తి , బోడ తుల్సా నాయక్,శిరీష, నలబోతు విజయ,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకాన్నిప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా



నార్సింగి ఏప్రిల్ 05 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం జాప్తిశివనూర్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం పథకాన్ని పౌర సరఫరాల దుకాణంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ ధనికులు తినే సన్న బియ్యం రాష్ట్ర పేదలు కూడా తినాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వమైనా కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలా కాకుండా ధనిక పేద అన్న భేదం లేకుండా అన్ని వర్గాల శ్రేయస్సును కోరుతూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతుందని అన్నారు.మునుముందు ఇంకా అనేక ప్రజా సంక్షేమ పథకాలత,హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రాందాస్, ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ ఉప సర్పంచ్ రుక్మోద్దీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందూ యాదవ్, రమేష్, నాగరాజు, భాద్య, నాయకులు మైలారం సిద్దిరాములు, ఎల్లం, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో... "వెయ్యి కోట్ల రుణ మాఫీ" బకాయిలున్నాయి

**- సిద్దిపేట నియోజకవర్గం లో సగం మంది రైతు లకు ఋమాఫీ కాలేదు.. - సిద్దిపేట లో మూడు బ్యాంక్ ల రిజనల్ కార్యాలయాలు. - యూనియన్ బ్యాంక్ సేవలు అమోఘం. - సిద్దిపేట యూనియన్ బ్యాంక్ ను సందర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలో వెయ్యి కోట్ల రుణ మాఫీ బకాయిలున్నాయని.. సిద్దిపేట నియోజకవర్గంలో సగం మంది రైతులకు ఋమాఫీ కాలేదని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్ రిజనల్ కార్యాలయ బ్యాంక్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులతో కాసేపు ముచ్చటించారు. సిద్దిపేట జిల్లాలో 2023 నాటికీ 2లక్షల 9 వేల 93 క్రాప్ లోన్ అకౌంట్స్ ఉన్నాయని అందుకు 2వేల 26కోట్లు డబ్బులు అవసరం ఉండగా.. ఋణ మాఫీ చేసిన అకౌంట్స్ 1లక్షా 11వేల 386, 938 కోట్ల డబ్బులు నేరుగా రైతు ఖాతాల్లో జమ అయ్యాయి.. అంటే ఇంకా వెయ్యి కోట్ల ఋణ మాఫీ సిద్దిపేట జిల్లాలో ఇవ్వాల్సి ఉందన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 40 మంది రైతులకు 20 వేల మంది రైతులకు మాత్రమే ఋణ మాఫీ జరిగిందన్నారు. సగం మంది రైతులకే ఋణ మాఫీ అయిందన్నారు. వ్యాపారం లెక సెవెంగ్స్ అమౌంట్ కూడా బ్యాంక్ ల్లో తగ్గిందని చెప్పారు. సిద్దిపేట జిల్లా కేంద్రం కావడం సిద్దిపేట పట్టణ జనాభా పరిధి పెరగడంతో గత ప్రభుత్వంలోనే సిద్దిపేటకు మూడు రిజనల్ బ్యాంక్ లు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సిద్దిపేటలో ఎస్ బి ఐ, యూనియన్ బ్యాంక్, గ్రామీణ వికాస్ బ్యాంక్ మూడు బ్యాంక్



ల రిజనల్ కార్యాలయాలు ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాం... దీని ద్వారా నిజామాబాద్ వరంగల్ ప్రాంతలకు వెళ్లే వ్యయప్రయాసలు తగ్గాయని చెప్పారు. తద్వారా రైతులకు, వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు. సిద్దిపేటలో అన్ని రకాలుగా బ్యాంక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని.. బ్యాంక్ హబ్ గా సిద్దిపేట మారిందని, సిద్దిపేటలో యూనియన్ బ్యాంక్, ఎస్ బి ఐ ట్రైనింగ్ సెంటర్స్ కూడా పెట్టించమన్నారు. సిద్దిపేటలో మూడు రిజినల్ బ్యాంక్ కార్యాలయాలు ఏర్పాటు కావడం సంతోషకరమని ఎమ్మెల్యే హరీష్ రావుకు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5 (తెలంగాణ పత్రిక ): తెలంగాణ రాష్ట్ర బహుజన రథసారథి, బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బహుజన సమాజ్ వాది పార్టీ మండల అధ్యక్షుడు బొచ్చు తిరుపతి ఆధ్వర్యంలో సమాజ్ వాది పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సమాజ్ వాది పార్టీ ఈసీ మెంబర్ సంగి రవి, జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్, పొన్నం బిక్షపతి గౌడ్ లు హాజరైనారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడారు. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలను ఏకం చేస్తూ..రాజకీయ శిక్షణ తరగతుల ద్వారా బలమైన పునాదులు వేసి..బహుజన సమాజాన్ని చైతన్య పరిచిన గొప్ప మేధావి మంద ప్రభాకర్ అని కొనియాడారు. మాన్యవార్ కాన్సిరాం ఆలోచన



విధానాన్ని..బహన్ జి కుమారి మాయావతి అడుగుజాడల్లో..మాట తప్పని..మడమ తిప్పని గొప్ప నాయకుడు మొగుళ్లపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబంలో పుట్టి రాష్ట్రస్థాయి అధ్యక్షులుగా ఉండడం మనం చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు.

# ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

## అబ్బాయిపాలెం లో పిఆర్ రోడ్లను పరిశీలిస్తున్న

## -సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

డోర్నకల్ ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక) గత సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శనివారం ఆయన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అతివృష్టి తో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు చెలకలను, ఇండ్లను అట్లాగే రోడ్లను ఆర్భాటంగా కేంద్ర రాష్ట్ర పరిశీలన బృ ం ధాలు ఆనాడే అంచనాలు వేసిన నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సంవత్సరం కాలం ముగించుకొని మరో రెండు నెలలలో వర్షాకాలం ప్రారంభం కానున్న సందర్భంగా పనులను ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మొద్దు నిద్ర వీడి పనులనుప్రారంభించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే పనులు కొనసాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వీరయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, కొండ ఉప్పలయ్య,నాయకులు నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న,స్థానికులు తదితరులు ఉన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు వేయడంలో అధికారుల అత్యుత్సాహం....

## -వాహనదారులకు పెను ప్రమాదం -స్పీడ్ బ్రేకర్లపై రాజకీయమా.....!

## -హుటాహుటిన డోజర్ తో స్పీడ్ బ్రేకర్స్ తొలగించిన వైనం...!

పాలకుర్తి,ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి చౌరస్తా లో యాక్సిడెంట్ గురవుతున్న సందర్భంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి స్పీడ్ బ్రేకర్లు వేయాలని నిర్ణయం తీసుకు న్నారు.అవగాహన లేని స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆర్ ఎండ్ బీ అధికారులతో స్పీడ్ బ్రేకర్లు పోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చారు .కానీ రాష్ట్రంలో ఎక్కడలేని స్పీడ్ బ్రేకర్లు మన పాలకుర్తిలో వెడల్పు ఎత్తుతో పోశారు .దీనివలన వాహనదారుల కార్లు బైకులు ఆటోలు సడన్ బ్రేకులతో మరిన్ని ఆక్సిడెంట్లు అయ్యే విధంగాఉన్నాయి .వాహనదారులు విమర్శించడం తో హుటాహుటిన డోజర్లతో తీసివేస్తున్నారు.ఇదే అధికారులతో మాజీ ప్రజాప్రతినిధి కుమ్మక్కై చౌరస్తాలోని బిజినెస్ దారుల దగ్గర రోడ్డు వెడల్పు కాకుండా డబ్బులు దండుకొని వెడల్పు కాకుండా అడ్డుకున్నారు. ఎమ్మెల్యేకి ఇదే అధికారులు మాజీ ప్రజాప్రతినిధి అవగాహన రహిత్యంతో కూడిన సూచనలు ఇయ్యడం గమనార్హం.తక్షణమే అధికారులు ప్రమాద తీవ్రతకు అనుగుణంగా స్పీడ్ బ్రేకర్లు వేయాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



## మహోన్నతుడు జగ్జీవన్ రామ్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 5: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం పెద్ద బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు.హాజరైన ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. కుల రహిత సమాజం,అణగారిన వర్గాల అభ్యున్నతి,కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,దార్ల రామ్మూర్తి,పింగిలి శ్రీను,బాబురావు,చంద్రయ్య,నాగయ్య, హరిచంద్,కట్టయ్య, మురళి,డి.యాకయ్య,వెంకన్న డా.వెంకటేశ్వర్లు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘన నివాళులు



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి శనివారం గజ్వేల్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మద్దూరు మల్లారెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ గంగిశెట్టి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, కొత్తపాటి రాజమణి రామ్ రెడ్డి, శాంతం స్వామి, సింగిరెడ్డి ప్రణయ రాజశేఖర్ రెడ్డి, ఆర్అండ్ఆర్ కాలనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డా బాబా జగ్జీవన్ రామ్ నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 5)సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావుఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, దేశ మాజీ ఉప ప్రధాని 'బాబూజీ' అని అన్నారుఎమ్మెల్యే గారితో పాటుగా న్యాల్కల్ మండల జెడ్పీటీసీ స్వప్న భాస్కర్ పాక్స్ చైర్మన్ మచ్చేందర్ మాజి మున్సిపల్ చైర్మన్ తంజిమ్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహిద్దీన్ మాజి మొగుడంపల్లి మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు సురేష్ మాజి సర్పంచ్ లు విజయ్ జగ్దిష్ దేవదాస్ యువ నాయకులు మిథున్ రాజ్ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప గణేష్ చంద్రయ్య వినోద్ ప్రభాకర్ దీపక్ శంత్ కుమార్ నగేష్ ప్రవీణ్ మెస్సీ తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల అమలుకు జగ్జీవన్ రామ్ కృషి...

### - టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):రిజర్వేషన్లను అమలు చేయించడంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం కీలక భూమిక పోషించి, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ అంటరాని వారి సమానత్వం కోసం ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంస్థను స్థాపించడంలో జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయాలు సాధన కోసం కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, తప్పెట శంకర్, అచ్చిన సత్తయ్య, మోతెకాని కనకయ్య, గాండ్ల రమేశ్, బాగు శ్రీకాంత్ యాదవ్, తిప్పని రమేశ్, చేర్యాల బాలయ్య, మండల నాయకులు ముస్త్యాల యాదగిరి, రాజేశం, విక్రమ్ రెడ్డి, బంగారు నర్సిములు, గట్టు కిరణ్, శేఖర్ రెడ్డి, రజినీకాంత్, భాను, బాలరాజు, తిరుపతి, మల్లేశం, రాజు, నర్సిములు, పర్శరాములు పాల్గొన్నారు.



# జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### పీ ఆర్ టీ యూ మాజీ అసోసియేట్ అధ్యక్షుడు, వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక): స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షుడు, వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని బీజేఆర్ చౌరస్తాలో శనివారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ఆదరాసుపల్లి శశిధర్ శర్మ లతో కలిసి వంగ మహేందర్ రెడ్డి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు విజ్ఞాన పరంగా ముందుకు వెళితేనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆకాంక్షించారని చెప్పారు. విద్యతోనే దేశంలో ఆర్థిక అసమానతలు దూరం అవుతాయని భావించారని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత కోసం కృషి చేశారని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సృష్టికర్త జగ్జీవన్ రామ్ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మల్లు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ, నీలం శ్రీనివాస్, ముత్యాల సురేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నారెడ్డి రామకృష్ణారెడ్డి, నర్ర భాస్కర్ రెడ్డి, ఊడెం వేమారెడ్డి, హనుమారెడ్డి, వంగ వెంకట్రాంరెడ్డి, రాజిరెడ్డి, పార్థసారథి రామస్వామి, రామచంద్రా రెడ్డి, మహాదేవ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట రమణ, సిద్ధి వెంకటేశ్, కేవీయన్ రెడ్డి, చంద్రారెడ్డి, మహేందర్, బాలకృష్ణ, శాడ జయపాల్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ : మహనీయుల ఆశయాలను అనుసరిద్దాం.రవి చందర్ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి అని, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి మహోత్సవాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( లోకల్ బాడీ) సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి చందర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పలు వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి స్వాతంత్రం రాకముందే భారత ఉప ప్రధానిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.దేశంలోహొహరిత విప్లవం, భారతహొవ్యవసాయాన్నిఆధునీకరించడంలో ఎనలేని కృషి చేశారని, 1974 సంవత్సరంలో కరువు ఏర్పడడంతో ఆహార సంక్షోభాన్ని నివారించటానికి శాఖను ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అదనపు కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ చిన్నతనం నుండే వెనుకబడిన ప్రాంతాల్లో పర్యటిస్తూ వివిధ వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహానీయుడని, మొదటి తరుణంలోనే దేశానికి ఉప ప్రధానిగా పనిచేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఎస్సీ కార్పొరేషన్ తుల రవి, ఎస్సీ డెవలప్మెంట్ లక్ష్మణ్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపీడీవో రామకృష్ణ,పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్: ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 118వ జయంతి వేడుక




పాలకుర్తి,ఏప్రిల్05 (తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, విద్యార్థులు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ సామాజిక సమానత్వానికి మార్గదర్శిగా నిలిచిన మహనీయులు అని అన్నారు. ఆయన జీవితమంతా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని, అసమానతల పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు.అలాగే జగ్జీవన్ రామ్ నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడని, ఆయన వల్లె ప్రతి ప్రజాప్రతినిధి ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేయాలనే సందేశం అందించారు. ఆయన అనుసరించిన విలువలు, ఆదర్శాలు ఈ తరం యువతకు స్ఫూర్తి కలిగించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా సామాజిక న్యాయాన్ని కాపాడేందుకు అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించేందుకు తాము పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు.

# ములుగు మెడికల్ కళాశాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయ జయంతి వేడుకలు



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ :ప్రభుత్వ వైద్య కళాశాల ములుగు యందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్లాల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్లకు పతి మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరించి వారికి నివాళులు అర్పించడం జరిగింది

. అనంతరము కళాశాల కార్యాలయ సిబ్బంది మరియు కళాశాల వైద్య విద్యార్థులు కూడా జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించడం జరిగింది . అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ జగదీష్ సూపర్డెంట్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు . వారు స్వాతంత్ర్య సమరయోధులనిఅలాగే దేశానికి వివిధ రకాల సేవలు అందించారని తెలిపారు . సమానత్వం కొరకు ,దళిత వర్గాల అంటరానితనం నిర్మూలన కొరకు ,విశిష్ట సేవలు అందించారనీ తెలిపారు . ఈ సందర్భంగా తెలిపారు . అనంతరము డాక్టర్ లకుపతి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు .దళితులకు సమానత్వం సాధించడానికి ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు . జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారని ,ఉప ప్రధానమంత్రిగా కూడా పనిచేశారని ,కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునికరణకు గననీయంగా కృషి చేశారని తెలిపారు .ఆయన చూపిన మార్గంలో మనము నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారుతెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో తిరుపతయ్య హెల్త్ ఎడ్యుకేటర్ మరియు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన భార్గవి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 5)ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో జరిగిన ఐఐఐటి అంతరాష్ట్ర క్రీడా పోటీలలో క్యారం బోర్డులో జహీరాబాద్ పట్టణమునకు చెందిన ఎలుగొండ వెంకటేశం కుమార్తె ఎలుగొండ భార్గవి బంగారు పతకం సాధించారు తమిళనాడు రాష్ట్రంలోని తిరుచి ఐఐఐటిలో భార్గవి చదువుతున్నారు మొట్టమొదటిసారిగా బంగారు పతకం సాధించిన భార్గవికి జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్ధన్ గారు అభినందనలు తెలిపారు మరియు భవిష్యత్తులో కూడా భార్గవి ఇంకా అనేక బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు

## శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు..



మెదక్ జిల్లా ప్రతినిధి::ఏప్రిల్ 5,,(తెలంగాణ పత్రిక)::ఆదివారం నాడుశ్రీరామ నవమికళ్యాణమహోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ గారు వివరించారు. జహీరాబాద్, సదాశివపేట మరియు సంగారెడ్డి పట్టణాలలో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను శోభ యాత్ర జరిగే ప్రాంతాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు.

## అదనపు సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించిన హై కోర్ట్ జడ్జిలు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 5)జహీరాబాద్ పట్టణం లో అదనపు సివిల్ జడ్జి కోర్టు హై కోర్ట్ జడ్జిలు జస్టిస్ సుధ జస్టిస్ అనిల్ కుమార్ హాజరై ప్రారంభించారు కోర్టు ప్రారంభానికి ముందు వారు పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు కార్యక్రమానికి జిల్లా సెషన్ జడ్జి భవానీ చంద్ర జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ స్థానిక సీనియర్ జూనియర్ జడ్జిలు న్యాయవాదులు పాల్గొన్నారు

## నర్సాపూర్ లోఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు...




మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 5,, (తెలంగాణ పత్రిక):: ఎమ్మెల్యేసునీతాలక్ష్మా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కనివిని ఎరుగని రీతిలో కొత్తగా అలోచించి తన అభిమానాన్ని చాటుకున్నాడు కార్మిక విభాగం హత్నూర మండల అధ్యక్షులు శంకర్ బిఆర్ఎస్ తనకున్న ఐసిఐసిఐ బ్యాంకు క్రెడిట్ కార్డు పైనా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఫొటో ముద్రించి పుట్టినరోజు నాడు ఆమె చేతుల మీదిగా ఓపెన్ చేపించి అక్కడున్న ఎమ్మెల్యే అభిమానులను అబ్బురపరిచి ఎమ్మెల్యే గారి మీద ఉన్న తన అభిమానాన్ని ఈవిధంగా చాటుకున్నాడు పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారందరితో పాటు సునీతాలక్ష్మారెడ్డి శంకర్ ను మోచుకోవడం జరిగింది...

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

పాలకుర్తి,ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక (రిక్షా) రాంమల్లు అనారోగ్యంతో గత నెల 23 వ తేదీన మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య శనివారం గాదెపాక రాంమల్లు కుటుంబ సభ్యులను పరమార్శించి 50 కిలోల బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి భార్య , మాధవి, కుమారులు సన్నీ, సందీప్, సంతోష్, పోషమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, బైరు భార్గవ్, కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం, కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్, ఎడవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పురస్కరించుకొని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు సొంత నిధులతో విద్యుత్ దీపాలు



సదాశివపేట,ఏప్రిల్ 5, (తెలంగాణ పత్రిక ) శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ కళామందిరంలో తూర్పు జగ్గారెడ్డి గారు తన సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను టిజిఐఐసి నిర్మల జగ్గా రెడ్డి గారు పరిశీలించడం జరిగింది. అలాగే పట్టణంలో శాస్త్రి రోడ్డు,సుభాష్ రోడ్,తిలక్ రోడ్ లో,కూడా విద్యుత్ దీపాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మాజీ కౌన్సిలర్లు పిల్లోడు విశ్వనాథం,కోవూరు శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర,చిరంజీవి, రమేష్,పట్నం సుభాష్,బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ..



మెదక్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 5,, (తెలంగాణ పత్రిక):: మెదక్. పాతూరు గ్రామంలో రేషన్ షాపులో రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి పేదవాడికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తద్వారా రేషన్ కార్డుదారులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సన్న బియ్యం అందుతాయని అన్నారు. మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపుల ద్వారా 2,13,828 రేషన్ కార్డ్ దారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం 4430.496 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా ఆరు లక్షల 96 వేల 43 మంది సభ్యులకు సన్న బియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరనుందని తెలిపారు. జిల్లాలో 100 శాతం చౌక ధరల దుకాణాల ద్వారా అర్హత గల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## భద్రాచల కళ్యాణ కరపత్రాలు గోడ పత్రికలు ఆవిష్కరణ



గజ్వేల్, ఏప్రిల్ 05,(తెలంగాణ పత్రిక): భద్రాచల దేవస్థానంలో కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణంకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రికలను శనివారం ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయంలో బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకకల్యానార్థమే సీతారాముల కళ్యాణం జరుగుతుందన్నారు. రామకోటి రామరాజు ఈ మద్యే భద్రాచల దేవస్థనానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. భద్రాచల దేవస్థానం వారు ప్రతి కార్యక్రమంలో రామకోటి రామరాజును భాగస్వామిని చేయడం ఆయన రామభక్తికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్రం అంత తిరిగి గోటి తలంబ్రాలను లక్షలాది భక్తులచే ఒలిపించి అందించడం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామనామం ఎంతో శక్తివంతమైనదని, అటువంటి రామ నామాన్ని ప్రతి భక్తునిచే లిఖింప జేయడం రామకోటి రామరాజు నిస్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సి రాజమౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, మరికంటి కనకయ్య, డాక్టర్ నరేష్ బాబు, సాయి, డాక్టర్ ఎల్లేష్, ఏల వెంకటేష్ త్రిశక్తి దేవాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 05,(తెలంగాణ పత్రిక): భారత రాజకీయాల్లో, సమాజంలో పెను మార్పులు తీసుకువచ్చినటువంటి మహానేత జగ్జీవన్ రామ్ అని వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. గజ్వేల్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అట్టడుగు వర్గాల కోసం, అణగారిన వర్గాల కోసం, పేద రహిత సమాజాన్ని తీర్చిదిద్దడం కోసం కృషి చేశారన్నారు. భారతదేశంలో ప్రతి వ్యక్తి చదువుకోవాలి అట్టడుగు వర్గాలు అక్షరాస్యతను సాధించాలని పరితపించిన నాయకుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అవినీతి, అక్రమాలు లేకుండా అట్టడుగు వర్గాలు అణగారిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలని పూర్తిస్థాయిలో అక్షరాస్యత సాధించాలని హక్కులను కాపాడుకునే విధంగాబాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాస్తే బాబు జగ్జీవన్ రామ్ సూచనలు చేస్తూ అమలు చేస్తూ అట్టడుగు వర్గాల అణగారినవర్గాల కోసందళిత వర్గాల కోసం ఎంతగానో కృషి చేశారన్నారు.



# జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి

### -నేటి యువత జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి! -ఎస్సీ,ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దు! -దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలి! -భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి! -జగ్జీవన్ జయంతిలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్!



వరంగల్ జిల్లా ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) దేశ స్వాతంత్రం కోసం,సాంఘిక సమానత్వం కోసం,దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డును ప్రకటించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారని,ఎస్సీ ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిల్ ఇస్తూ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని,అట్రాసిటీ కేసులలో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా దళితులకు చెందిన అసైన్డ్ పట్టా భూములను ఇతర కులస్తులు కబ్జాలు చేస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకొని దళితుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,దళిత,ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రైతాంగ ఉద్యమాల బలోపేతంకై 7,8తేదీలలో జాతీయ సమావేశాలు- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. శనివారం రోజు స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

## విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి::ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి,ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):విద్యాభివృద్ధికి మహర్షి విద్యా మందిర్ పాఠశాల యాజమాన్యం కృషి చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు శనివారం మండలంలోని చెన్నూరు గ్రామంలోని మహర్షి విద్యా మందిర్ పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల మైత్రి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రైవేటు పాఠశాల నడుపుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం అభినందనీయమని ఆమె అన్నారు విద్యార్థులు పాఠశాలలో చదువుకొని గత 30 సంవత్సరాలుగా అన్ని రంగాలలో ముందు ఉండడానికి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తయారు చేయడం చాలా గొప్పనైనదని ఆమె కొనియాడారు ప్రభుత్వ పాఠశాల తో పాటు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు చదువుకొని అన్ని రంగాలలో ముందుకెళ్లాలని ఆమె అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణ తోటి పట్టుదలతో చదువుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటాచారి కరస్పాండెంట్ నరేందర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు విద్యార్థుల నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు.

### ధర్మనగర్ ప్రజల కష్టాలు గ్రామ, మండల అధికారులకు పట్టదా

## - కాంగ్రెస్ ప్రభుత్వం అయినా మా కష్టాలు తీర్చాలి



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఏప్రిల్ 05 )కమలాపూర్ మండల పరిధిలోని పంగిడిపల్లి గ్రామం ధర్మ నగర్ ప్రజల గోస పట్టించుకునే నాధుడే లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగడానికి నీళ్లు లేక నెల రోజులు అవుతున్నా కూడా అటువైపు చూసిన అధికారి గాని ప్రజాప్రతినిధులు గాని లేరని త్రాగడానికి నీళ్లను వాగుల్లో నుండి బాగుల దగ్గర నుండి కిలోమీటర్ దూరం వెళ్లి తీసుకొచ్చుకునే పరిస్థితి వచ్చిందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ప్రజాప్రతినిధులను మా గ్రామ సమస్య పట్టించుకోండని అడిగితే మీరు మాకు బానిసలు లాగా ఉండాలి తప్ప మాకు వీలైతే నే మీ గ్రామాన్ని పట్టించుకుంటామని లేకపోతే మీరు అలాగే ఉండాలని చాలా హీనంగా మాట్లాడుతున్నారని ధర్మ నగర్ ప్రజలు అంటున్నారు. ధర్మ నగర్ లోని వాటర్ ట్యాంక్ నుండి పంగిడిపల్లి గ్రామానికి నీళ్లు వెళుతున్నాయి గానీ ఇక్కడే ఉన్న ధర్మానగర్ కి కనీసం ఒక పది నిమిషాలు కూడా నీళ్లు ఇవ్వడం లేదని చిన్నచిన్న పిల్లలు నీళ్లు లేక అల్లాడిపోతున్నారని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శికి కారో బార్ కి పంపు డ్రైవర్ కి చెప్పినా కూడా మీకు నీళ్లు ఇవ్వం ఏం చేసుకుంటారో చేసుకో అని బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. మండల అధికారులు ధర్మ నగర్ ప్రజలకి త్రాగడానికి నీళ్లు అందించే విధంగా తక్షణమే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ధర్మనగర్ ప్రజలు మండల అధికారులను వేడుకుంటున్నారు. అలాగే ప్రజాపాలనలో ప్రజల కష్టాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని మా ధర్మ నగర్ కి శాశ్వత పరిష్కారం చూపించాలని ధర్మానగర్ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 5)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోబాబూ జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి తను చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, నారాయణరెడ్డి, పోడేటి బిక్షపతి, మౌటం కుమార్ స్వామి, ఇనగల బిక్షపతి, యాట రమేష్, వాసాల శ్రీనివాస్, పాకరాజు, యుగేందర్, రాజు, కనక రత్నం, మురళి, రాజేష్, జక్కుల రాజు, కృష్ణ పరుశురాం,యూత్ కాంగ్రెస్ నాయకులు దూడ శ్రీకాంత్, పాక అనిల్, మనీష్ గౌడ్, రమేష్, మాట్ల రాజేష్, దినేష్ మార్కెట్ డైరెక్టర్ శ్రీధర్ గౌడ్, మహిళా నాయకురాలు సునీత తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## కళ్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని.....



పాలకుర్తి ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లాపాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో 40మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మార్వో,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి,పాలకుర్తి ఏఎంసి చైర్మెన్ మంజుల నాయక్,రెవెన్యూ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భళా..'అమూల్య'సూక్ష్మ కళ. రావి ఆకుపై'రాముని'చిత్రం..






(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 5: శ్రీరామనవమి పురస్కరించుకుని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన 9వ, తరగతి బాలిక కె.అమూల్య రావి ఆకుపై రామలక్ష్మణుల చిత్రాలు,చాక్ పీస్ ను జై శ్రీరామ్ఇంగ్లీష్ అక్షరాలుగా మలిచి దైవభక్తిని ప్రదర్శించింది. అమూల్య సూక్ష్మ కళను ప్రిన్సిపాల్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందం శనివారం అభినందించారు.

## జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు

నర్సంపేట ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బాబుజగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్‌రామ్ సమానత్వం కోసం చివరికంటా పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు. ప్రజలమధ్య, ప్రజల కొరకు సేవ చేసిన ఆయన "1986 జూలై 6'న ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు. ఇప్పుడు ఆయన లేకపోవచ్చు కానీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు సజీవంగానే ఉన్నాయి. జాతీయవాదిగా, అవిశ్రాంత కృషిసల్పిన దేశ నాయకునిగా మన గుండెల్లో పదిలంగా ఉన్నారన్నది సత్యం. 78 యేళ్ళ ఆయన జీవితంలో 52 ఏళ్ళ రాజకీయ జీవితం ఎంతో విశిష్టమైంది, విలువైంది నేటి తరాలు కు ఆదర్శవంతమైనది అని ఇమ్మడి బాబు కొనియాడారు.



## చారిత్రక శివాలయాన్ని సంరక్షించాలి. జెఎస్పీ యూత్ స్టేట్ ప్రెసిడెంట్ అనిల్



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 5: మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన కాకతీయుల కాలంనాటి 11వ,శతాబ్దానికి చెందిన చారిత్రక శివాలయం శిథిలావస్థ లో ఉందని దీనిని సంరక్షించాలని సోషల్ జస్టిస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వరిపల్లి అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని,పురాణవస్తు శాఖను కోరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆలయం ముందు ఖాళీగా ఉన్న స్థలంలో సీసీ రోడ్డు నిర్మించారని, నిర్లక్ష్యం వహిస్తే ఆక్రమణలకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రను సంస్కృతిని వారసత్వ సంపదను భావితరాలకు అందించడం కోసం ఆలయాన్ని పరిరక్షించాలని కోరారు. ఇందుకోసం గ్రామస్తులందరూ కృషి చేయాలన్నారు.

## నెల్లికుదురు లో'జగ్జీవన్ రామ్'జయంతి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 5: స్వర్గీయ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో శనివారం తహ సిల్దార్ కోని చింతల్ రాజు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. విశ్రాంతి భవనంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో జెల్ల వెంకటేష్,పెరుమాండ్లగుట్టయ్య గౌడ్,వరిపెల్లి ఉప్పలయ్య, ఇసం పెల్లి సైదులు దాసరి ప్రకాష్,ఆదిరెడ్డి,కడారి ఐలయ్య,మద్ది రాజేష్, తూళ్ళ వివేక్, గడ్డ మీది వేణు, హెచ్ రవి జిలకర యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాటిమీది ఆలయంలోసీతారాముల కళ్యాణం



పాలకుర్తి,ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ పాటిమీది ఆంజనేయ స్వామి దేవాలయంలో నేడు శ్రీ రామ నవమి సందర్భంగా సీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ జరుగును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని ఆలయ పూజారి తెలియజేశారు.

## ఇందిరమ్మ లిస్ట్..ఇండ్ల ను అధికారులు పరిశీలన

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఏప్రిల్ 5: ఇందిరమ్మ ఇండ్లు అర్హత జాబితాలోని ఇళ్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులు ఇనుగుర్తి చిన్ననాగారం గ్రామాలలో శనివారం ఇల్లిల్లు తిరుగుతూ పరిశీలించారు. చిన్ననాగారంలో తహసిల్దార్ దామోదర్,ఎంపీడీవో హరిప్రసాద్,పంచాయతీ కార్యదర్శి వేద రాజేశ్వర్ వెరిఫికేషన్ చేయగా, ఇనుగుర్తిలో ఉపతహసిల్దార్ శ్రీనాథ్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్ తో పాటు తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కొరకు సన్నబియ్యం

మంగపేట,ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదవాడికి కడుపు నింపలని ఆలోచనలతో సన్నబియ్యం అందిచాలని రేషన్ షాపులలో అందించే సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర మంత్రి దణసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మండలంలో బుచ్చంపేట గ్రామ పంచాయతీలో రేషన్ దుకాణంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించి సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ s కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాటూరి నాగయ్య గ్రామ కార్యదర్శి రాచకొండ సోమయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు మాజీ ఆత్మ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు గడ్డం శ్రీహరి పల్లె శోభన్ బాబు జంగం భానుచందర్ ఎడ్ల నరేష్ పన్నాల కొండల రెడ్డి గడ్డం పరమేష్ నక్క శ్రీనివాస్ సెల్స్ మెన్ జబ్బ కవిత మహిళలు పాల్గొన్నారు.



## జై బాపు-జై భీం-జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం మొగలిచెర్ల గ్రామంలో జై బాపు-జై భీం-జై సంవిధాన్ అనే నినాదంతో కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు.ఈ మేరకు కురావి మండలం మొగిలిచర్ల గ్రామంలో జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెడ్కర్,గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.అమిత్ షా గారు అంబెడ్కర్ గారిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు.కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు.అధికారం వచ్చిందని ఇంట్లో ఎవరు ఉండకుండా ప్రజల్లో ఉండాలన్నారు.ఎవరో చిల్లర గాళ్ళు చేయని తప్పులను తప్పులుగా చూపిస్తూ వారి పింక్ మీడియా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు దానిని మన నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని నిజమేంటో తెలుపలన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి గారు ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని. మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.

## జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల భూమి పూజ



మంగపేట,ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రం కొమురం బీమ్ విగ్రహం ఎస్సి కమిటి హాల్ పక్కన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, పరికి శ్రీను, ఈస%శీ%పెల్లి సురేందర్ మాదిగల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మన్య సీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ వ్యవస్థాపకులు గొప్ప వీరయ్య ముఖ్యఅతిధిగా హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీరయ్య మాట్లాడుతు బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ భూమి పూజలో పాల్గొనడం సంతోషం అన్నారు. దళిత గిరిజన సంఘాల నాయకులు ప్రతి సంవత్సర%శీ% ఎస్సి మాదిగ ఎస్టీ సంఘాలు అందరు ఐక్యతతో ప్రతి విషయం లో కలసి మెలిసి ఉంటు కార్యక్రమాలు జరుపుకోవాలి మన కోసం పోరాడి ప్రాణాలను విడిచిన మహా నీయులకు జయంతులు వర్ధంతులు కలసి జరుపుకోవాలి 1908 ఏప్రిల్ 5 న జన్మించిన బాబు జాగ్జీవన్ రామ్ జన్మదినోత్సవాన్నీ జరుపుకుంటు షెడ్యూల్ కులాల వంటి అణగారిన ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు బాబు జాగ్జీవన్ రామ్ బీహార్లో అంటరాని వారిగా పరిగణించబడిన కులంలో జన్మించాడు 1936నుండి పార్లమెంటరియన్ అయ్యాడు 1986వరకు సేవాలాందించారు ఇది 50 సంవత్సరాల నిరంతర పార్లమెంటరీ సేవ యొక్క రికార్డ్ జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యులు అయన బారతరాజ్యాంగ లో సభ్యులుగా పనిచేశారు అతి చిన్న వయస్సులో కూడా మంత్రికూడా ఆయన 1970నుండి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు తరువాత 1977 నుండి 1979 వరకు మొట్ట మొదటి ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లో చేరారు అక్కడ అయన నలభై సంవత్సరాలకు పైగా అనేక మంత్రిత్వ శాఖలలో హృదయపూర్వకంగా పనిచేశారు ఈ లాంటి మహనీయుల విగ్రహాల పెట్టుకొనుట కోసం శనివారం డాక్టర్ జగ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల భూమి పూజ భూమి నిర్వహించటం జరిగిం ది. పూజ చేయుటకు వచ్చిన మండల అన్ని రాజకీయ పార్టీ నాయకులు జిల్లా మండల కుల సంఘాల నాయకులు సిద్ధంశెటి కుడుముల లక్ష్మనారాయణ, సిపిఎం ప్రసాద్, పూనెం రాములు, టీవీ హిదయాతుళ్ళ తాటి నాగరాజు,చదా మల్లయ్య సైయాద్ హుసేన్, రావుల జానకిరామ్ చల్లగురుగుల తిరుపతి పూసల నర్సింహారావు మంచాల నాగేంద్రబాబు ఏంపెల్లి మల్లేష్ కర్రీ శ్రీను కర్రీ రామ్మోహన్ మురుకుంట్ల నరేందర్ దాగం శ్యాం లంజపెల్లి సారయ్య గాజర్ల రాజు యాసం హరిష్ గుడివాడ శ్రీహరి నిమ్మగడ్డ ప్రవీణ్ కొండగోర్ల ఉపేందర్ లంజపెల్లి ఆదినారాయణ ఎల్బీ ముత్యాలు ఉగ్గుమల్ల మల్ల గణేష్ దాసరి బుజ్జి బేత నరసింహారావు నైనారపు కేశవులు నిడదవోలు శ్రీను బుల్లికుంట సాంబయ్య పాల్గొన్నారు.


## ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ.. దేశంలోనే ఆదర్శనీయ పథకం..: ఎమ్మెల్యే గండ్ర



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,5 (తెలంగాణ పత్రిక): ధనికులతో పాటు నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే మంచి ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని భూపాలపల్లి సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వ వార్డులైన పుల్లూరురామయ్యపల్లి లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దొడ్డు బియ్యం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడంతో పాటు పేదలకు సన్న బియ్యం అందించాలనే కృతనిశ్చయంతో ప్రజా ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోని ఆదర్శ పథకం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పారదర్శక పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు వచ్చినప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈనెల 26వ తేదీన భూపాలపల్లిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఈ జాబ్ మేళా కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామప్ప ను సందర్శించిన మిస్ వరల్డ్ బృందం





ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నది ఆ సందర్భంగా పర్యాటకశాఖ

అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి ఐపీఎస్ మరియు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మరియు పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా పర్యాటక శాఖ అధికారి కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు గమరియు జిల్లా అధికారులు తో ఈరోజు మిస్ వరల్డ్ బృందం విజిట్ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలి వచ్చిన వారికి ఏ విధంగా మన రామప్ప కాకతీయుల ప్రగతిని వాళ్ళకి ఏ విధంగా చూపెట్టాలి మరియు సరస్సులో బోటింగ్ కాటేజ్ విజిట్ చేయడం టెంపుల్లో కల్చరల్ ప్రోగ్రామ్ వీటన్నిటికీ సంబంధించి ఏ విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పర్యవేక్షించారు కలెక్టర్ మరియు పర్యాటకశాఖ ఎండి జిల్లా అధికారులకు ఎవరే పనులు చేయాలో వారందరికీ సూచనలు ఇచ్చారు దీని తర్వాత మళ్లీ హైదరాబాదులో స్మిత సబర్వాల్ మేడం దగ్గర మీటింగ్ తీసుకొని ఫైనలైజ్ చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు పురావస్తు శాఖ అధికారులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంసుందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ నాయకులు



నర్సంపేట ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి మామ గారైన శ్రీ"శే మల్లాడి శ్యాంసుందర్ రెడ్డి ఆర్ టి డి హెచ్ఎం 5వ రోజు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, ఆర్ఎస్ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి ,తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి , తాజా మాజీ కౌన్సిలర్స్ రుద్ర ఓం ప్రకాష్,దేవోజు తిరుమల సదానందం,నాగిశెట్టి పద్మ ప్రసాద్,రమసాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి,గందె రజిత చంద్రమౌళి,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ వాసం సాంబయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంద ప్రసాద్,చుక్క అనిల్,4వ వార్డు అధ్యక్షులు సంపంగి సాలయ్య,ఆకుతోట మురళి తదితలు పాల్గొన్నారు..

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యములో జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు



మంగపేట,ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక)భారత స్వాతంత్ర సమరయోధుడు రాజకీయ ధిగ్గజం మాజీ భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో యూత్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు ఆయన జీవితం ఎందరికో ఆదర్శం అని కొనియాడారు ఈ కార్యక్రమములోమండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్,గౌరవ అధ్యక్షులు భాను చందర్,ప్రాదాన కార్యదర్శి ఆదినారాయణ,మూగల చంటి ఎడ్ల నరేష్,బిల్లాటి నరేష్,కబ్బాక లక్ష్మణ్,గద్దల సాయి,మద్దెల ప్రవీణ్,మల్యాల నరేష్,ప్రశాంత్,కుమార్,బందు రాము,చిప్ప నరేష్,లాలెందర్, రమేష్,మహేష్,శేషు,నైనరపు రాజు,,రాము,రాజు చంద్రం,నరేష్,గద్దల మురలి,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుక కు హాజరై కర్రీ నాగేంద్రబాబు.



మంగపేట,ఏప్రిల్,05 (తెలంగాణ పత్రిక)ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి యువనాయకుడు కుంజా సూర్య జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ సూచనల మేరకు, మంగపేట మండల రాజుపేట గ్రామానికి చెందిన మండల జూనియర్ అసిస్టెంట్ కర్రీ నాగార్జున కుమార్తెల మొదటి పుట్టినరోజు వేడుక కు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మండల యువజన కాంగ్రెస్ నాయకులు... ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు....

## జగజ్జీవన్ కు కాంగ్రెస్ నివాళులు!

వేంసూరు, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జగజ్జీవన్117 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా విగ్రహానికి కాసర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన వ్యక్తి అని,స్వతంత్ర్య సమర యోధుడు బాబు బాటలో పయనించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు కాసర పిలుపునిచ్చారు.అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో: జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు,అట్లూరి సత్యనారాయణరెడ్డి,కోటమర్తి సురేష్,వేల్పుల బుచ్చాలు,ప్రేమలత,రావుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

## ఎస్టీ కమిషన్‌హుస్సేన్ నాయక్

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజనులు అందరికీ తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. సమావేశంలో హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపించేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని అన్నారు.

ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# రామవరం కార్మిక వాడలలో మంచినీటి ఎద్దడికి చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం (అర్బన్): రామవరం కార్మికవాడలో గత వారం రోజుల నుండి సింగరేణి మంచినీళు రాక కార్మిక వాడల్లో మంచినీటి ఎద్దడి నెలకొందని తక్షణమే మంచినీటి ఎద్దడికి సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకొని ,రామవరం ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, జిల్లా నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు సింగరేణి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం రామవరం సివిల్ డిపార్ట్మెంట్లో సూపర్వైజర్ షరీఫ్ కి ఆ ప్రాంత ప్రజలతో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవాడలోని సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికుల కుటుంబాలు, ఇతర కుటుంబాలు గత వారం రోజుల నుండి సకాలంలో మంచినీళ్లు అందగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చర్యలు చేపట్టి రోజు రెండు పూటలా మంచినీళ్లు అందించాలని ఆయన కోరారు. మోటార్లు రిపేర్ అయినా సందర్భంలో యాజమాన్యం స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి పరిస్థితి రాదని, తక్షణమే స్టాండ్ బై మోటార్లను ఏర్పాటు చేసుకొని మంచినీటి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపాలని ఆయన కోరారు. అలాగే త్రీ ఇంక్లైన్ ప్రాంతానికి సంబంధం లేకుండా రామవరం ప్రాంతానికి గతంలో మాదిరిగా మంచినీళ్లు అందిస్తే అందరికీ సరిపోను నీళ్లు అందుతాయని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై స్పందించిన సూపర్వైజర్ మాట్లాడుతూ



యుద్ధ ప్రాతిపదికన మంచినీళ్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని సుమారు రేపు లేదా ఎల్లుండి సకాలంలో మంచినీళ్లు అందుతాయని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో ఉన్నదాసు గడ్డ టు శాఖ కార్యదర్శి సూరి మేని జనార్ధన్, బయన ఈశ్వరయ్య ,పదవ వార్డు శాఖ సభ్యులు కుమార్ ,దివాకర్, ఉప్పతల శ్రీను, గంగరాజు ,శంకర్, మహిళా నాయకురాలు ముద్దం మార్తమ్మ, బెల్లం బేబీ, ఏకాంత, బత్తుల పద్మ, కాపు అంజమ్మ ,విజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ సమస్యల కోసం పోరాడిన

# యోధుడు కామ్రేడ్ చంద్రారెడ్డి

## సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సారాంపల్లి మల్లారెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) తిమ్మంపేట గ్రామంలో కామ్రేడ్ గంగాడి చంద్రా రెడ్డి సంస్మరణ సభ తిమ్మంపేట సిపిఎం గ్రామ కార్యదర్శి అక్కపల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కామ్రేడ్ శారంపల్లి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ..తిమ్మంపేట గ్రామంలో సిపిఎం నిర్మాణ కోసం ఎంతో కృషి చేయటం జరిగిందని రెండుసార్లు గ్రామ సర్పంచిగా విధులను నిర్వహిస్తూ అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు అతని మరణాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణం కోసం పనిచేయాలని అలాంటప్పుడే ఆయనకు నిజమైనటువంటి నివాళులు పిలుపునిచ్చారు... తిమ్మంపేట గ్రామంలో అనేక కూలి పోరాటాలు, రైతాంగ సమస్యలపై గ్రామంలో అనేకమంది కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గ్రామంలో అనేకమంది కార్యకర్తలను ఆనాటి ప్రజా వ్యతిరేకులు అనేక మందిని హత్య చేశారని అయినా గ్రామంలో ఈనాటి వరకు ప్రజల్లో చైతన్యం ఉందని అన్నారు.దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను మొత్తం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన అన్నారు బిజెపి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొస్తూ మతాల పేరుతో కులాల పేరుతో దేశాన్ని విభజించి పాలిస్తుందని అన్నారు ఇలాంటి విధానానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంత ఉందని ఉన్నారు ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం




ఆర్గారంటీలను తుంగలో తొక్కి రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్మే పనిలో ఉందని అన్నారు ఇప్పటికైనా చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పార్టీ జిల్లా కమిటీ లు బోళ్ల సాంబయ్య, భూక్య సమ్మయ్య, ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమార్ స్వామి, నమిండ్ల స్వామి, హనుమకొండ శ్రీధర్, పరికి మధుకర్, యార ప్రశాంత్, నాయకులు పుచ్చకాయల భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి, నల్గొండ మొగిలి, చల్ల నరసింహారెడ్డి, రవి, రమేష్, పుస్తకాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేటీపీస్ 6వ దశ నిర్మాణ కార్మికులను 'ఆర్టీజన్' లుగా కేటీపీస్ సంస్థ వెంటనే విధులలోకి తీసుకోవాలి:బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. 11 రోజులుగా నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని ఈరోజు సందర్శించి, వారికి సంఘీభావం తెలిపి మద్దతు తెలిపిన బి ఆర్ ఎస్.పార్టీ. 6వ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న ఆందోళనలో బి ఆర్ ఎస్, పార్టీ పాల్గొంటుంది. కేటీపీస్ సంస్థతో వనమా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉంది.కేటీపీస్ కార్మికుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు ఆందోళనలు చేశాం.కేటీపీస్ 6వ దశ, 7వ దశ నిర్మాణానికి వనమా కృషి మరువలేనిది.2012-2013 లో కేటీపీస్,నిర్మాణ కార్మికుల కోసం 4 రోజులు కేటీపీస్ 6వ దశ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేశా- వనమా రాఘవ. ఆనాడు నా నిరాహార దీక్షకు కేటీపీస్ లోని యూనియన్స్ కు అతీతంగా నాకు మద్దతు ఇవ్వడం కేటీపీస్ చరిత్రలోనే ఒక కీలక సంఘటన.ఆనాడు నాకు మద్దతుగా కేటీపీస్ బంద్ విషయంలో అన్ని యూనియన్స్ నాకు మద్దతు ఇవ్వడం నేను ఎన్నటికీ మరువను.కేటీపీస్ కార్మికుల కోసం ఆనాడు కానీ ఈనాడు కానీ వెనుకడుగు



వేసేది లేదు.ఈరోజు హైదరాబాద్ లో కెసిఆర్.ను వనమా. కలుస్తున్నారు. కేటీపీస్ నిర్మాణ కార్మికుల సమస్యను ఆయనకు వివరిస్తానని తెలిపారు..

# తల్లాడలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

తల్లాడ, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక): బాబూ జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు తల్లాడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు. బాబు జగ్జీవన్ రావ్ తొలి దళిత ప్రధాని ఆయన దేశానికి ప్రజలకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని ఆయన మార్గం ఎప్పటికీ మంచి జాతీయ నాయకుడిగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, జీవితంలో ఎనలేని సేవలు అందించారని ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు గొప్ప సమరయోధుడని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



దగ్గుల రఘుపతి రెడ్డి , సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీను, బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, కాపా మహేష్ , కేతేపల్లి భాస్కరరావు ,గుజ్జర్లపూడి చింటూ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 04 (తెలంగాణ పత్రిక) నడికూడ మండలం ధర్మారం గ్రామంలో శనివారం రోజు నడి కూడా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ నియోజకవర్గ కోఆర్డినేటర్ కూచన రవళి పాల్గొన్నారు.ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు. ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి, ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీ తో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి%d%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయాలను



కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు.దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా,మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు

## బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన. తెలంగాణ పత్రిక ఆర్సి రిపోర్టర్. కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్. కొప్పుల రమేష్ మహారాజ్.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. కలెక్టరేట్లో. జయంతిని ఘనంగా నిర్వహించిన. దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో. ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో. దళిత నాయకుడు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు. దళిత రిపోర్టర్. కొప్పుల రమేష్ మహారాజు మాట్లాడుతూ. బాబు జగజీవన్ రావు అడుగుజాడల్లో నడవాలని. ఆయన ఆశయ సాధనలో భాగంగా ముందుకు నడవాలని. బాబు జగన్ జీవన్ రావ్ స్ఫూర్తితో. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు. అగ్రవర్ణాలకు బానిసలు కాకుండా. రాజ్యాంగ స్ఫూర్తితో. ముందుకు నడవాలని. ఆయన పిలుపునిచ్చారు. ముందుగా ఆయన. బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా సన్మానించినా రు. దళితులంతా ఏకతాటిపై ఉండాలని. ఏ దళిత సోదరులకు ఏ ఆపద వచ్చినాక ముందు నడవాలని. ఆయన సూచనలు ఇచ్చారు. ఒకరి స్వార్థ గురించి పని చేయకుండా. జాతిని ముందుండి నడిపించాలని. ఈ ఆయన ఈ సభ ముఖంగా కొనియాడారు.

# చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 118వ డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం: రైల్వే స్టేషన్, చర్మకారుల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చదలవాడ సూరి అధ్యక్షతన జరిగిన మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని చర్మకారులతో కలిసి ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి కలవల చంద్రశేఖర్, సింగరేణి లైజన్ ఆఫీసర్ కొత్తగూడెం, ముఖ్యఅధితిగా హాజరై. ప్రసంగించారు. డా.బాబు జగ్జీవన్ రామ్. సుధీర్ఘకాలం రాజకీయం జీవితం గడిపి, తను కొవ్వొత్తిలాగ కరిగిపోతు దళితుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయులు అని కొనియాడినారు.డా.బి.ఆర్.అంబేద్కర్ గారు రాసిన భారత రాజ్యాంగాన్ని పూర్తిగా పార్లమెంట్ లో అమలు జరిగే విధంగా కృషి చేసిన వ్యక్తి అని చెప్పినారు. కార్మిక చట్టాలను,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,హరిత విప్లవం,రైల్వేలో దళితులకు అవకాశాలు,రక్షణ శాఖలో అనేక సవరణలు,దేశ ఉప ప్రధానికి వన్నె తెచ్చిన వ్యక్తిగా భారతదేశ చరిత్ర లో సువర్ణ అధ్యాయాన్ని లిఖించినారని తెలిపినారు.ఈ కార్యక్రమం లో డా.జీ.యస్.ఆర్.ట్రస్ట్ కో ఆర్డినేటర్,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ,జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మోదుగు జోగారావు,ఏజన్సీదళిత హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్,ఆటో యూనియన్ నాయకులు కనకం సూరి,నరాల రాజేష్, దూడపాక శివ ప్రసాద్,పెద్దపుడి రాము,పెట్టల సతీష్,పెద్దపడి నాగేంద్ర బాబు,ఇనపనూరి బాబు,ఆముదాల ప్రసాద్,గడ్డపార్ల శ్రీను,జైదా వెంకన్న,అంబాల శ్రీను,బోట్ల శ్రీను,కుంపటి నాగరాజు,బండిపెల్లి కిరణ్,కండె మహేష్ తదితరులు పాలుగోన్నారు.



## కోయ జాతి కుటుంబంతో కలిసి

# భోజనం చేసిన ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి, ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక)మండలపరిధిలోని సత్యం పేట గ్రామంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోయ జాతి కుటుంబాలతో కలిసి రేషన్ సన్న బియ్యం తో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా మట్టా దంపతులు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన రేషన్ సన్న బియ్యం పథకం అమలు జరుగుతున్న నేపథ్యంలో సత్యం పేట గ్రామంలో కోయ జాతి కుటుంబాలను స్వయంగా కలుసుకొని వారికి రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం గురించి తెలుసుకొని సత్యం పేట గ్రామానికి చెందిన బండారి వెంకటేష్ సుజాత నివాసంలో రేషన్ సన్న బియ్యంతో చేసిన వంటలను కోయ జాతి వారి కుటుంబాలతో కలిసి భోజనం చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ అనంతరం సత్యం పేట గ్రామస్తులు మాట్లాడుతూ పేద ప్రజలకు దేశంలో సన్న బియ్యం అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు బట్టి. పొంగులేటి. తుమ్మల. ఉత్తంకుమార్ రెడ్డి. కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్యం పేట గ్రామంలో రేషన్ సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని కోయ జాతి



కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు భోజనం తినడం క ఇదొక మధురానుభూతి సంఘటన అని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట దంపతులకు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు అందుతాయి అని త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మాణం చేసుకుందాం అని ప్రజలకు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.

## హనుమా తండాలో

# ఉచిత సన్న బియ్యం పంపిణీ

కల్లూరు, ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని హనుమా తండా గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నిశనివారం ఎఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ ప్రారంభించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది అని తెలిపారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వారు అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలుకావడానికి ప్రజలు భాగస్వామ్యం



కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం యూత్ వైస్ ప్రెసిడెంట్ వంశీ నందా నాయక్ ,మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, హతిరాం నాయక్, పసుపులేటి శ్రీనివాసరావు, కంభంపాటి పుల్లాచారి,మాజీ వైస్ సర్పంచ్ సూర నాయక్, లాల్ సింగ్ నాయక్, పాస్టర్ భాస్కర్, హరిసింగ్, బన్నీ, భూపతి, రాజారాం, బద్రి భాయి, మహిళలు, మండలం కాంగ్రెస్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

## ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం..

### - ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్ - ఘనంగా 118 వ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక,వేములపల్లి ఏప్రిల్ 5:బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని,ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అని వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు మేరుగు అనిల్ కుమార్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుకలను ఆమనగల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రావు ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో చాంద్వా ప్రాంతంలో జన్మించిన ఆయన చిన్నప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఉన్నతమైన విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి 40 సంవత్సరాలు పైగా కీలకమైన పదవులు చేపట్టి ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు. బడుగు బలహీన వర్గాల నేత దేశ మాజీ ఉప ప్రధానిగా సేవలందించి అన్ని వర్గాల మన్ననలు పొందినమహోన్నతుడని కొనియాడారు. రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంకోసం జీవి తాంతం పోరాడిన మహా వ్యక్తి అని అన్నారు. స్వాతంత్రం కోసంకృషిచేసి సంఘ సంస్కర్తగా సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంపట్ల అశోక్(టీచర్),మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం,మాజీ వార్డ్ నెంబర్లు మెరుగు జానీ పటేల్ ఎంకన్న,ఎర్కచర్ల ప్రేమ్ సాగర్, పటేల్ ముత్తయ్య,లొండ రాములు, అబ్రహం,వెంకటయ్య, కొత్తపల్లివెంకన్న అవిరెండ్ల సతీష్,మామిడి నరేష్, ఎర్కచర్ల కర్ణాకర్,శాలెం రాజు,సైదులు,కనుకు సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమానికి ఎన్నారై స్టూడెంట్ ఇల్ల నవీన్ రూ. 30 వేల ఆర్థిక వితరణ

## నవీన్ దైవభక్తిని అభినందించిన గ్రామ పెద్దలు

పినపాక,ఏప్రిల్ 5(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, గోపాలరావుపేట గ్రామానికి చెందిన ప్రవాస భారతీయ విద్యార్థి ఇల్ల.నవీన్ శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని నిర్వహించే మహాఅన్న ప్రసాద కార్యక్రమానికి ముప్పై వేల రూపాయల ఆర్థిక వితరణ అందజేశారు .ఈ సందర్భంగా నవీన్ దైవ భక్తిని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ మొత్తాన్ని గోపాలరావు పేట శ్రీ సీతారాముల ఆలయ కమిటీకి ఇల్ల నవీన్ మేనమామ కన్నె రమేష్ శనివారం గోపాలరావుపేటలోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో కమిటీకి అందజేశారు. దేవుడి కార్యక్రమానికి సహకరించిన భారతీయ విద్యార్థి నవీన్ కు, నవీన్ కుటుంబానికి శ్రీ సీతారామచంద్ర వారి ఆశీర్వాదం





మెండుగా ఉండాలని ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుటుంబ సభ్యులు, సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమరయోధునికి మండల పరిషత్ నివాళులు!



వేంసూరు, ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక) వేంసూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో భారతదేశస్వాతంత్ర సమరయోధుడు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ కు 117వ జయంతి సందర్భంగా శనివారం ఇన్చార్జ్ ఎంపీడీఓ పరిమి రాజారామ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగాబాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి సెల్యూట్ లు చేశారు. అనంతరం రాజారామ్ బాబు చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో : ఎల్ డి సి శ్రీనివాస్,రామన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్. షేక్ నాగుల్ మీరా,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణంకోసం పరితపించిన బాబూ జగ్జీవన్ రామ్: సీపీఐ



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ: స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని బి సి ఎం. రోడ్ నందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, బీవీ సత్యనారాయణ, రామకృష్ణ, కృష్ణలి తదితరులు హాజరై పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు దండోర శ్రీను, కొత్తపల్లి సోమయ్య, కాల్వ భాస్కర్, అబ్బురామ్, కాల్వ ప్రకాష్, కత్తి శ్రీను, బోగిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

సత్తుపల్లి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ దగ్గర గల జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ

## బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా అందులో పాత్ర కేంద్రాన్నిదే ఎక్కువగా ఉందని అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రానివిగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాప్ను సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్టు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ పథకం



కోసం కేంద్ర 10 వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 10 వేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలో చెప్పడం సిగ్గుచేటని మాలోత్ గాంధీ నాయక్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఇస్తానన్న 2500, వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, రైతు బంధు రైతు రుణమాఫీ ఇప్పటికి ప్రజలకు చేరలేదని అన్నారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. రావుల రాము కవిత రమాదేవి. కళ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల, రాగమయి లను కలిసిన టిజిటిఎస్ చైర్మన్



సత్తుపల్లి, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గంలో శుక్రవారం సాయంత్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లను టిజిటిఎస్ చైర్మన్ అండ్ టిపిసిసి రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ తో పాటు టి పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

సత్తుపల్లి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



విజయ్ కుమార్ లు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ రామ నవమి పర్వదినాన్ని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకువెళుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆ సీత రామచంద్ర స్వామి వారి దీవెనలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా కొత్తగూడెం కలెక్టరేట్లో డాక్టర్, బాబు జగజీవన్ రామ్ జయంతి, మానవత్వ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టర్ కార్యాలయం లో. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ-జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీల నాయకులు సైమన్, మారుపాక రమేష్ కు అభినందనలు తెలియజేశారు, అనంతరం భారతదేశంలోని 90% దళితుల (బీసీ ఎస్సీ ఎస్టీ, మహిళ సమాజం) జీవితాలకు దశ దిశ నిర్దేశం చేసి జీవితంలో వెలుగులు నింపిన సూర్యుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అయితే, బౌద్ధ నేల బీహార్ గడ్డపై ఉదయించిన చంద్రుడే స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రామ్ అని ఆనాటి రాజకీయాలను ఆ విధంగా అర్థం చేసుకోవాలన్నారు. బాబూజీగా ప్రసిద్ధి చెందిన జాతీయ నాయకుడు, 1936-1986 మధ్య 50 సంవత్సరాల పాటు నిరంతరాయంగా పార్లమెంటు సభ్యుడిగా, 30 సం, కేంద్ర మంత్రిగా పదవులు చేపట్టి ప్రపంచ రికార్డు సాధించారు. అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట, అణగారిన వర్గాలకు పాలకవర్గాల మెడలు వంచి సేవలు అందించిన, రాజకీయ పార్టీని స్థాపించి కాంగ్రెస్ జనతా పార్టీలకు ముచ్చెమటలు పట్టించిన రాజకీయ నాయకుడు, రిజర్వేషన్, దళిత హక్కులు అమలు పరచడంలో సమర్థ పరిపాలనా దక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త అన్నారు. 1971 భారత-పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా విశేష కృషి చేశారు. చిన్నతనం నుంచే బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాల్లో ఉత్సాహంగా పాల్గొనే వారు అని. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల భారతీయ "రవిదాస్" మహాసభలకు పునాది వేశారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయిన రికార్డ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో కూతులమవుతున్న సందర్భంలో "హరిత విప్లవం" విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. తరువాత జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు.



కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. డా, బి.ఆర్.అంబేద్కర్ తో గాంధీయవాదిగా జగ్జీవన్ రామ్ కు మధ్య అనేక భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, జీవిత చివరి దశలో అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం, ఆచరణీయం అనీ, ప్రజా గాయకుడు గద్దర్ (గుమ్మడి విట్టల్ రావు) లాగా అంబేద్కర్ రాజ్యాంగ మార్గాన్ని చూపినట్లు, దళిత సమాజానికి చూపిన మార్గదాత. కాబట్టి దళిత సమాజంలోని యువత, విద్యావంతులు రాజకీయాలు చేసి బాదిత వర్గాలకు సమర్థవంతమైన నాయకులుగా, మన కష్టాలకు కన్నీళ్లకు చట్టసభలలో పరిష్కారం ఉందని అర్థం చేసుకొని ఆ దిశగా అడుగులు వేసి దళిత జాతికి బాసటగా నిలవాలని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక సంఘాల జిల్లా నాయకులు కురుమిళ్ళ శంకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. తెలంగాణ పత్రిక ఆర్ సి.రిపోర్టర్. కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్. కొప్పుల రమేష్ మహారాజ్. మంద సాంబయ్య, సనప కోటేష్ దొర ఇతర ప్రజాస్వామ్య వాదులు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల శ్రీ రామ నవమి శుభాకాంక్షలు



సత్తుపల్లి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామంలో నేడు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజలు అందరికి ముందుగా శ్రీ రామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిష్టారం గ్రామం లో శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో కలిసి కోదండ రామాలయం గుడిలో పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు...

## ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు వేడుకలు అనాధ శరణాలయాల్లో జరుపుకోవాలి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం యువకుడు ముత్యాల వెంకటేష్,శనివారం తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని,లక్ష్మీదేవిపల్లిలో గల అనాధ శరణాలయంలో అన్నదానం,చేశారు. ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాలలి మాట్లాడుతూ పుట్టిన రోజు ఇలా నలుగురితో కలిసి జరుపుకుంటేనే నిజమైన సంతోషమని అన్నారు. కల్లా కపటం లేని ఆనాధలు మధ్య జరుపుకోవటం ద్వారా వారి సంతోషానికి కారకులై, దేవుని ఆశీస్సులు పొందుతామని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో,అనాధ శరణాలయం నిర్వాహకులు ప్రవీణ్, ముత్యాల వెంకటేష్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, కాపా శ్రీను, ఉ ఒడేటి శాంతివర్ధన్, పాండురంగాపురం గ్రామస్థులు బానోత్ శ్రీకాంత్, జక్కుల సురేష్, వంగల రాకేష్, బానోత్ శ్యామ్, నంది వీరభద్రం, ఇట్టేబోయిన రాజశేఖర్, తదితరులుహాపాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# స్నేహితుడికి ఆర్థిక సహాయం...



రాయికల్ ఏప్రిల్ 5 (తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన 2002-03 సంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులు అదే గ్రామానికి చెందిన తోటి స్నేహితుడైన రామస్వామీ తల్లి అనారోగ్యం వళ్ల మరణించడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిసిన సోమ రమేష్ రెడ్డి, తీగల జగదీశ్వర్ రెడ్డి, ఎల్లాల చంద్రశేఖర్ రెడ్డి, కటకం రంజిత్ కుమార్ కలిసి తోటి స్నేహితుల వద్ద విరాళాలు జమచేసి 32 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఎలాంటి ఇబ్బందులు కలిగిన ఆదుకుంటామన్న భరోసాని ఇచ్చారు.వీరు మాట్లాడుతూ స్నేహితులనేవారు ఆటల్లో పాటల్లో సంతోషకరమైన విషయాలలోనే కాకుండా కష్టకాలంలో ఆ పరిస్థితి నుండి వారిని బయటకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు.

# భద్రాచలం సిఐ ని కలిసి రాజన్న చిత్రపటాన్ని,ప్రసాదాన్ని అందజేసిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉడతల రాము భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సిఐ రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడతలు రాము తోపాటు గాజులపాటి రాంబాబు తదితరులు కలవడం జరిగింది.

# శ్రీ సీతరాముల కళ్యాణానికి ముస్తాబైన రామాలయం



గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 )గంగాధర మండల గర్శకుర్తి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఇక్కడ కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తు నిత్యం భక్తులతో పూజలు చేస్తూ శ్రీ సీతారాముల కళ్యాణానికి ఆలయాన్ని హరే రామ హరే కృష్ణ భక్తులు పూల అలంకరణ తో అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు భక్తులు అధిక సంఖ్యలో సీతారాముల కల్యాణానికి వస్తారు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు కళ్యాణానికి వచ్చిన భక్తుల కోసం దాతలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు

# శ్రీ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి..



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5,స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,భారత మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని, బీజేపీ నాయకులు పవన్ కుమార్ ఆధ్వర్యంలోహఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ ఎంక్లేవ్ లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ కార్యక్రమంలోహఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ కౌన్సిలర్ రమణయ్య , మరియు సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్ , అశోక్ , రవి ముదిరాజు, పాలం శ్రీనివాస్ ,రాజు ముదిరాజ్ ,నరసింహ యాదవ్ , నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి మంత్రి కావాలని ప్రత్యేక పూజలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ మహిళా కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మహిళ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన,ఏబ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుసారి లావణ్య బాల శివుడుగౌడ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించాలని అధిష్టానాన్ని కోరారు.రాజకీయాల్లో అపార అనుభవం ఉంది,ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని,ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మొర నాగరాణి,భర్త జ్యోతి మొర పల్లవి,శ్రీలేఖ,పల్లవి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యూత్,ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



యాచారం ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):-యాచారం మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్,ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్ మాదిగ,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మస్కు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టిన ఈ మహెూన్నత నాయకుడు ఉన్నత స్థాయి పదవులను అధిరోహించి పేద అభివృద్ధిని కోరుకొని నిరంతరం పేదల అభివృద్ధిని ఆకాంక్షించారని అంబేద్కర్,బాబు జగ్జీవన్ రావు ల ఆదర్శం తోనే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎ బి సి డి వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటాన్ని చేసి రిజర్వేషన్ ఫలాలను అందించారని తెలిపారు.ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మూలి మహేష్ మాదిగ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను తప్పకుండా ఉద్యమ రూపంలోనే కొనసాగిస్తామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకుడు చింతల సాయిలు,అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు మస్కు యాదగిరి,మస్కు మహేందర్,ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు జోగు అంజయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి,మస్కు నవీన్,యాచారం గ్రామ శాఖ అధ్యక్షుడు మస్కు యాదగిరి,గోల్కొండ ప్రవీణ్,మస్కు ప్రవీణ్,తోట రాజు,కొత్త పవన్,జోగు రాజశేఖర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**


**-మంచాలలో ఘనంగా జయంతి వేడుకలు**



మంచాల ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):-స్వాతంత్ర సమరయోధుడు,సంఘ సంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని సమాజంలో అసమానతలు రూపుమాపడానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.శనివారం రోజున మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జీవితమంతా సమసమాజ స్థాపన కోసం కృషిచేసిన మానవతావాది బాబూజీ అని కొనియాడారు.సామాజిక వివక్ష,అసమానతలు లేని ప్రజాస్వామ్య సమాజ నిర్మాణం కోసం ఆయన కృషి చేశారన్నారు.భారత స్వరాజ్య ఉద్యమంలోనూ,స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జగ్జీవన్ రామ్ భారత దేశ నిర్మాణంలో స్ఫూర్తి వంతమైన సేవలు అందించారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సహకారం సంఘం చైర్మన్ వెదిరే హనుమంతురెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,సహకారసంఘం డైరెక్టర్లు జెనిగె వెంకటేష్,రమేష్ మాజీ సర్పంచ్ చీమల జంగయ్యయాదవ్,మాజీ ఎంపీటీసీలు ఎడమ నరేందర్ రెడ్డి,పల్లాటి జయానందం,కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికిషన్ రెడ్డి,గుడిమల్ల చంద్రయ్య,ఏర్పుల రాజు,లొంగారి మల్లేష్,మార సురేష్,కందకట్ల జైపాల్ రెడ్డి,బూరుగు ఐలేష్,రావుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,కసరమోని రాజేష్ యాదవ్,భరత్ రెడ్డి,మంతని శివ యాదవ్,స్వామి నాయక్,పాండాల శ్రీనివాస్,ఆర్ల శ్రీకాంత్,రావుల నాగరాజు,చీమల గణేష్ యాదవ్,గ్యార పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాఘవేంద్ర హెూటల్‌లో ఆనియన్ దోశలో బొద్దింక

**-కంగుతిన్న కస్టమర్ అధికారులకు ఫిర్యాదు**




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం రాఘవేంద్ర హెూటల్ లో ఆనియన్ దోశ ఆర్డర్ ఇచ్చిన వ్యక్తికి దోశతో పాటు బొద్దింకలను సైతం సర్వ్ చేశారు.ఈ ఘటన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీరాఘవేంద్ర హెూటల్ లో శనివారం జరిగింది.స్థానికంగా నివాసముండే హెడ్ కానిస్టేబుల్ హన్మంతు కుమార్ తన పిల్లలతో కలిసి టిఫిన్ చేయడానికి ఇబ్రహీంపట్నం డాగ్ బంగ్లా పక్కన ఉన్న శ్రీ రాఘవేంద్ర హెూటల్కి వెళ్లాడు.ఆనియన్ దోశ ఆర్డర్ చేసి తింటుండగా అందులో బొద్దింక కనిపించింది.షాక్కి గురైన హన్మంతు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.దీంతో వారు హెూటల్కి వెళ్లి పరిశీలించి నిర్వాహకులకు రూ.2,500 జరిమానా విధించారు.అపరిశుభ్రమైన భోజనాన్ని అందిస్తున్న రాఘవేంద్ర హెూటల్ను మూసి వేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గాజులరామారం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్





కుత్బుల్లాపూర్ ప్రతినిధి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి ఫంక్షన్ హాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆర్యవైశ్య సంఘానికి 200 గజల స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి చాలా కృషి చేశానని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అన్ని కులాలు, సంక్షేమ సంఘాల వలే ఆర్యవైశ్య సంఘానికి వారి సంక్షేమానికి కూడ దోహదపడతానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పవన్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి జగదీష్ గుప్త,వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ వంశీ గుప్త, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 118వ బాబు జగ్జీవన్ రామ్ జయంతి




నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 5:భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా నిజామబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో గల సమావేశ హాల్లో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రావు ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీహార్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల లో జన్మించి ఉన్నంత విద్య అభ్యసించి భారత స్వతంత్ర ఉద్యమం పాల్గొని మొట్టమొదటి భారత ప్రభుత్వంలో చిన్న వయసులోనే క్యాబినెట్ మంత్రిగా చేరి అనేక సంవత్సరాలు కొనసాగి దేశానికి సేవలు అందించాదాని కొనియాడారు అంటరాని వారీగా పరిగణించే సమాజానికి సమానత్వం సాధించినందుకు అనగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన శ్రమజీవిగా ఆయన చేసిన సేవలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు బంటు వసంత్ కిరణ్ కుమార్ గౌడ్ మాణిక్ రాజ్ ఆశా నారాయణ ఎర్రం విగ్నేష్ భూమేశ్వర్ మేదరిశేఖర్ ఎస్ అశోక్ గోపాల్ రెడ్డి రఘువీర్ చరణ్ నారాయణదాసు రవి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మగుట్టలో ఇరువర్గాల మధ్య ఘర్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-5 నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్టలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. 'జైబాపు.. జైభీం..జై సంవిధాన్'లో భాగంగా శనివారం ఉదయం కాంగ్రెస్ నాయకుడు పంచ రెడ్డి సూరి పాదయాత్ర నిర్వహించారు. అదే కాలనీలో బొబ్బిలి వేణు అనే వ్యక్తి ఇంటి ఎదుట ప్రచారం చేస్తుండగా అక్కడ ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. స్థానికులు గొడవను సద్దుమణిగేలా చేశారు. కానీ కొద్దిసేపటి తర్వాత పంచ రెడ్డి సూరి, బొబ్బిలి వేణు వర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న నాలుగో టౌన్ ఎస్సై శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను సముదాయించారు.

## కళ్యాణానికి ముస్తాబైన రామాలయాలు...



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5. కోటగిరి మండలంలోని సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుటకు వివిధ గ్రామాల రామాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి.. మండలంలోని కోటగిరిలోని మీర్జాపూర్ క్యాంప్, ఎక్లాస్ పూర్ క్యాంప్ కొత్తపల్లి క్యాంప్ ఎత్తోండ క్యాంప్ నాగేంద్ర పూర్ బస్వాపూర్ మొదలగు రామాలయాలలో ఘనంగా రాములవారి వివాహ మహోత్సవాన్ని మధ్యాహ్నం 12 గంటలకు జరుపుతారు. ఈ సందర్భంగా పొద్దున బెల్లం పానకం మధ్యాహ్నం స్వామి వారి కళ్యాణం తర్వాత పంచభక్ష పరమాన్నాలతో విందు వినోద కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## తుల్జా భవాని దర్శనానికి వేళ్లిన దేవుని గుట్ట తాండావాసులు



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండావాసులు మహారాష్ట్రలోని తుల్జా భవాని దైవదర్శనానికి బయలుదేరి వెళ్లారు. గ్రామంలోని జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వందమంది దంపతులు భవాని మాత దర్శనానికి వెళ్లారని జిల్లా సేవలల్ సేన అధ్యక్షుడు సీతారాం నాయక్ తెలిపారు. తుల్జా భవాని దర్శనం అనంతరం దేవునిగుట్ట తాండ గ్రామానికి చేరుకొని వారి స్వగృహంలో తుల్జా భవాని విగ్రహాలకు (చిత్రపటాలకు) పూజలు నిర్వహించి దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. బంజరుల భాష అయిన గోరి బోలి భాషలో భజన పాటలతో రాత్రంతా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. గ్రామంలోని పాడిపంటలు సమృద్ధిగా పండాలని తండావాసులు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తుల్జా భవాని మాతను పూజిస్తారని తెలిపారు. తుల్జా భవాని దర్శనానికి వెళ్లిన వారు మాజీ సర్పంచ్ తుకారాం కుర్ర విట్టల్ గుగులోతు ఫుల్ సింగ్ కెతావత్ బలరాం హలవత్ సోమ్లా నాయక్ మేగవత్ ధన్ సింగ్ యువకులు రవి సురేష్ సంతోష్ గోపాల్ కిషన్ తదితరులు వెళ్లారని జిల్లా సేవలల్ సేన అధ్యక్షులు సీతారాం నాయక్ తెలిపారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5కోటగిరి మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హస్గుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు హస్గుల శ్రీకాంత్ జెండాను ఆవిష్కరించారు. నాయకులతోపాటు మండల గ్రామ నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ రాజకీయాలలో మచ్చలేని నాయకుడు అని కొనియాడారు. 50 ఏళ్ల పాటు సుదీర్ఘంగా రాజకీయాలలో కొనసాగినా ఆయన పలు పదవులను నిర్వహించారన్నారు. 30 ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగి సుమారు 20 శాఖలకు కేంద్రమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. దళితుల బహుజనుల అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన రాజకీయ వైతాళికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశ ఉప ప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. తదనంతరం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు ఆధ్వర్యంలో సైతం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగాధర్ దేశాయ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, వైస్ చైర్మన్ అనిల్ ,మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ తెల్ల రవికుమార్ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు, భీమసాయి రెడ్డి, బర్ల మధుకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కన్నం దవలయ్య ,జిల్లా నాయకులు ఆర్టీసీ సాయిలు , మండల ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ నాయకులు దినేష్, గంగారం లాలయ్య, మాల మహానాడు నాయకులు బేగరి రాములు, ఇందుర్ సాయిలు,తదితరులు పాల్గొన్నారు....

# సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 5బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన బిజెపి జిల్లా స్థాయి పదాధికారుల సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరు కావడం జరిగింది.దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త శ్రీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.జిల్లా పదాధికారుల సమావేశాన్ని ఉద్దేశించి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులచారి , ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 06 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని పోలింగ్ బూత్ లలో పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, పోలింగ్ బూత్ వారీగా సమావేశాలను నిర్వహించి పార్టీ సిద్ధాంతాలు, విజయయాత్రను ప్రజలకు వివరించాలి.ఎప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, పోలింగ్ బూత్ వారీగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డే మోహన్ రెడ్డి , మాజీ ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ కంచెటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పోతన్ కార్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు ,



రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కన్వీనర్లు,కో కన్వీనర్లు, వివిధ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్:-5 భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, పూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మహనీయుల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు



స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు 5800 యూనిట్లు కేటాయించారని అన్నారు. అర్హులైన ఎస్సీ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని దళిత సంఘాల ప్రతినిధులకు సూచించారు. తద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా, మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు. దళిత సంఘాలు ఆత్మ గౌరవానికి ప్రతీకగా భావిస్తున్న పాత అంబేద్కర్ భవనం మరమ్మతులకు వారం రోజుల్లోనే రూ. 5 లక్షల నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం జయంతి నాటికి ఈ భవనాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునీకరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ



చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# జల్సాలకి అలవాటు పడి చోరీలు చేస్తున్న నిందితుడి అరెస్టు ఘరానా నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడించిన

**- అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్, ఎల్.రాజా వెంకట్ రెడ్డి:నిజామాబాదు డివిజన్**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-5 దర్యాప్తు అదికారి పేరుఎం. రాజశేఖర్, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్, పీ.ఎస్, మాక్లూర్.ఫిర్యాది వివరములు పరశు దేవానందం తండ్రి పేరు లేట్ దేవన్న, వయస్సు: 42 సంవత్సరాలు, కులం: గొల్ల, వృత్తి: అగ్రిల్, ఊరు డోర్ నెంబర్ 1-62/1, మాదాపూర్ గ్రామం మక్లూర్ మండలం.నేరస్తుల వివరాలనాందేవ్ ఆనందరావు ముండాకర్ అలియాస్ జ్ఞానేశ్వర్ తండ్రి పేరు ఆనందరావు ముండాకర్, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: కలికాడిగి, వృత్తి: లేబర్, కార్లా (మ) అండ్ (పోస్ట్), ఊరు పేరు (ట్రక్), నాందేడ్ జిల్లా. మహారాష్ట్ర రాష్ట్రం.

**అరెస్టు చేసిన తేదీ మరియు స్థలము తేది: 05.04.2025 నాడు మాణిక్ బండారు చెక్క వద్ద.**

**నిందితుల నుండి రికవరీ చేసినది:**

**బంగారు ఆభరణాలను మొత్తం 91 గ్రాములు.**

**నిందితుడు ప్రస్తుతం అరెస్ట్ అయిన నేరము వివరములు:**

**1. క్రైమ్ నెంబర్: 76/2025 అండర్ సెక్షన్ 331(3),305 బి ఎన్ ఎస్ ఆఫ్ మాక్లూర్ పోలీస్ స్టేషన్.**

**2. క్రైమ్ నెంబర్: 62/2025 అండర్ సెక్షన్ 331) 3(,305 బి న్ ఎస్ నందిపేట్ పోలీస్ స్టేషన్**

**3. క్రైమ్ నెంబర్: 78 2025/అండర్ సెక్షన్ 331) 3(,305 బి ఎన్ ఎస్ ఆఫ్ నందిపేట్ పోలీస్ స్టేషన్**

**నిందితుడు గతంలో అరెస్ట్ అయిన నేరము వివరములు:**

**1. క్రైమ్ నెంబర్: 166/2024 అండర్ సెక్షన్ 331(3), 305, 317 (2) బి న్ ఎస్ ఆఫ్ జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్**

**2. క్రైమ్ నెంబర్: 72/2021 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్**

**3. క్రైమ్ నెంబర్: 92/2021 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్**

**4. క్రైమ్ నెంబర్: 145/2023 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ మోర్తాడ్ పోలీస్ స్టేషన్**

**5. క్రైమ్ నెంబర్: 01/2020 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ బాల్కొండ పోలీస్ స్టేషన్**

**6 క్రైమ్ నెంబర్: 02/2020 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ బాల్కొండ పోలీస్ స్టేషన్**

**7. క్రైమ్ నెంబర్: 89/2024 అండర్ సెక్షన్ 331(3), 305 బి ఎన్ ఎస్ ఆఫ్ బాల్కొండ పోలీస్ స్టేషన్**

**8. క్రైమ్ నెంబర్: 35/2017 అండర్ సెక్షన్ 454,380 ఐపీసీ ఆఫ్ వేల్పూర్ పోలీస్ స్టేషన్**

**9. క్రైమ్ నెంబర్: 58/2017 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ వేల్పూర్ పోలీస్ స్టేషన్**

**10. క్రైమ్ నెంబర్: 102/2017 అండర్ సెక్షన్ 454,380 ఐపీసీఆఫ్ వేల్పూర్ పోలీస్ స్టేషన్**

**11. క్రైమ్ నెంబర్: 60/2021 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ వేల్పూర్ పోలీస్ స్టేషన్**

**12. క్రైమ్ నెంబర్: 79/2021 అండర్ సెక్షన్ 454,380 ఐపిసి ఆఫ్ పోలీస్ స్టేషన్ వేల్పూర**

కేసు యొక్క వివరాలు ఏమనగా తేది: 05.03.2025 రోజున ఫిర్యదిదారుడు పరశు దేవానందం తండ్రి లేట్ దేవన్న, వయస్సు: 42 సంవత్సరాలు, కులం: గొల్ల, వృత్తి: అగ్రిల్, అడ్రస్ ఇంటి నంబరు 1-62/1, మాదాపూర్ గ్రామం మక్లూర్ మండలం పోలీస్ స్టేషన్ వచ్చి వారి ఇంట్లో జరిగిన దొంగతనం గురించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంబించినాము.దర్యాప్తులో భాగంగా మాధాపూర్ గ్రామములోని సీసీ కెమెరాల ఇతర ఆధారాలను బట్టి ఈ రోజు ఉదయం మాణిక్ బండారు చెక్క దగ్గర పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితుడు నామ్ దేవ్ జ్ఞానేశ్వర్ ని అనుమానాస్పదంగా తిరుగుతుండగా అట్టి నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను మాదాపూర్ గ్రామంలోపరసు దేవ నందం ఇంట్లో చేసిన దొంగతనం ఒప్పుకున్నాడు. ఇట్టి దొంగతనంలో దొంగిలించిన బంగారం సుమారు 65 గ్రాములు అతని నుండి రికవరీ చేయడం జరిగినది. అలాగే నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఐలాపూర్ మరియు వెల్మల్ గ్రామంలో దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు వాటికి



సంబంధించి నిందితుడు వద్దనుండి 26 గ్రాముల బంగారం రికవరీ చేయడం జరిగినది. నిందితుడు నాందేవ్ గతంలో జక్రాన్ పల్లి మరియు బాల్కొండ, వేల్పూర్ చుట్టూ పక్కల ప్రాంతాలలో దొంగతనాలు చేసి జైలు కి వెళ్ళి ఆరు నెలల తర్వాత మార్చి నెలలో బెయిల్ పై విడుదల అయినాడు. ఆ తర్వాత నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వెల్మల్ గ్రామంలో శ్రీనివాస్ అనే వ్యక్తితో కలిసి దొంగతనం చేసినాడు మరియు అయిలపూర్ గ్రామంలో సందీప్ అనే వ్యక్తితో కలిసి దొంగతనం చేసినాడు. ఆ తర్వాత తేది: 03.04.2025 నాడు మాక్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధాపూర్ గ్రామంలో దొంగతనం చేసినాడు. అతని నుండి బంగారు ఆభరణాలను మొత్తం 91 గ్రాములు రికవరీ చేసి వెంటనే నిందితుడిని రిమాండ్ కి తరలించారు.ఇట్టి కేసు చేధనకు నిజామాబాదు డివిజన్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, ఎల్.రాజా వెంకట్ రెడ్డి , అధ్వర్యంలో బి.శ్రీనివాస్ నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎం. రాజశేకర్ సబ్ ఇన్స్పెక్టర్ పీ.ఎస్ మాక్లూర్, మరియు సిబ్బంది కేసును వివిధ కోణాలలో పరిశోధించి మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడు గా ఉన్న నాందేవ్ ఆనందరావు ముండాకర్ జ్ఞానేశ్వర్ ను పట్టుకున్న విచారణ అధికారి ఎం. రాజశేఖర్ సబ్ ఇన్స్పెక్టర్ పిఎస్ మాక్లూర్, సిబ్బంది రాజేశ్వర్, బాల్ లింగం, వరప్రసాద్ ను అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, నిజామాబాదు డివిజను అభినందిచినారు.

# బాబు జగ్జీవన్ రామ్సేవలు చిరస్మరణీయం

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 5:ఈ రోజు నిజామాబాదు పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఆదేశాల మేరకు నిజామాబాద్ కమీషనరేటు కార్యాలయంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ. ఆర్ ) ఎ. రామచంద్ర రావు , కీ॥శే॥ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డి. సి. పి ( ఎ. ఆర్ ) మాట్లాడుతూ ....1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా జిల్లా చంద్వా గ్రామంలో జన్మించారు అతడు ముట్టుకున్న కుండలో నీటిని తాగడానికి అధి పత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనానికి గురయ్యాడు. సామాజిక, రాజకీయ, బానిసత్వంపై జీవితాంతం, యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్. స్వరాజ్య ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవిత రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగినది అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం, సి.సి.ఆర్.బి




ఇన్స్పెక్టర్ శ్రీ సతీష్, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ శ్రీ తిరుపతి (అడ్మిన్), శ్రీనివాస్ (వెల్ఫేర్), శేఖర్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంటులు శ్రీ శంకర్ శ్రీ బషీర్, సి.సి.ఆర్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-5 ఈ సందర్భంగా పిఆర్టియు తెలంగాణ నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పోడి కృపాల్ సింగ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బహుజన సమాజం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని భారత దేశ ఉప ప్రధానిగా బలహీన వర్గాల కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేయడం జరిగింది వారు చూపినటువంటి బాటలో వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా భావితరాల వారు కృషి చేయాలని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనకాపురం రవీందర్, యూనియన్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.

# వరి కోత ప్రయోగం పరిశీలన..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-5బోధన్ మండల ప్రణాళిక, గణాంకఅధికారి (ఎంపీఎస్ వో) ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లిలో శనివారం నిర్వహించిన వరికోత ప్రయోగాన్ని సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. పంట నాణ్యత, కోత పద్ధతులు, రైతుల అభిప్రాయాలను సబ్ కలెక్టర్ సమీక్షించారు. పంట ఉత్పత్తి సామర్థ్యం పెరగడం, పంట కోత ప్రక్రియలో ఆధునిక పద్ధతులను అమలు చేయడంపై సబ్ కలెక్టర్ సూచనలు చేశారు. ఆయనవెంట సంబంధిత అధికారులు, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.మండల ప్రణాళిక, గణాంకఅధికారి (ఎంపీఎస్ వో) ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లిలో శనివారం నిర్వహించిన వరికోత ప్రయోగాన్ని సబ్కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. పంట నాణ్యత, కోత పద్ధతులు, రైతుల అభిప్రాయాలను సబ్ కలెక్టర్ సమీక్షించారు. పంట ఉత్పత్తి సామర్థ్యం



పెరగడం, పంట కోత ప్రక్రియలో ఆధునిక పద్ధతులను అమలు చేయడంపై సబ్ కలెక్టర్ సూచనలు చేశారు. ఆయనవెంట సంబంధిత అధికారులు, గ్రామస్తులు, రైతులు ఉన్నారు..

# జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ దాడిలో పట్టుబడిన పిడిఎస్ రైస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-5 నిజామాబాద్ సీపీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు సిబ్బందివన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి లో అశోక్ లేలాండ్ వాహనం లో రవాణా అవుతున్న 7 టన్నుల పిడిఎస్ రైస్ పట్టుకోవడం జరిగింది పిడిఎస్ బియ్యం విలువ సుమారు 300000/- మరియు టీఎస్17 టీ8349. అశోక్ లేయలాండ్ వేకిల్ మరియు డ్రైవర్ షేక్ ఇమ్రాన్ ను తదుపరి చర్య నిమిత్తం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించనైనది.



# చందూర్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహన్ని ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం...

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 చందూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడి విగ్రహానికి ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బాన్సువాడ ప్రజా ప్రతినిధులు వర్ని మండల ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు

**- ఘనంగా నివాళులర్పించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 05 :- డా. బాబు జగ్ జీవన్ రామ్ జయంతి సందర్భంగానేరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొని పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, మాజీ వైస్ ఎంపిపి మహేందర్ రెడ్డి, నెరడిగొండ వీడీసీ



చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకులుపండరీ, రుక్మన్ సింగ్, గులాబ్, ప్రతాప్, రమేష్, సవాయ్, లింబాజి, కమలాకర్, శేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5. కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ జన్మదినం సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయన నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాజీ ఎంపీటీసీ సలీం భీమా సాయిరెడ్డి నజీర్ వహీద్ సోహెల్ భూమన్న కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతే రాజు రైతుల కోసమే మన రాష్ట్ర ప్రభుత్వం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-5 నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో ఐ డి సి ఎం ఎస్ పి పి సి సుద్దపల్లి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా.ఆర్.భూపతి రెడ్డి మరియు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ బాదవత్ తారచంద్ నాయక్...తదనంతరం రూరల్ శాసనసభ్యులు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి కావున రైతుల శ్రేయస్సు కోసం ప్రతిక్షణం ప్రతి రోజు తపిస్తూ ఉంటాడని అందుకే రైతులకు రైతు భరోసా ఇవ్వడం జరిగింది. రైతుబంధు రైతు రుణమాఫీ చేయడం జరిగింది.అలాగే సన్న రకం ధాన్యం పండించిన వాళ్ళకి క్వింటాల్ కి 500 రూపాయలు అదనంగా బోనస్ ఇవ్వడం జరిగింది.ఇలా ఎన్నో రైతుల కోసం రైతుల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి.ఇట్టి కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్,డిచ్ పల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలసాని శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్ ,డిసిసి డెలిగేట్ భాస్కర్ రెడ్డి , డిచ్ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ , ఐడిసి ఎం ఎస్ డైరెక్టర్ న్యాస రాజేశ్వర్ , మండల మాజీ ఎంపీపీ నరసయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, సొసైటీ చైర్మన్లు రామచంద్ర గౌడ్ , రామకృష్ణ , శ్రీనివాస్, మహిపాల్ యాదవ్, మోహన్ దాసు, గంగాధర్ ,దాసరి గణేష్, పెద్ద సుబ్బయ్య గారు, ఎల్లయ్య, చింతమ లింగయ్య, విడిసి అధ్యక్షులు పాపురాజ్ , కోశాధికారి రమణ చారి ఐ డి సి ఎం ఎస్ మేనేజర్ కె.నగేష్, ఏపిఎం బి. చిన్నన్న, అకౌంటెంట్ జయ ప్రకాష్ రావు , ఐ డి సి ఎం ఎస్సిబ్బంది మరియు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్
# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 05: బోథ్, ఇచ్చోడ మండలంలోని జామిడి అలాగే గేర్జం గ్రామాల్లో జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ పాద యాత్ర ను ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ క్రాంతి సత్యవతి కోటేష్, ఇచ్చోడ మండల అధ్యక్షులు కల్లెం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడారు. మన దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నటువంటి బిజెపి పార్టీ విధానాలను ఎండ గట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్,ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్ జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఉ




పసర్పంచ్ షేక్ మహబూబ్, సర్పంచ్ హరీష్,హరన్ మారుతి పటేల్,రాథోడ్ సంజీవ్,అశన్న తుకారం,గంగా ప్రసాద్,రమేష్ కదా శివాజీ,షఫీ అహ్మద్,గేర్జం పటేల్ లచ్చు పటేల్, షేక్ ఫారుక్ హుస్సేన్ ఖాన్, సందీప్ కిలారే,కిలారే ప్రమోద్ కదం శివ, రాథోడ్ దుదిరాం, రాథోడ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు మంతెన నవీన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్, సీనియర్ నాయకులు వెంగళరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరెపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ కొంగల నవీన్, యూత్ అధ్యక్షులు



సిరికొండ నవీన్, ఎమ్మార్పీఎస్ కోశాధికారి వినయ్ రాజ్, మంతెన నిశాంత్, తదితరులు పాల్గొన్నారు,,

# జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ అభియాన్....

**- మహనీయుల ఆశయాలను కాపాడటంతో ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగం.**

**- పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేద్దాం.....!!**

**- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 05 :-నేరడిగొండ మండలంలోని అధిష్టానం పిలుపుమేరకు యాపాల్ గూడ నుండి ఇస్పుగూడ వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడే వసంతరావు ఆధ్వర్యంలో జరిగినటువంటి జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అందరం కలిసి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పాదయాత్ర నిర్వహించారు.ప్రతి గడపగడపకు ప్రతి ఇంటింటా వెళ్లి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిత్రే నారాయణ్ సింగ్, బోథ్ మార్కెట్ కమిటీ



డైరెక్టర్ అర్క యాదవ్, భీమ్ రావు పటేల్, సీతారాం, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి,మురలి,సోలంకి మహిపాల్,కుంట శంకర్, నాయకులు నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ నగేష్,మాజీ సర్పంచ్ యాదవ్ రావు పటేల్,మాజీ సర్పంచ్ గంగారాం, భీమ్ రావు, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతా రెడ్డి, యువ నాయకులు హీరా సింగ్, యం.డి. సద్దాం సింగరవు స్వామి, గజ్జల అశోక్, మెస్రం హనుమంతు, దత్తు, మదవి శ్రీను, ప్రవీణ్,జంగు,ప్రకాష్,సిద్దు, రమణ, షేక్ మౌలానా పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-ఏప్రిల్ 05:-బోథ్,తలమడుగు మండల కేంద్రంతో పాటు ఖోడద్ మరియు ఆయా గ్రామాలలో భారత దేశ మాజి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలో వేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని దళితులకు దేశ ప్రజలకు అనేకమైన సేవలు అందించాలని నాయకులు తెలిపారు. అరుణోదయ, అభ్యుదయ, అంబేద్కర్,త్రిశూల్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సభ్యులందరు కలిసి బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.మన దేశంలో ఆయన చేసిన సేవలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు . ఇందులో సాకి ఆనంద్,దేవిదాస్,లస్మా రెడ్డి,అమానుల్లాఖాన్,గంగ మల్లేష్, సుద్దాల గంగన్న,శివ కుమార్,



స్వామి,నాగరాజు, ఆనంద్ ,రవి వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక దళితోద్ధారకుడు బాబు జగ్జీవన్ రామ్

**- మందమర్రి టౌన్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)**
**-బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలి**
**-ఘనంగా 118 వ జయంతి దినోత్సవ వేడుకలు**
**-లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయకుమార్**

సామాజిక దళితొద్ధారకుడు, దార్శినికుడు, సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మలుపు లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ అన్నారు. భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకోని పట్టణంలోని పాల చెట్టు ఏరియా వద్ద గల మలుపు లెదర్ పార్క్ ఆవరణలో ఆయన వేడుకలను ఘనంగా జరిపారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. ఈసందర్భంగా కొలుగూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా



ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తిని అన్నారు. దాదాపు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ప్రజా ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. లెదర్ పార్కులో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో దళిత ఉద్యమ నాయకులు సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్, తుంగపిండి రాజేష్ కుమార్, నోముల దుర్గప్రసాద్, సోమారపు సామెల్, సుద్దాల జనార్ధన్, దరిపెల్లి కనకయ్య, కొలుగూరి పృథ్వీరాజ్, మహిళా నాయకురాల్లు బత్తుల సరిత, బొడ్డు వినోద, దరిపెల్లి స్వరూపరాణి, దాసరి సమత, కాంపెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాత కు వీడ్కోలు కొత్తకు స్వాగతం..

మందమర్రి టౌన్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)మందమరి ఏరియా కేకే-5 గని మేనేజర్ ప్రవీణ్ ఫటింగ్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా వారికి ఘనంగా సన్మానించడం జరిగింది,అలాగే నూతనంగా కేకే-5 ఇదే గనికి కొత్తగా మేనేజర్ గా వచ్చిన శంభునాథ్ పాండే కి స్వాగతం పలికి సన్మానించిన మందమర్రి ఏరియా టిబి జీకేస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ నాయకులు, జె.రవీందర్,ఓ.రాజశేఖర్, సారయ్య, గని ఫిట్ సెక్రటరీ వీరారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొడ్డు మల్లేష్, శివ నాయక్, కొప్పు శ్రీనివాస్, పోలు సంపత్, నాయకులు పాల్గొన్నారు



# గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచిత బియ్యం

**-బిజెపి మండల నాయకులు సంజీవరావు-**

చెన్నూర్/ ఏప్రిల్ 05(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలోని రేషన్ షాప్ వద్ద శనివారం నరేంద్ర మోదీ ఫోటోతో కూడిన ఉచిత బియ్యం పథకం బోర్డును ప్రారంభించి దేశంలోని నిరుపేదలందరికీ ఉచితంగా బియ్యం అందించేందు కు నరేంద్ర మోడీ ప్రభుత్వం గత కరోనా కాలంలో గరీబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందించడం జరుగు తుందని బిజెపి నాయకులు దేవరనేని సంజీవరావు తెలిపారు.అలాగే ప్రపంచాన్ని వనికించిన కరోనా కష్టకాలంలో భారతదేశ ప్రజలకు గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచిత బియ్యం అందించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. ఉచిత బియ్యం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవారికి మరో 5 సంవత్సరాలు అందించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు




గిర్నాటి జనార్ధన్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కర్రే రాజయ్య, మాజీ వార్డ్ సభ్యులు దుర్గం మల్లేష్, నాయకులు కొమురోజు రాము, కడియాల ఉదయ్, సిద్ధం శ్రీను, నామసాని చంద్రశేఖర్, శ్రీకాంత్, సత్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 05:- శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలలో అధికారులు, నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జిల్లా స్థాయిలో అధికారికంగా నిర్వహిస్తూ, మహనీయుడి సేవలను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం అని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశానికి ఒక దీపస్తంభంలా నిలిచారని, సామాజిక సమానత్వానికి, దళితుల హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం చారిత్రాత్మకమైనదని తెలిపారు. భారత ఉప ప్రధాన మంత్రి గా, కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. అత్యంత కఠిన పరిస్థితుల్లో, నిరంకుశ భేదాభిప్రాయాలను ఎదుర్కొంటూ, విద్య, విజ్ఞానం, విలువలతో ఆయన ఎదిగిన విధానం నేటి యువతకు ఒక ప్రేరణగా నిలుస్తుందన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. నేటి








యువత జగ్జీవన్ రామ్ జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, అంబాజీ, శంకర్, సిబ్బంది, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సామాజిక రాజకీయ వెలుగు రేఖ బాబు జగ్జీవన్ రావ్

బోథ్, ఏప్రిల్ 5,తెలంగాణ పత్రిక ఓటమి లేని నేతకు ఘన నివాళులు అర్పించిన బోథ్ గడ్డఉత్తమ పార్లమెంటేరియన్ గా, ప్రభుత్వంలో వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయాలలో ఓటమెరుగని నేత, దళిత సామాజిక వర్గానికి దశాదిశా నిర్దేశనం చేసి సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిన దివంగత నేత శ్రీ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా బోథ్ తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమం తో పాటు, దేశ స్వాతంత్రం తరువాత కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ హరిత విప్లవానికి నాంది పలికిన నాయకునిగా, ఉప ప్రధానిగా, ప్రతిపక్ష నేతగా అనేక నూతన సంస్కరణలకు ఆజ్యం పోసిన వ్యక్తి, రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు కుల వివక్ష, అంటరానితనం, విద్యాలయాలలో ప్రభుత్వ కార్యాలయాలలో మూడు కుండల వ్యవస్థను బద్దలు కొట్టించి సమానత్వాన్ని చాటిన సమతా మూర్తిగా ఆయన ఆశయాలను ప్రభుత్వాలు



కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, తహసిల్దార్ సుభాష్ చందర్, నాయకులు పసుల చంటి,కుడాల స్వామి,ఎల్క రాజు, లక్ష్మణ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు, మహమ్మద్ అబ్రార్, షేక్ షేక్ అబూద్, పలువురు దళిత సంఘాల నాయకులు, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# విజయవంతంగా నడుస్తున్న జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 05:- చించాల గ్రామంలో జై బాబు జై భీమ్ జై సవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఎంసీ చైర్మన్ సారంగాపూర్ మరియు ముధోల్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొడ్డు ప్రసాద్ అన్న బాబు సాహె విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అనంతరం పలు విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ పటేల్, ప్రేమ్నాథరెడ్డి, హాజకర్ ప్రకాష్, పాక్రే గంగాధర్, హౌసేకర్ భీమ్రావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.




# బాబు బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేని

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 05:- స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలను లోకేశ్వరం మండలంలోని హవర్గ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తాజా మాజీ సర్పంచ్ కదా భుజంగరావు, నాయకులు సాయరెడ్డి లు మాట్లాడుతూ.. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సిహెచ్. భోజన్న, పోశెట్టి ధనే (ఎఫ్.ఏ), జాదవ్ మారుతి రావు, మహేందర్ రెడ్డి, దూసముడి ముత్తన్న, వడ్నాల మురళి, మిత్ర యూత్ అధ్యక్షులు యోగేష్, ఎం, గజారాం, యం, ముత్తన్న ల తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీత రామచంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

నిర్మల్ ( ఆర్ సి) ఏప్రిల్ 5 ( తెలంగాణ పత్రిక ) నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని చామనపల్లి గ్రామంలో ఆదివారము తేదీ 06-04-2025 సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకలు జరగనున్నాయి ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ మరియు ఏడు గంటలకు పంచామృత అభిషేకము కలదు కావున ఇట్టి కార్యక్రమానికి అందరూ అందరూ వచ్చి ఈ యొక్క వేడుకలను జరుపగలరని దీనికి అందరూ ఆహ్వానితులు అని చామనపల్లి గ్రామ గ్రామాభివృద్ధి పెద్దలు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు



# బాబూ జర్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**- విగ్రహానికి కాదు.....చిత్రపటానికి మాత్రమే**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- ఏప్రిల్ 05:-స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని నాయకులు అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌడిపల్లి మండల అధ్యక్షుడు సారా రమాగౌడ్

నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్: 05( తెలంగాణ దినపత్రిక )నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌడిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామగౌడ్ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా జడ్పిటిసి కవిత అమర్ సింగ్ పోల నవీన్ సందీప్ రవి సాగర్ సార ప్రతాప్ గౌడ్, గౌ రెడ్డి,ఆంజనేయులు గాదె మల్లేశం శేఖర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# పీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వేంకట్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, ఏప్రిల్ 5. వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడగా, శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హనుమకొండ లోని వారి నివాస గృహానికి వెళ్లి, పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి ఆరోగ్య బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో వారి వెంట అనిల్ రెడ్డి, సదయ్య, వెంకన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# సైకిల్ సవారే మానవాళికి మేలు.. కాలుష్య నివారణ కై సైకిల్ తో నా ప్రయాణం...

**- పర్యావరణ ప్రేమికుడు.. యువ సింగర్.. దరిపెల్లి మురళి..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 5. ప్రపంచంలో అధునాతనమైన సాంకేతికతతో కూడిన అద్భుతమైన వేగంగా నడిచే వాహనాల కన్నా, సైకిల్ సవారే పర్యావరణంతో పాటు, మానవుని ఆరోగ్యానికి ఎంతో మేలు అంటున్న యువ సింగర్ ప్రకృతి ప్రేమికుడు దరిపల్లి మురళి. వీణవంక మండలం మామిడాలపెల్లి గ్రామానికి చెందిన యువ సింగర్, పర్యావరణ ప్రేమికుడు దరిపెల్లి మురళి ప్రతిరోజు వేగంగా అభివృద్ధి చెందుతున్న పల్లెలో సైతం, బైక్ వాడకుండా కాలుష్య నివారణను అరికట్టడానికి, పర్యావరణ పరిరక్షణకై తన సైకిల్ పై గృహ, వ్యక్తిగత అవసరాలపై ఐదు నుండి ఆరు కిలోమీటర్ల ప్రయాణాన్ని చేస్తూ, కాలుష్యాన్ని నివారిస్తూ , మండల ప్రజలకు కాలుష్య నివారణ గురించి వివరిస్తూ,ఒకవైపు యువ సింగర్ గా ఎదుగుతూనే, మరోవైపు పర్యావరణ సామాజికవేత్తగా ఎదుగుతూ, యువతరానికి దిక్సూచి వలె నిలబడుతూ.. హైదరాబాద్, కరీంనగర్ లాంటి పెద్ద పెద్ద పట్టణాలలో సింగర్ గా ఎదుగుతూ.. ఆర్కెస్ట్రాతో కూడిన ప్రోగ్రాలను ఘనంగా నిర్వహిస్తూ.. సామాజిక చైతన్య గీతాలు పాడుతూ.. ఈవెంట్ ఆర్గనైజర్ గా రాణిస్తూ.. మరోవైపు కాంగ్రెస్ ప్రజాపాలనకు ముగ్ధుడై.. ప్రజా సంక్షేమమే నా ధ్యేయమంటూ.. కాంగ్రెస్ కార్యకర్తగా సైకిల్ పై ప్రయాణం చేస్తూ.. జై బాపు , జై భీమ్, జై సంవిధాన్ యాత్రలో గ్రామ గ్రామాన పాల్గొని, మండల ప్రజలను పర్యావరణ కాలుష్యం నివారణ పట్ల, సైకిల్ తో ప్రయాణం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు ఇంచార్జ్ కోయల్ కార్ మస్తాన్





వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో 21వ వార్డులో చౌక ధర దుకాణం ద్వారా ఈరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ వార్డు ఇంచార్జ్ కోయల్ కార్ మస్తాన్ . దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంట్లో సన్న బియ్యం ఉండాలి పేదవారి కడుపు నింపాలి ప్రతిరోజు పండగ కావాలి అనేది కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన అన్నారు. సన్న బియ్యం ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , %కూవీజ% డైరెక్టర్లు వస్తాద్ కృష్ణ ప్రసాద్ , దైత కుమార్ , సీనియర్ నాయకులు కూర దేవయ్య , వార్డు మహిళలు పాల్గొనడం జరిగింది.

# బిజెపి పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం...





వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక.ఈరోజు వేములవాడ పట్టణంలో భీమేశ్వర గార్డెన్ లో బిజెపి పట్టణ అధ్యక్షులు డా,,రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన ఈనెల 06/04/25 తారీకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతు 1980 లో స్థాపించిన పార్టీ అప్పుడు కేవలం రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన యాత్ర ఎప్పుడు దేశాన్ని ఏలే విధంగా ప్రజల్లో మన్ననలు పొందుతుంది అన్నారు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు కార్యక్రమాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి బిజెపి కార్యకర్త ఇంటిపైన బిజెపి జెండా ఎగరవేయాలని తెలియజేశారు ఇట్టి కర్యక్రమం గురించి ప్రజల లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతు పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు కేవలం బిజెపి పార్టీలోనే సరైన గుర్తింపు ఉంటుంది అన్నారు అలాగే ప్రతి కార్యకర్త అవతరణ దినోత్సవం ఉత్సవాలను వారం రోజుల పాటు ఘనంగా జరుపుకోవాలని కార్యకర్తలందరూ పాల్గొని ప్రజలందరూ పాల్గొనేలా కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పిన్నింటి హనుమన్లు, సంటి అంజిబాబు, కార్యక్రమ కన్వీనర్ బుర్ర మనీష్ గౌడ్, కట్కం శ్రీనివాస్,, అన్నం నరసయ్య, బోనాల శివ, యువమోర్చ అధ్యక్షులు యశ్వంత్, సాయి ,నాంపల్లి లక్ష్మణ్,లక్ష్మిరాజం, సగ్గు రాహూల్,జవ్వాజి శేఖర్,శంకర్,నామాల శేఖర్,వెంకటేష్, నరేష్, రేగుల శ్రీకాంత్, మరియు అన్ని బూత్ ల అధ్యక్షులు నంపెల్లి నుండీ పెద్ద ఎత్తున, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయ సాగు శిక్షణలో ఇటిక్యాల యువ రైతు...

**- రైతుల ఒత్తిడితగ్గించేందుకు యోగ.**

**- రాజస్థాన్ లో తెలంగాణ ప్రభుత్వంచే ప్రత్యేక శిక్షణ .**



రాయికల్ ఏప్రిల్ 5(తెలంగాణ ప్రతిక):రైతు పంటను పండించేటప్పుడు అనేక కష్టనష్టాలవోర్చి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారైతులలో ఆత్మస్థైర్యం పెంచి లాభసాటి వ్యవసాయం చేసేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు తెలంగాణప్రభుత్వం అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన రైతు గడ్డం రాజేందర్ రెడ్డి ని ఎంపిక చేయగా ప్రస్తుతం రాజస్థాన్ మౌంట్ అబ్ లో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వార రైతులకు లాభసాటి పంటను చూపిస్తూ రైతుల రోజువారి శ్రమలో ఒత్తిళ్లను తట్టుకునేందుకు ప్రత్యేక యోగా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

# రాజన్న ను దర్శించుకున్న సిద్దిపేట జిల్లా జడ్జి మరియు ఇండోమెంట్స్ అడిషనల్ కమిషనర్ శ్రీమతి కె.జ్యోతి





వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా జడ్జి మరియు ఎండోమెంట్స్ అడిషనల్ కమిషనర్ శ్రీమతి కే.జ్యోతి. ముందుగా ఆలయ ఆర్చకులు స్వస్తి వేదోక్త స్వాగతం పలికినారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినవారు.ఆలయ ఈఓ వినోద్ లడ్డు ప్రసాదం అందజేశారు.విరి వెంట ఏఈఓ లు బ్రహ్మన్న గారిహరిశ్రీనివాస్, జి .అశోక్ కుమార్ లు,హౌ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు,ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన వేములవాడ రాజన్న సన్నిధి





వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం జరిగే సీతారాముల కళ్యాణానికి ఆలయం ముస్తాబవుతుంది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ ఈవో వినోద్, ఆలయ అధికారులతో పర్యవేక్షిస్తున్నారు. దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం హరిహర క్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం జరుగుతుంది.


# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు గుండన్నపల్లి తడగొండ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది గుండన్నపల్లె గ్రామానికి చెందిన కొప్పుల నరసయ్య,కి ముఖ్యమంత్రి సహా నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# విలాసాగార్ గ్రామ పురాతన రామలింగేశ్వర స్వామి అభివృద్దే లక్ష్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పురాతన రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్దే లక్ష్యంగా పురాతన దేవాలయానికి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో దయ్యాల కొమురయ్య,ఏనుగుల ప్రశాంత్ కుమార్,సుంకపాక చక్రవర్తి, బోడ్ల మురలీ,గొట్ల భూమయ్య, బొప్పెన శ్రీనివాస్,తమ్మడి నవీన్, చరబండ ఎల్లయ్య,ద్యావనపల్లి వెంకట నర్సింగ రావ్,సాగరం కనకయ్య,పొన్నం శ్రీనివాస్,దమ్మ వెంకట రమణ,ఎండీ రహీమ్,పండుగ తిరుపతి,బుర్ర జగన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించినటువంటి సురకాని మల్లేశం, కుటుంబానికి బోయినిపల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు గుంటి తిరుపతి, మరియు యువజన సంఘం అధ్యక్షుడు గుంటి శేఖర్, ఆధ్వర్యంలో రూపాయలు 10,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కురుమ కులసంఘము మరియు యూత్ సభ్యులందరు పాల్గొన్నారు.



# రాజన్న గోశాల,అన్నదాన ట్రస్ట్ కు విరాళం

వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని హైదరాబాద్ వాస్తవ్యులు మదికంటి సృజన్ స్వాతి దంపతులు ఈరోజు స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి గోశాలకు రూ.ఒక లక్ష రూపాయలు.అన్నదానం ట్రస్ట్ కు ఒక లక్ష , 50 వేలు. స్వామివారికి 63వెయిల ,638 లు విరాళం గా. ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి కి మొత్తంగా 3 లక్షల,13 వెయిల ,683 ల చెక్కును



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అకౌంట్స్ అధికారి ఆగం రావు ఉన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నిధుల కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వినతి పత్రం అందజేత



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ రెడ్డి సంక్షేమ సంఘం భవన మిగులు పనుల కు నిధుల గురించి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ని కరీంనగర్ లోని వారి నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, దానికి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం,సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తానని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమం లో రెడ్డి సంక్షేమ సంఘము అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి,, రెడ్డి సంఘం క్యాషియర్ గోడల మనోహర్ రెడ్డి, ఆముదల లక్ష్మా రెడ్డి, వంచ కానుకరెడ్డి, వంచ వీరారెడ్డి, గుడి మల్లారెడ్డి,గోగురి మహిపాల్ రెడ్డి సారాబుడ్ల కిషన్ రెడ్డి, గోదాల రవీందర్ రెడ్డి,పాల్గొన్నారు.

## దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన నేత: బాబూ జగ్జీవన్ రావ్!...

**- అనంతపల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ 108వ జయంతి వేడుకలు**
**- ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన నాయకులు**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామములో స్వర్గీయ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్, 118వ జయంతి వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దొమ్మాటి నరేష్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది వాళ్ళు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్,భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త. బాబూ జగ్జీవన్ రావ్ గారి 108వ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని, ఒక సామాన్య రైతు కుటుంబం లో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారనీ,కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్నప్పటికీ, జగ్జీవన్ రామ్ బనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్ సైన్స్ పరీక్షను విజయవంతంగా పూర్తి చేసి, తరువాత కలకత్తా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రుడయ్యాడు. ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసులోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు దొమ్మాటి నరేష్, అనంతపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, గంగాధర లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు గంగినేని కరుణాకర్, రజక హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మరియు అనంతపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అలువాల ధర్మయ్య, బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ జాగిరి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని రఘుపతి రెడ్డి,మరియు నేరెళ్ల మునిందర్ గౌడ్, ఉమ్మెంతల కమలాకర్ రెడ్డి, చంద్రగిరి రవీందర్, మారంపల్లి కరుణాకర్ మరియు అనంతపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనీల్, తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కు ఘూన నివాళులు



మల్లపూర్ ఏప్రిల్ 05 2025 (తెలంగాణ పత్రిక) స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమిరెడ్డి రాములు రెండవ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినీ హన్మాండ్లు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు ఆశయాలను కొనసాగిద్దామని బడుగు బలహీనుల కోసం ఎంతగానో కృషి చేశారని నక్సల్ సిద్ధం నమ్మిన వ్యక్తి గా ఎన్నో పోరాటాలు చేశారు అని బడుగు బలహీనులకు భూపంపిణీ చేశారు అని దమ్మున్న లీడర్ గా ఈ నియోజకవర్గంలో ఒక రాజకీయ ఫ్యాక్టరీ తెరిచినట్టుగా ప్రతి ఒక్కరిని రాజకీయంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే చెందుతుందని వారి అనుచరులు ఎక్కడ ఉన్న గుండె ధైర్యంతో బతుకుతారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరవేణి శశి గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పుప్పాల వినోద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్తూరు మారుతి కుక్కదూగా నరసయ్య కుక్కదుర్గ సాయిలు అరిగడ్డి సురేష్ గంగుల శ్రీనివాస్ మాదాసు రణధీర్ నరేష్ సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి...



కోరుట్ల, తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్, బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ: డాక్టర్ బాబు జగజీవన్ రామ్. సమానత్వం, న్యాయం మరియు బహిష్కృత వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. మనం కూడా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మొహమ్మద్ ముజాహిద్ హితావు చేశారు. ఇది ఆయన 118వ జయంతి సందర్భంగా నిర్వహించబడిన కార్యక్రమం. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జువ్వాడి నర్సింగ్ రావు (కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్), ఆర్డీవో జీవాకర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్. బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్. ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎండి రఫీ. ప్రజా సంఘాల అధ్యక్షుడు డాక్టర్ పేట భాస్కర్, మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణి

**- లబ్దిదారులకు సన్నబియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని పలు గ్రామలలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు ఈ రోజు బోయినిపల్లి మండలం మర్లపేట, గుండన్నపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్. ఆయన మాట్లాడుతూ ఈ సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా మొదలుపెట్టింది ఇంతవరకు ఏ ప్రభుత్వం చేపట్టని పథకం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అయింది కాబట్టి ఈ సన్నబియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల నాగేష్, రాజేష్ యాదవ్, కొప్పుల మధు, ద్యావ మహిపాల్ రెడ్డి, పొత్తూరి మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నమిలిగుండు పల్లి సన్న బియ్యం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు





**- గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు, గ్రామస్థులు.**
**- మూడు పర్యాయాలుగా గెలిచినటువంటి బిజెపి ప్రభుత్వం ఇవ్వలేకపోయింది.**
**- రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేత వంగపల్లి మల్లేశం.**

వేములవాడ రూరల్,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. వేములవాడ రూరల్ మండలం నమలి గుండుపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తుల సమక్షంలో సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంపై గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నమలిగుండుపల్లి మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంట్లో సన్న బియ్యం వండాలి పేదవారి కడుపు నింపాలి ప్రతిరోజు పండగ కావాలి అనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అన్నారు. సన్న బియ్యం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయా నేని కరుణాకర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు కల్లె పల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్ర..





**- ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్ర భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ శ్రీనివాస్. మాట్లాడుతూ ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ప్రారంభమయ్యాయి. మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించిన కుల గణనను పూర్తిచేసి దేశంలో ఒక రోల్ మోడల్ గా నిలిచింది. ఎస్సి వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి బిల్లు ఆమోదింప చేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం లోక్సభలో రెండు చట్టాలను రాజ్యాంగ సవరణ జరిపి షెడ్యూల్ 9 లో చేర్చాలి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు పోతుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త,అణగారిన వర్గాల హక్కుల కోసం పాటుపడిన దీశాలి కార్మిక పక్షపాతి భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబుజాగ్జీవన్ రామ్ యొక్క 118 వ జయంతి వేడుకలను ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించడం జరిగింది అనంతరం అధికారులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరవలేనివి అని ఆయన దేశానికి దిక్సూచిగా నిలిచారని గుర్తు చేశారు అంబేద్కర్ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు దళిత సమాజం ఎప్పుడు మరువలేనిదని ఆయనకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్ తోపాటు మండల గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు ఎర్రోళ్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి భాను, బిఆర్ఎస్ మండల మీడియా సెక్రటరీ గ్యార దేవరాజ్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ, ఎర్రోళ్ల శ్రీహరి మాదిగ,ఇరిగి ప్రవీణ్ కుమార్ గొల్లపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు

## నాగంపేటలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మంజూరు చేసినటువంటి 5 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేశారు అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామంలో బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన నిధులతో ప్రతి గ్రామంలో ఒక పండుగ వాతావరణం లాగా గ్రామస్తులతో కలిపి భూమి పూజలు చేస్తున్నామని అన్నారు మండలంలోని కొన్ని గ్రామాలకు గతంలో నిధులు విడుదల చేయగా ఇప్పుడు మరిన్ని గ్రామాలకు నిధులు విడుదల చేయడంతో ఈ యొక్క కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రానున్న రోజుల్లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయంగా బండి సంజయ్ కుమార్ పని చేస్తున్నారని ఉన్నారు ఇట్టి నిధులు మంజూరు చేసినందుకు నాగంపేట గ్రామస్తులు బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ నాయకులు దేవేందర్ యాదవ్ రాజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ విగ్నేష్ రవీందరు మోహన్ శ్రీశైలం రమేష్ మాజీ సర్పంచ్ ఎల్లం దేవరాజు చంద్రం యాదవ్ రాజు ఎల్లం సంతోష్ తో పాటు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో పాల్గొన్న జీవన్ రెడ్డి,విప్ లక్ష్మణ్

ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని, ఆయన సేవలను కొనియాడారుజగ్జీవన్ రామ్ సమతా వాది ప్రజాస్వామ్య వాది.జవహర్ లాల్ నెహ్రూ తో సమానంగాసేవలు అందించారు.వ్యవసాయ, రక్షణ, ఏ మంత్రి పదవి చేపట్టిన ఆ మంత్రి పదవికే వన్నె తెచ్చారు.హరిత విప్లవం విజయవంతం చేయడంలో, కార్మికుల హక్కులు కల్పించ డం లో ఎనలేని కృషి చేశారు.జగ్జీవన్ రామ్ యుద్ధ నీతి తో పాకిస్తాన్ మరోసారి భారత దేశం వైపు కన్నెత్తి చూడకుండా చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ కీలక పాత్ర పోషించి, రాష్ట్ర ఏర్పాటుకు బిల్లును ఆమోదింపజేశారు.ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగ



నిర్మాత అంబేద్కర్ ఒకవైపు, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం మరో వైపు బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారుఏడాదిలోగా జగిత్యాల జిల్లాలో బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు పండుగ వేళ ట్రాఫిక్ రూల్స్ పాటించండి

**- అన్ని విధాల సాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నాం**
**- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి**



హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)రాష్ట్రం లోనే రెండో భద్రాదిగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీరామ మందిరానికి శ్రీరామ నవమి రోజు వచ్చే భక్తులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించి పండుగ సంతోషంగా జరుపుకోవాలని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగే శ్రీరామనవమి వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రీరామ నవమి రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు కనుక ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ స్వామి వారి దర్శనానికి వెళ్లాలని సూచించారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా గుడికి వచ్చే భక్తులు చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిక్ పాకెటర్స్ ఉంటారని, ముఖ్యంగా మహిళలు ధరించే ఆభరణాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా విభాగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. పండుగ సందర్భంగా పోలీస్ వారు సూచించిన విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రశాంతంగా పండగ జరుపుకోవాలని అన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారని అన్నారు. భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీ సీతరాముల కళ్యాణానికి ముస్తాబైన రామాలయం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అతి పురాతన దేవస్థానం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఇక్కడ కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తు 700 సంవత్సరాలుగా నిత్యం వెలుగుతున్న అఖండ దీపం ఇక్కడ ప్రత్యేకత ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఆలయ కమిటీ వారు ఆలయాన్ని పూల అలంకరణ తో అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు గంభీరావుపేట మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణాన్ని వస్తుంటారు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు కళ్యాణానికి వచ్చిన భక్తుల కోసం దాతలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు



# చెక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...





**- బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి.**

వేములవాడ రూరల్,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు పాటు పడదామని పేర్కొన్నారు. నేటి యువత వారి జీవితాలను తెలుసుకొని నిత్య జీవితంలో ముందుకు పోవాలన్నారు. గతంలో నుండి ప్రతి సంవత్సరం ఇక్కడికి రావడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతున్నామని తెలిపారు. పది సంవత్సరాలుగా పాడు పడ్డా మరిపెల్లి రిజర్వాయర్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వచ్చే వర్షాకాలంలో మరిపెల్లి రిజర్వాయర్లో నీటిని ఆపే విధంగా పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రిజర్వాయర్లో నీటి నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు పెరిగి మన ప్రాంతంలోని సాగునీటికి త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండయని అన్నారు.గతంలో రైతులు రోడ్ ఎక్కుతే గాని నీటి విడుదల చేసే పరిస్థితి ఉండేదని. కానీ ఒక రైతుబిడ్డగా ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కాక మునుపే నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

**- మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడేల్లి ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. అతను బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చినవారు అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ ఉన్నత పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు,



తుడుం రామ్, కొత్తపెల్లి దేవయ్య, మహేష్ ,సతీష్, అజ్మీర భాస్కర్ నాయక్, కొత్తపెల్లి బాబు తరుణ్ నవీన్ తుడుం రాములు తదితరులు పాల్గొన్నారు

# ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం..

రాయికల్ ఏప్రిల్ 5(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవంగా పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ వేద మంత్రోచ్చారణాల మధ్య జలాధివాసం ధాన్యాదివాసం వస్త్రాదివాసం పుష్పాదివాసం హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ఠ చేసి ధ్వజస్తంభం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్ గౌడ్ ,దేవాలయ కమిటీ చైర్మన్ ఓరుగంటి భూమారావు , అర్చకులు శ్రీనివాస్ గ్రామ నాయకులు కొత్త వెంకటి, అను పురం గంగాధర్ ,ముద్దం రమేష్, మక్కల సాయికుమార్, అల్లాల అంజిత్ , అనుపురంసత్యం,రమణయ్య ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్‌గా ఇంగిలే రామారావు

**- బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం.**
**- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.**

హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ గా మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంగిలే రామారావు ను నియమిస్తున్నట్లు దేవాదాయ శాఖ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదల చేసిన ప్రకటనలో ఇల్లంతకుంట దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గా రామారావును నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, స్వామివారి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వహించడానికి సాయిశక్తుల కృషి చేస్తామని నాకు ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దుద్దిల్ల శ్రీధర్ బాబు డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ఈ కమిటీ పని చేస్తుందని చైర్మన్ తో పాటు రిక్కల నారాయణ రెడ్డి, కురిమిండ్ల చిరంజీవి, అడ్ల కిషన్ రెడ్డి,గోలి రవికిరణ్,గొడిశాల పరమేశ్వర్, బొమ్మ లావణ్య, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, రెడ్డిమర్రి రామ్ రెడ్డి,కాసం నాగరాజు, కాశీనాదం,మూడేతుల మల్లేశం,జుముత్తుల మధుకర్ రెడ్డి, వీరమల్ల తిరుపతి రెడ్డి,కారింగుల రాజేందర్,13 మంది ధర్మకర్తలును నియమించారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..






తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 5భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను వీణవంక మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మామిడాలపల్లి గ్రామంలో, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బాక గ్రామంలో, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉప ప్రధాని చిత్రపటానికిపూలమాలవేసి,నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సముచిత వాది, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దళితుల అభ్యున్నతికి పోరాడిన మేధావి, దేశ ప్రజల అభివృద్ధిలో అమోఘం పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊట్ల దేవయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల మదనయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దావన్ పెల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి కి వెండి పాదుకల సమర్పణ...

రాయికల్ ఏప్రిల్ 5(తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి వెండి పాదుకలు మాలావత్ వెంకటేష్ దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధృడసంకల్పం జపం ,యోగసాధన, ఆహార నియమాలు ,సద్గురువు బోధనలు పాటించడం వలన సకల శుభాలు కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయని చెరుకు మహేశ్వర శర్మ





వివరించారు. అనంతరం దీక్షా స్వాములకు భిక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవిందుల శ్రీనివాస్ కట్కాపూర్, దావన్ పెల్లి గ్రామాలఆంజనేయస్వామి మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్

జయంతి.. రాయికల్ ఏప్రిల్ 5 (తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలేసి కమీషనర్ మనోహర్ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హైల్త్ అసిస్టెంట్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ హరీష్, రాజ్ కుమార్,ఫ్యాజ్, నరేష్,సుదర్మన్, ప్రసాద్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు...

కొడిమ్యాల ఏప్రిల్ 05.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎలగుర్తి రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఉన్నత విద్యను అభ్యసించిన విద్యా వేత్త.27 ఏళ్ల వయసులోనే బీహార్ శాసనమండలి సభ్యునిగా ఎన్నిక.1935 లో హిందూ మహాసభ సమావేశాల్లో దేవాలయాలు, తాగునీటి బావులను దళితులకు తెరవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.1937 లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. అయినప్పటికీ, నీటిపారుదల సెస్ సమస్యపై అతను తన సభ్యత్వానికి రాజీనామా చేశాడు.బీహార్ ప్రావిన్సియల్ లెజిస్లేచర్ లో పదిహేను కు పదిహేను మంది ని గెలిపించిన బాబూజీ.స్వసంత్ర్య పోరాటం చేసిన అహింసా వాది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రాజ్యాంగ విధాన పరిషత్ సభ్యుడు.అతి పిన్న వయస్సులోనే నెహ్రూ తాత్కాలిక మంత్రివర్గంలో (1946) చేరి బేబి మినిష్టర్'గా పిలవబడ్డ వ్యక్తి.మొదటి భారత కేబినెట్,కార్మిక మంత్రిగా,భారతదేశంలో అనేక కార్మిక సంక్షేమ విధానాలకు పునాది వేసిన ఘనత ఆయనది.1947 ఆగస్టు 16 న జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) యొక్క అంతర్జాతీయ కార్మిక సదస్సులో పాల్గొనడానికి హాజరైన ప్రతిష్టాత్మక ఉన్నత స్థాయి భారత ప్రతినిధి.30 ఏండ్లు,మంత్రిగా 50 ఏండ్లు,పార్లమెంట్ సభ్యుడిగా ప్రపంచ రికార్డు సృష్టించిన ఓటమి ఎరుగని మహానేత.పాకిస్థాన్ తో యుద్ధంలో దేశాన్ని గెలిపించిన వ్యూహకర్త.బంగ్లాదేశ్ కు స్వసంత్రం ప్రసాదించిన రాజకీయ తత్వవేత్త.ఇందిరాగాంధీ నియంతృత్వాన్ని ఎమర్జెన్సీ కాలంలో వ్యతిరేకించిన ధైర్యశాలి.చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారు.హరిత విప్లవం తెచ్చిన అన్నదాత.కేంద్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఆహార శాఖామంత్రిగా,కార్మిక శాఖామంత్రిగా,ఉపాధి పునరావాస మంత్రిగా,రవాణా మంత్రిగా,తంతితపాలా,రైల్వే శాఖా మంత్రిగా పలు కేబినెట్ హెూదాల్లో అనేక పదవులు అలంకరించినారు.భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా కూడా పనిచేసిన ఆయన ఈ దేశానికి ప్రధాని కాకుండా అడ్డుపడ్డాయి అగ్రవర్ణాలు అని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎలగుర్తి రవీందర్ అన్నారు.డాక్టర్ బాబు జగజీవన్ రామ్.సమానత్వం, న్యాయం మరియు బహిష్కృత వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. మనం కూడా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ సంఘ కార్యదర్శి కొత్తూరి స్వామి మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్ అంబేద్కర్ మండల ఉపాధ్యక్షుడు



దోమకొండ నర్సయ్య అధికార ప్రతినిధి నేరెళ్ల మహేష్ ప్రధాన కార్యదర్శి రామంచ లక్ష్మణ్ కోశాధికారి కోలపురం రమేష్ పర్లపల్లి ప్రభుదాస్ పర్లపల్లి ఆనందం మహంకాళి గంగయ్య దుమాల నర్సయ్య లింగాల అజయ్ ఉపాధ్యాయులు మల్లారపు రాజయ్య పెంట రాజబాబు తైదల అంజయ్య నాయకులు పడగల దేవయ్య అక్కినపల్లి అంజయ్య దుబ్బాక చందు సుంకే నరేష్ కల్లపల్లి మోహన్ వివిధ గ్రామాల నాయకులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## పేదలకు సన్న బియ్యం అందించేందుకు కేంద్రం కృషి



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా సహకారం చేసిందని బిజెపి కథలాపూర్ మండల కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్ పేర్కొన్నారు శనివారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం భూషణ్రావుపేట్ గ్రామంలో రేషన్ షాప్ వద్ద ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి బండి సంజయ్, ఫోటోలతో కూడిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గట్ల కృష్ణ, గడ్డం రాజారెడ్డి, బత్తిని నవీన్, పవన్ తదితరులు ఉన్నారు

## తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూమయ్య



రాయికల్ ఏప్రిల్ 5 (తెలంగాణ ప్రతిక):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన చిట్యాల భూమయ్య జగిత్యాల రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రధానం కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చిట్యాల భూమయ్యను జేఏసీ చైర్మన్ లచ్చి రెడ్డి మరియు మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, అల్లీపూర్ గ్రామస్తులు అభినందించారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి...

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**
**- హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్**

సిరిసిల్ల, ఏప్రిల్05,(తెలంగాణ పత్రిక)బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్పీ మహేష్ బి గితె, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ జయంతి చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు.అంతకుముందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఎస్సీ అభివృద్ధి శాఖహా ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్



కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు, ఆయా శాఖల అధికారులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపేట లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 05.భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో శనివారం నిర్వహించారు. కిష్టంపేట బస్టాండ్ ఆవరణలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి, కోమటిరెడ్డి నాగిరెడ్డి,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం, మ్యాదరి లచ్చయ్య, మొకానపెల్లి సంజీవ్ ఉగిలే శ్రీనివాస్,పోతుగంటి రఘుపతి, మొకానపెల్లి మంజుల దేవరాజు,కోమటిరెడ్డి శ్రీనివాస్, పుల్లూరి జెలందర్, పాల్గొన్నారు.

## నేడు సీతారాముల కళ్యాణం...

(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ సారంగాపూర్ 5 జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంబట్ల దుబ్బరాజన్న ఆలయ ప్రాంగణంలోని అనుబంధ శ్రీరామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా 6/4/25 శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం 11.15 గంటలకు స్వామివారి కల్యాణం జరగనుంది. కల్యాణం కోసం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. ' రామా'అనే రమ్యమైన రెండక్షరాలు సర్వకాల సర్వావస్థలలో ప్రతిధ్వనిస్తున్నదనడంలో సందేహమే లేదు. మానవుడు ఈ భవసాగరాన్ని తరించడానికి శుభదాయకమైన పలుకని జిహ్వ -జిహ్వే కాదు. తరతరాలుగా యుగయుగాలుగా భక్తుల గుండెల్లో కొలువై,సుందర సుమధుర చైతన్య రూపమై, కోట్లాదిమంది భక్తుల పూజలందుకుంటున్నాడు శ్రీరామచంద్రుడు..శ్రీరామనవమి పండుగ భారతీయులందరూ పరమ పవిత్రమైనదిగా భావిస్తారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని అతి వైభవంగా ప్రతి పట్టణంలో, గ్రామ గ్రామాన, పల్లె పల్లెనా రమణీయంగా జరుపుకుంటారు. ఇక భద్రాచలంలో లక్షలాదిమంది రాముని కళ్యాణం కనులారా తిలకించి పరవశించి పోతారు. శ్రీరాముని సేవలో తరించి ముక్తిని పొందుతారు. సీతారామ కళ్యాణం లోక జీవన హేతుకం, సకల దోష నివారణం. సర్వ సంపదలకు నిలయం సకల జనలోక సంరక్షణమే శ్రీరామనవమి పండుగ పరమార్థం.రామచరిత్ర సూర్యచంద్రులు ఉన్నంత వరకు యుగాలు మారినా, తరాలు మారినా సూర్య చంద్రులు ఈ భూమి మీద ఉన్నంతకాలం శ్రీ సీతారామ కథ ఈ ప్రపంచంలో నిలిచి ఉంటుందని సంస్కృత ఆదికవి వాల్మీకి మహర్షి శ్రీరామకతను చెబుతూ తానే స్వయంగా "యావత్ సూర్యశ్చ చంద్రశ్చ యావత్తిష్ఠతి మేదినీ" అన్నారు. శ్రీరామ నామము సకల పాపాలను పోగొడుతుందని సకల శాస్త్రాలు చెబుతున్నాయి.నవమి నాడే జననం, నవమి నాడే కళ్యాణంచైత్ర శుద్ధ నవమి నాడు పునర్వసు నక్షతంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరాముడు దశరథుని కుమారునిగా జన్మించినట్లు మనకు వాల్మీకి రామాయణం ద్వారా తెలుస్తోంది.భక్త రామదాసు చెరసాలలో ఉండిపోయిన కారణంగా పూర్వం సీతారాముల





కళ్యాణము మార్గశిర శుద్ధ పంచమినాడు జరిగినట్లుగా, అయితే తాను చెరసాల నుండి తిరిగి వచ్చాక చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీరామచంద్రుని పుట్టినరోజు వేడుకలు, కళ్యాణ వేడుకలు ఒకేసారి జరిపించారు. అదే ఈ నాటికి ఆనవాయితీగా వస్తోంది.పల్లె పల్లెనా రాముని కోవెలలుశ్రీ సీతారామ కళ్యాణము, రాముడు రావణుని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చింది శ్రీరామనవమి నాడే. ఆ మరునాడు దశమి శ్రీరామ పట్టాభిషేకం రామునికి జరిగింది. సకల లోకాల దేవతలకు శ్రీరామచంద్రుని దివ్య దర్శనం మహనీయంగా నేత్రపర్వంగా పట్టాభిషేక సమయాన తిలకించి పులకితులవుతారట. ఆంజనేయుని వేద భక్తికి మెచ్చి, హనుమ గుండెల్లో కొలువైన శ్రీ రాముని భక్త పోషణ అనన్యమైనదై పల్లె పల్లెన, గ్రామ గ్రామాన రామాలయాలు నెలకొని ఉన్నాయి.ధర్మాన్ని ప్రబోధించేదే రామావతారం:శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ఇద్దరు పరమాత్మ యొక్క పరిపూర్ణావతారాలు, శ్రీరాముడు సత్యపాలకుడు, ధర్మాచరణతప్పనివాడు, ఏకపత్నీవ్ర తుడు, పితృ, మాతృ, భాతృ, సదాచారం, నిగ్రహం, సర్వసద్గుణాలు మూర్తిభవించిన దయార్ద్ర హృదయుడు. శ్రీరాముని లోని సత్య సద్గుణాలన్నీ మానవులందరూ నిత్యజీవితంలో అలవర్చుకోవాలన్న సత్య ధర్మాన్ని, ఆదర్శ జీవన సత్యాన్ని, ధర్మాన్ని ప్రబోధించేదే శ్రీరామచంద్రమూర్తి అవతారం.శ్రీరామనవమి రోజున సీతారాముని, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, ఆంజనేయ సమేతముగా ఆరాధించి, వడపప్పు, పానకము నైవేద్యముగా సమర్పించాలి. శ్రీరామ పట్టాభిషేక కథను ఈ పుణ్యకాలంలో పారాయణం చేసినట్లయితే సర్వశుభాలు, సుఖాలు కలుగుతాయని, శ్రీరామనవమి పర్వదినం పునర్వసు నక్షత్రంలో కలిసి వస్తే మహా పుణ్య దినం. ఆ రోజు రాత్రి జాగరణ చేసి రాత్రంతా శ్రీరామ నామ జపం చేసి, లేదా వాల్మీకి రామాయణాన్ని పారాయణం చేసినచో శ్రీరామానుగ్రహం కలిగి సర్వ గ్రహదోషాలు తొలగిపోతాయని శాస్త్రోక్తి, త్యాగ య్య, భక్త పోతన, కబీర్ దాసు, అన్నమయ్య వంటి ఎందరో మహానుభావులు, వాగ్గేయకారులు శ్రీరామ సుధను తనివి తీర అలపించి గ్రోలి జన్మ సార్థకం చేసుకున్నారు. తమ జన్మ సార్థకత చెందినదిగా భావించారు.రాముడు ఆచరించిన ధర్మాన్ని పాటిద్దాం."రక్షిత జీవలోకస్య ధర్మస్య పరిరక్షితా.. రక్షితా స్వస్య ధర్మస్య సృజనస్యచ రక్షితా" ధర్మమును తెలిసినవాడు. దానిని అనుష్టించిన వాడు శ్రీరాముడు, ఏ ధర్మాన్ని శ్రీరాముడు నియమంతో పాలించి ధర్మ స్వరూపుడైనాడో, ఆ ధర్మాన్ని మనము పాటిద్దాం! అనుసరించి తరిద్దాం!! అప్పుడేకుట్రలు, కుతంత్రాలు, దోపిడి, బలాత్కారాలు, దుర్మార్గాలు, దౌర్జన్యాలు, దురాక్రమణలు లేని సర్వ శ్రేష్ట రామరాజ్యం సాక్షాత్కరిస్తుంది. సాక్షాత్ విష్ణు స్వరూపుడైన శ్రీ రామచంద్రుడు మూర్తిభవించిన కారుణ్యం, అంతటి శ్రీరామచంద్రుని కరుణ సాగరంలో పునీతులమవుదాం.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల ఇప్పపెల్లి గ్రామం లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు పూలమాలవేసి నివాళులర్పించారు జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. అతను బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చినవారు అతను బాబూజీగా ప్రసిద్ధుడు.

## వేములవాడ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి జింక శ్రీధర్...

వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త మరియు దేశ మాజీ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషిస్తూనే సామాజిక సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి సామాజిక సమానత్వం కోసం వారు చేసిన పోరాటాన్ని స్ఫూర్తి మరువలేమన్నార్ను. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వేములవాడ పట్టణంలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేసి నేటి యువతకు మహనీయుని స్ఫూర్తి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అణగారిన వర్గాల నుండి దేశ ఉప ప్రధానిగా ఎదిగిన విధానం నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరుకున్నారు. ఈ



కార్యక్రమంలో బహుజన సేన రాజన్నసిరిసిల్ల ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజు, జింక శ్రీకాంత్, ముద్రకోల గణేష్, నేదురి శ్రీకాంత్, అలువాల రాము, పొత్తూరి మనోహర్, లక్కే దినాకర్, మల్లారం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల ఇప్పపెల్లి గ్రామం లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు పూలమాలవేసి నివాళు లర్పించారు జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. అతను బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చినవారు అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ ఉన్నత పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కిషన్, జలంధర్, చిన్న నరసయ్య, రాజిరెడ్డి,



తదితరులు పాల్గొన్నారు

# దళిత ఎమ్మెల్యేలలో రెండవ స్థానంలో మేడిపల్లి సత్యం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**



చొప్పదండి తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 05.పీపుల్స్ పల్స్ నిర్వహించిన సర్వేలో దళిత ఎమ్మెల్యేల పనితీరులో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలవడం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు వ్యక్తిగతంగా కోలుకోలేని ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో కుటుంబం కన్నా నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే మొదటి ప్రాధాన్యత అంశంగా భావించి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారన్నారు. తన దుఃఖాన్ని గుండెల్లోనే దిగమింగుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జెట్ స్పీడ్ తో తీసుకెళ్తూ, ఎందరో అభాగ్యుల కంటనీరు తుడుచుకుంటూ ఇంటి పెద్ద కొడుకులా ఓదార్పు అందిస్తున్న మనసున్న నాయకుడన్నారు. ఇలాంటి గొప్ప వ్యక్తి నాయకత్వంలో పనిచేయడం పట్ల చాలా సంతోషంగా ఉందని రాబోవు రోజుల్లో వారి నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉ ంటుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా దోసల రామచంద్రం**

కంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దోసలగూడెంలో నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దోసల రామచంద్రం ఉపాధ్యక్షులుగా దోసల రాజనర్సు ప్రధాన కార్యదర్శిగా టేకుమల్ల స్వామి కోశాధికారిగా తోడేటి చంద్రం సలహాదారులుగా బరిగెల రాజు బరిగేల సురేష్ మద్దెల బాలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం హాజరయ్యారు ముందుగా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది మనమీద జరుగుతున్న దాడులు వర్గీకరణ విషయంలో మనమందరం ఏకతాటి మీదకు వచ్చి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే విధంగా మన హక్కులను కాపాడుకోవాలని వారికి సలహా సూచనలు ఇచ్చారు అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మన జాతి మనుగడలను కాపాడాలని ఐక్యమత్యంతో మనమందరం పోరాటం చేస్తేనే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని కార్యవర్గాన్ని ఉద్దేశించి



మాట్లాడడం జరిగింది నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని మాకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు దోసల శ్రీనివాసరావు బరిగెల జీవన్ మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిదీ పిట్ల రఘు దోసల శంకర్ లక్కం నాంపల్లి దోసల ప్రేమ్ కుమార్ తలారి బాలరాజు టేకుమల్ల కిషన్ ఎడ్ల స్వామి పరశురాములు దేవల చంద్రం బరిగెల అనూజ్ కుమార్ దుబాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళు లర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు..

**- నేటి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి..**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతినిపురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలో జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త , అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన , భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు మర్చిపోలేనివన్నారు. దేశం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన ఆలోచన , విధానాలతో చరిత్రలో నిలిచిపోయారన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్, శక్తి కేంద్రం, గ్రామాలు మండలాలు, జిల్లాలతో పాటు ప్రతి కార్యకర్త ఇంటిపై పార్టీ జెండా



ఎగరవేయాలని తెలిపారు. అలాగే ఆరవ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నిర్దేశించిన అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ. తణుకు సాయి కృష్ణ. చాడ ఆనంద్. నేదునూరి అనిల్. బొడ్డు అశోక్. . అరవింద్ .తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన నేత జగ్జీవన్ రామ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5 :మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర కార్మిక వ్యవసాయ రక్షణ శాఖ మంత్రి పదవులు చేపట్టడంతో పాటు ఉప ప్రధానిగా సేవలు అందించిన జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకులు, వారు స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఈ దేశంలో జీవిస్తున్న ప్రజలందరూ సమాన హక్కులు అనుభవించడానికి దోహదపడిన వ్యక్తి, ఆ మహానేతను స్మరించుకుంటూ వారి ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ



సాధన కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులమైన మేమంతా నిరంతరం కృషి చేస్తామని, వారి ఆశయాలను అందిపుచ్చుకున్న వారి కుమార్తె మీరా కుమారి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్,కర్రసత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, పంజాల స్వామి శ్రీరాముల రమేష హసీనా, కవిత,జ్యోతి రెడ్డి, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్ర






గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిందాన్ పాదయాత్ర శనివారం రోజున ప్రారంభించారు నాయకులు మాట్లాడుతూ ఏఐసీసీ, పిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలు ప్రారంభమయ్యాయి.మన దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలకు సంబంధించిన కుల గణనను పూర్తిచేసి దేశంలో ఒక రోల్ మోడల్ గా నిలిచింది.ఎస్సి వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి బిల్లు ఆమోదింప చేయడం జరిగింది.బిజెపి ప్రభుత్వం లోక్ సభలో రెండు చట్టాలను రాజ్యాంగ సవరణ జరిపి షెడ్యూల్ 9 లో చేర్చాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు పోతుంది.దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది రాజీవ్ వికాస్ పేరుతో త్వరలోనే నిరుద్యోగులకు ఉపాధి కల్పించబోతుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రజాపాలనలో ముందుకు సాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ ఏఎంసి చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మ%శీ%డ్లు ఏఎంసి వైస్ చైర్మన్ అంజిరెడ్డి యువజన మండల అధ్యక్షులు గంగి స్వామి నర్సింలు రాజనర్సు ప్రభాకర్ రాజ్ వీర్ మహేష్ భాస్కర్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు

# గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5:వీసా ఇప్పించి విదేశాలకు పంపిస్తామన్న మాయ మాటలకు మోసపోయిన గల్ఫ్ బాధితులకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ అండగా నిలిచారు . వివరాల్లోకి వెళితే బతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఆసరాగా చేసుకుని , నిరుపేదల దగ్గర మూడు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి , వాళ్లందరినీమోసం చేసి, గత నాలుగైదు సంవత్సరాలుగా ముఖం చాటేసి తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన కుర్మా మోజెస్ పై అక్కడి పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దు బాల శ్రీనివాస్ కేసు పెట్టించి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ లోని మధురానగర్ రైల్వే సొసైటీకి చెందిన కుర్మా మోజేష్ విజయవాడ లో యూనివర్సల్ ట్రావెల్స్ సంస్థ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2019 నుండి 2023 మధ్యలో అనేకమంది నిరుపేదలను విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 10 లక్షలు వసూలు చేసి , నేటికీ పంపించకుండా బాధితులకు కనిపించకుండా తప్పించుక తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో



కరీంనగర్ చెందిన బాధితులు తనను సంప్రదించడంతో కర్మా మోజస్ ఆచూకీ కోసం వెతికి అతనిపై విజయవాడలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిందితునిపై తగిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం అండగా నిలిచిన దుబ్బాల శ్రీనివాస్ కు బాధితులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు .

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్







**- గంజాయి రహిత తెలంగాణ రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు.**
**- క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.**

వేములవాడ,ఏప్రిల్,5, తెలంగాణ పత్రిక. శనివారం వేములవాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజన్న జిల్లా ప్రీమియం లీగ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు.యువత కబడ్డీ కోకో వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వ్యక్తులను కౌన్సెలింగ్ ద్వారా మార్చే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలని ఎలక్షన్ కు ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిత్యం బిజీగా ఉండే డాక్టర్లు,లాయర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు, పాత్రికేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు అంతా ఒక చోట కలసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు..వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

# పరిపాలనదక్షుడు,సంఘసంస్కర్త బాబుజగ్జీవన్ రాం

**- మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 05.చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిపాలనదక్షుడు, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, ఉప ప్రధానిగా తన పరిపాలనదక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మేనేజర్ ప్రశాంత్ కుమార్ జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు



# జలపతి తండా నుండి కిష్టంపేట వరకు పాదయాత్ర





చందుర్తి మండలం,తెలంగాణ పత్రిక,ఏప్రిల్ 05.రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా శనివారం చందుర్తి మండలం జలపతి తండా నుండి కిష్టంపేట గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. చందుర్తి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ.. మొదట సనుగుల గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించమన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసాడు.పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అని తెలిపారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సమ్మిదాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు. గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ కో ఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, రుద్రంగి కమిటీ మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు లచ్చి రెడ్డి, కిష్టంపేట మాజీ సర్పంచ్ లు కోమటి రెడ్డి సత్తి రెడ్డి,బాణాల గంగారెడ్డి, కిష్టంపేట ఎంపీ టిసి మొకాన పెల్లి మంజుల దేవరాజు, చందుర్తి మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్, బండపల్లి మాజీ సర్పంచ్ మల్లేశం,నాయకులు పులి సత్తయ్య, బాణాల లక్ష్మారెడ్డి, మ్యాదరి లక్ష్మి రాజం, పోతుగంటి రఘుపతి,పోతుగంటి రంజిత్,కోమటి రెడ్డి శ్రీనివాస్, నాగిరెడ్డి, భైరగోని గోపి, పుల్లూరి జెలెందర్, కొమ్ము నారాయణ, మొకానపెల్లి సంజీవ్, కానుకరాజు, బీరయ్య,ముస్కు మల్లారెడ్డి, పాల్గొన్నారు.

# ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ను సన్మానించిన జర్నలిస్టులు

హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట దేవస్థానం కమిటీ చైర్మన్గా నూతనంగా నియామకమైన ఇంగిలి రామారావు ని శనివారం సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ యూసుఫ్, అంకూస్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఫజల్ రహమాన్ శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన మిత్రుడు దేవస్థానం చైర్మన్ గా ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ బాబు. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# కొడిమ్యాలలో శ్రీ సీతరాముల కల్యాణానికి ముస్తాబైన రామాలయం

కొడిమ్యాల ఏప్రిల్ 05. తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అతి పురాతన దేవస్థానం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఇక్కడ కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తు ఇక్కడ ప్రత్యేకత ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఆలయ సేవా సభ్యుల వారు ఆలయాన్ని కాషాయం తోరణాలతో లైట్లతో మెరిసిపోతున్న రామాలయం పూల అలంకరణ తో అద్భుతంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు కొడిమ్యాల మండలం తో పాటు చుట్టుపక్కల మండలాల జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణానికి వస్తుంటారు వచ్చే భక్తుల కోసం ఆలయ సేవా సభ్యులు వారు అన్ని ఏర్పాట్లు చేశారు కళ్యాణానికి వచ్చిన భక్తుల కోసం దాతలు సహాయ సహకారాలతో ప్రతి



సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు

# రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం సర్వం సిద్ధం...

**- డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ**



హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల కొరకు వైద్య శిబిరం కు అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి అయినట్లు తెలుపుతూ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు వైద్య శిబిరం షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తారని అందుకు తగ్గట్టు వైద్య సిబ్బందిని డిప్యూటేషన్ పై వైద్య శిబిరంకు కేటాయించడం జరిగిందని ఈ శిబిరంలో ముఖ్యంగా స్నేక్ బైట్ వ్యాక్సిన్,డాగ్ బైట్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్, మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని అలాగే ఎన్ సి డి స్క్రీనింగ్ మరియు అబా కార్డ్స్ జనరేట్ చేయడం జరుగుతుందని శుక్రవారం సభ మరియు ఆరోగ్య మహిళా కార్యక్రమం, టిబి గురించి జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ అవగాహన కల్పిస్తారని 108 సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఎవరికైనా అనుకోని ప్రమాదం జరిగితే వారికి ప్రథమ చికిత్స చేసి అవసరం మేరకు పై ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని భక్తులకు ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తితే వారికి వైద్య పరీక్షలు చేసి అవసరమేరకు మందులు ఇవ్వడం జరుగుతుందని ఈ వైద్య శిబిరం ను భక్తులందరూ సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,సూపర్వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూరంపేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ

కొడిమ్యాల ఏప్రిల్ 05. తెలంగాణ పత్రిక.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కొడిమ్యాలలో గురువారం రోజున ప్రారంభించిన సందర్భంగా శుక్రవారం నుండి అన్ని గ్రామాల్లో సన్న బియ్యం పంపిణిని డీలర్లు ప్రారంభించారు.సూరంపేటలో గల స్థానిక డీలర్ లౌద్య తిరుపతి సన్నబియ్యం పంపిణి చేయగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అల్లేశ్వరి గణేష్ సన్న బియ్యం కార్యక్రమానికి ప్రారంభించారు గ్రామస్థులు మొదటిసారి రేషన్ షాప్ లో సన్నబియ్యం రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు



అల్లేశ్వరి గణేష్ చారి, గ్రామ అధ్యక్షులు దాసరి లక్ష్మణ్, నేరెళ్ల మహేష్ గౌడ్, బొజ్జ స్వామి, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాహాయం

హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య అను కార్మికుడి తల్లి మరణించినందున, శనివారం రోజున ఆయన ఇంటికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మరియుమండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు వెళ్లి పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏండిగా రవీందర్రావు, లద్దనూరు కుమార్ మరియు కమిటీ సభ్యులు కోశాధికారి, మేక మల్ల రాము, సమ్మయ్య చేతికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల



సారయ్య, కమిటీ సభ్యులు, రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం





**- కళ్యాణ మహెూత్సవ వేడుకలో పాల్గొననున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5:శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి శ్రీ మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహెూత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. నేడు ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహెూత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. ముగ్గురు అమ్మవార్లతో మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీతో పాటు పుర ప్రముఖులు పాల్గొననున్నారు. కేవి శర్మ శిష్య బృందంచే సంగీత విభావరి కూడా నిర్వహించనున్నారు. సమస్త భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని, స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**- తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.**

హుజురాబాద్ ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక)తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో స్థానిక జమ్మికుంట మండలంలోని కోరపల్లి రోడ్డులో గల మార్కెట్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన భారత దేశ మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఈ సందర్భంగా నాయకులు రాచపల్లి వంశీ పులాల నరేష్ రాచపల్లి సాగర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం భారతదేశంలోని ప్రజలకు కావాల్సిన సేవలను అందించారు అలాగే ప్రజలు ఆయన మార్గంలో నడిచి ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని కోరారు అలాగే జమ్మికుంట లోని కోరపల్లి రోడ్డు లోని వ్యవసాయ మార్కెట్ గల కామాన్ వద్ద మాజీ ఉప ప్రధాని అయిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఈ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అయిన వోడితెల ప్రణవ్ బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్



యువజన సంఘం నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి వంశీ జిల్లా ఉపాధ్యక్షులు పులాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు తరుణ్ కుమార్, రాచపల్లి అశ్విన్, గరిగంటి శ్రీధర్, కుక్కల రమేష్, గరిగంటి లింగమూర్తి, ముంజల రాజేష్, కొలిపాక శ్రీను, గరిగంటి వాసు, గరిగంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 5.భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను భీమరం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని చిత్రపటానికిపూలమాలవేసి,నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సముచిత వాది, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, దళితుల అభ్యున్నతికి పోరాడిన మేధావి, దేశ ప్రజల అభివృద్ధిలో అమోఘం పాత్ర ఉందన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. అతను బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చినవారు అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ ఉన్నత పదవులు



నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కరపత్రం ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి

మల్లాపూర్ ఏప్రిల్ 05 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోనీ రేగుంట గ్రామములో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల రేగుంట ప్రధానోపాధ్యాయులు రూపొందించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని గౌరవ జిల్లా విద్యాధికారి రాము నాయక్ సార్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో రేగుంట పాఠశాలకు చెందిన కరపత్రాన్ని తయారు చేయడం చాలా అభినందనీయం. విద్యార్థుల సంఖ్యను పెంచి మరియు పాఠశాల అభివృద్ధికి, పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి మల్లాపూర్ మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి , మాజి మండల విద్యాధికారి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్ , రేగుంట పాఠశాల



ప్రధానోపాధ్యాయుడు డి. శంకర్ బాబు మరియు జిల్లా వివిధ సంఘాల నాయకులు ఆనందరావు, రాంచందర్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్.

## రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్జివన్ రామ్ కు నివాళులర్పించిన కొత్వాల.పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం, వారి బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన మహెూన్నత వ్యక్తి జగ్జివన్ రామ్ అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు.ప్రముఖ స్వతంత్ర సమరయోధుదు, మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జివన్ రామ్ జయంతిలి సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు,నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట కలిగిన జగ్జివన్ రామ్ విగ్రహానికి, కొత్వాల,తోపాటు కాంగ్రెస్ నాయకులు,పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు,ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ సామజిక సమానత్వం కోసం, దేశ స్వతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జివన్ రామ్ అని అన్నారు. కుల రహిత సమాజం కోసం పాటు బడిన నిజమైన దేశ నాయకులు జగ్జివన్ రామ్ అని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్, నాయకులు దండోరా శ్రీను, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై.వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాం రెడ్డి, పైడిపల్లి



మహేష్, కాపర్తి వెంకటాచారి, దేవి లాల్, భట్టు మురళి, కందుకూరి రాము, ఎస్.కె చాంద్ పాషా, కాపా శ్రీను, ఉండేటి శాంతివర్ధన్, ఎస్.కె, బాషా, డిష్ నాగేశ్వరరావు, తదితరులుహొపాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 5): శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. "శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.



# అశ్వారావుపేట మండలంలో 1,82,50,000/- ఎస్సీ సబ్ ప్లాన్ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా అచ్యుతాపురం గ్రామస్తుల మధ్య జయంతి వేడుకలు నిర్వహించి సామాజిక న్యాయం కోసం విశేష కృషిచేసిన ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించారు అశ్వారావుపేట మండలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఒకకోటి ఎనభై రెండు లక్షల యాభైవేల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అచ్యుతాపురం ఎస్ సీ కాలనీ మరియు నారంవారిగూడెం ఎస్సీకాలనీలలో నలభై లక్షలతో మంజూరైన సీ.సీ రోడ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని ముఖ్యంగా పేద మధ్య తరగతి ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు త్వరలోనే నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి గ్రామానికి అందిస్తామని పేర్కొన్నారు ఆయా గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి తన ద్వారా మెరుగైన వైద్యం అందిస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్ , ఏ ఈ అక్షిత , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్ , పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్ , మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు , జూపల్లి రమేష్ , సుంకవల్లి వీరభద్రరావు , జూపల్లి ప్రమోద్ , మిండా హరి , వేల్పుల సత్యనారాయణ , గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు చంద్రశేఖర్ , వేముల నాగేశ్వరరావు , కార్యదర్శులు దారబోయిన వెంకటమ్మ , రమేష్ , ఇనుగంటి హరిబాబు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం ఎమ్మెల్యే జారె



తెలంగాణ పత్రిక దమ్మపేట ఏప్రిల్ 5 అశ్వారావుపేట మండలం కోయరంగాపురం గ్రామంలో ఐటీడీఏ ద్వారా స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు పదిలక్షలు తో నిర్మించిన బ్రిడ్జ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం నారాయణపురం ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన 10 సీ.సీ రోడ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ అధిక నిధులు కేటాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఈ ఐదేళ్లలో అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం విశేషంగా కృషి చేయడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని రాబోయే రోజుల్లో పేర్కొన్నారు. పంచాయతీరాజ్ డీఈ శ్రీధర్ , ఏ ఈ అక్షిత , ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , మండల స్పెషల్ అధికారి ప్రదీప్ కుమార్ , పంచాయతీరాజ్ మండలాధికారి సోయం ప్రసాద్ , మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు , జూపల్లి రమేష్ , సుంకవల్లి వీరభద్రరావు , జూపల్లి ప్రమోద్ , చిన్నంశెట్టి సత్యనారాయణ , మిండా హరి , వేల్పుల సత్యనారాయణ , గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు లక్ష్మణ కుమార్ , జల్లి అర్జున్ , ధర్మల వెంకటేష్ , చిలకలగండి ముత్యాలమ్మ అమ్మ వారి దేవస్థాన చైర్మన్ నరాల శ్రీనివాసరావు ,శ్రీను , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కైకొండాయిగూడెం రైల్వే కాలనీ రోడ్ల దుస్థితిని పరిష్కరించండి...

## రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సీసీ రోడ్లు,సైడ్ రైల్లు నిర్మించండి..కలెక్టర్ మా మొర ఆలకించండి..రైల్వే కాలనీవాసుల విజ్ఞప్తి.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 5): ఖమ్మం పట్టణంలోని పేరుకు నెంబర్ వన్ డివిజన్ అయిన కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో రోడ్ల దుస్థితి అద్వానంగా ఉంది.గత వర్షాకాలంలో ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నటువంటి ప్రజలు నానారకాలుగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు.రానున్న వర్షాకాలం నాటికైనా సిసి రోడ్లు సైడ్ డ్రైన్లు నిర్మాణాలు చేపట్టి తమ ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఒకపక్క రోడ్ల పరిస్థితి సైడ్ ల పరిస్థితి అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో,రైల్వే కాలనీ మూడో లైన్ లో మరికొన్ని ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు అతి తక్కువ ఎత్తులో ఉండటంతో చెట్లను పెంచుకునే అవకాశం లేక ఇండ్ల ముందు ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.పచ్చదనం పరిశుభ్రత తో పాటు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లనే నినాదాలు ప్రభుత్వాలు చెప్పుతున్నప్పటికీ కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో మాత్రం గతంలో ఇల్లు నిర్మాణాలు చేపట్టేటప్పుడు సంబంధించినటువంటి బిల్డర్లు ఏర్పాటు చేసినటువంటి కరెంటు స్తంభాలను యధాతధంగా కొనసాగించటం వలన తక్కువ ఎత్తులో స్తంభాలు ఉండి కరెంటు తీగలు చేతికందే పరిస్థితులు ఉండటం వల్ల లక్షలాది రూపాయలు వేచించి ఇండ్లను కొనుగోలు చేసి మరికొందరు ఇండ్లను నిర్మించుకున్న వారికి కనీసం ఇండ్ల ముందు చెట్లు పెంచుకునే దుస్థితి కనిపించడం లేదని తద్వారా ఆక్సిజన్ తీసుకునే పరిస్థితి లేక తీవ్రమైన అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో అనేకమార్లు ప్రజాప్రతినిధులను అధికారులను ముఖ్య నాయకులను కలిసి ఈ ప్రాంతంలోని ముఖ్యులు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణం కోసం సిసి రోడ్లు అభివృద్ధి కోసం విజ్ఞాపన చేసినప్పటికీనేటి వరకి పరిష్కారం లభించడం లేదని ప్రధానంగా రైల్వే కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ఈ నేపథ్యంలో ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ పాలేరు నియోజకవర్గంలో ఉండటం వల్ల రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యాం వహిస్తున్నటువంటి ఏరియా కావటంతో ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే స్వయంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ద్వారా మాత్రమే జరగాల్సి ఉంది.అయినప్పటికీ ఎన్ని మార్లు మీడియాలో కానీ పత్రికల్లో కానీ ఈ ప్రాంతంలోని రోడ్లు సిసి రోడ్లు సైట్ ట్రైన్లు ఇతర మౌలిక సదుపాయాల పైన కథనాలు ఇచ్చినప్పటికీ ప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఈ ప్రాంత వాసులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.కనీసం ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోయినా మంచి అధికారిగా గుర్తింపు ఉన్నటువంటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో



సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.గత సంవత్సరం నుండి కూడా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు మరికొన్ని రోజుల్లో వర్షాకాలం సమీపిస్తుండటంతో రోడ్ల పరిస్థితి సీసీ రోడ్లు సైడ్ రైన్లు పరిస్థితి అద్వానంగా ఉండటంతో దోమలు బెడదతో పాటు కాలు బయట పెట్టాలంటే ఎట్లా ప్రయాణాలు చేయాలని ఈ ప్రాంతంలో ఎలా నివాసాలు ఉండాలని ప్రజలు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు.మారుతున్న ఆధునిక టెక్నాలజీలో కనీసం గ్రామీణ ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లు సైడ్ రైన్లు నిర్మాణాలు లేకుండా లేని పరిస్థితుల్లో హైదరాబాదు తర్వాత అత్యంత కీలకమైనటువంటి అభివృద్ధి చెందుతున్నటువంటి ఖమ్మం మహానగరంలో ప్రధానంగా నెంబర్ వన్ డివిజన్ అయినటువంటి కైకొండాయిగూడెం రైల్వే కాలనీలో ప్రధానమైనటువంటి ఒకటో డివిజన్లో దుస్థితి ఈ విధంగా మౌలిక సదుపాయాలతో పాటు రోడ్ల పరిస్థితి సైడ్ రైలు పరిస్థితి ఉండటంతో మంత్రులు ఉన్నతాధికారులు ప్రధానంగా మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ ఒక్కసారి ను ఆలకించి ఈ ప్రాంతంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఈ ప్రాంత వాసులను సమీకరించి ఆందోళనకు సిద్ధమవుతామని దానికి ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రాంతం నుండి ముందుకు రావాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.రానున్నటువంటి ఎన్నికల్లో తమ సమస్యల పరిష్కరించినటువంటి ప్రజాప్రతినిధులకు అధికారులకు ఓటు కోసం వచ్చినప్పుడు తమ ఏంటో తెలియజేస్తామని ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించి చిన్నపిల్లలు వృద్ధులు ముసలి వాళ్లు ఉద్యోగులు వ్యాపారులు అనేక వర్గాల ప్రజలు ఏ ప్రాంతంలో నివాసాలు లక్షలాది రూపాయలు పెట్టి ఇండ్లు నిర్మాణాలు చేసుకొని జీవిస్తున్నారు వారు ఆవేదన అర్థం చేసుకొని తక్షణమే ఈ ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞాపన చేస్తున్నారు.

# హ్యూమన్ రైట్స్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 5): మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా కమిటీ వారు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకను ఖమ్మం నగరం స్థానిక బతుకమ్మ సర్కిల్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఖమ్మం జిల్లా కార్యాలయంలో చైర్మన్ సంకా గణేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త, బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించి దేశానికి సేవలు అందించి 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. మొట్టమొదట 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర సెక్రెటరీ మోటపోతుల బాబురావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల రవి, మహిళా చైర్మన్ సుజాత, సెక్రటరీ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, మీడియా చైర్మన్ గుర్రం మనోజ్, జాయింట్ సెక్రటరీ నీరుడు రాంబాబు, గుమ్మడి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 5): భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకుంన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు.సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, %=×% కామరాజు ,సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.



# రామలయానికి శంకు చక్రం బహుకరణ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక శ్రీరామ నవమి సందర్భంగా మండల పరిధిలోని రాజపురం గ్రామంలో గల రామాలయానికి ఆలయ చైర్మన్ చిలుకూరు ఉపేందర్ రెడ్డి,సరోజిని దంపతులు 18 వేలు విలువ గల శంకు చక్రాన్ని ఆలయ అర్చకులు ముదువర్తి వెంకట నరసింహా చార్యులు సమక్షంలో ఆలయానికి బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ రామాలయ అభివృద్ధి కోసం గతంలో ఎన్నో వస్తువులను బహుకరించడం జరిగింది అని ఇప్పుడు గ్రామంలో శ్రీరామ నవమి జరుగుతున్న సందర్భంగా ఊరేగింపు చేసేటప్పుడు కావాలసిన ఇత్తడి శంకు,చక్రం బహుకరించడం చాల సంతోషంగా వుందని అన్నారు.ఆలయ చైర్మన్ గా ఉంటూ ప్రతి సంవత్సరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు రామాలయానికి ఏదో



ఒక రూపంలో ఆర్థిక సహాయం చేస్తున్నారు అని గ్రామ ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# పేదవాడి కడుపు నింపడమే బిజెపి లక్ష్యం

– నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ ఊరుకొండ ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామంలో శనివారం రోజు బిజెపి మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ విచ్చేసి ఉర్కొండపేట నర్సంపల్లి గ్రామాలలో రేషన్ షాపులని సందర్శించారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాలుగా కష్టకాలంలో క్లిష్ట పరిస్థితుల్లో కరోనా సమయంలో కూడా పేదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత రేషన్ని ప్రవేశపెట్టడం జరిగిందని. అదేవిధంగా ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. కేంద్రం ఇచ్చే వాటా 40 రూపాయలు అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా 10 రూపాయలు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరో గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆ తప్పుని కప్పిపుచ్చుకోవడానికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను తప్పుదారి పట్టించడానికి ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టారని. ఆయన అన్నారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి గ్రామంలోని ప్రజలకు తెలుసు అని అన్నారు మీరు ఎన్ని మాటలు చెప్పిన వచ్చే స్థానిక ఎలక్షన్లో బిజెపిదే ఘన విజయమని ఆయన స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ ఆలోచన ప్రతి పేదవాడి ఆకలి తీర్చాలని కడుపు నిండాలని ఆయన



ఆలోచనలో భాగంగానే ఉచిత రేషన్నీ ప్రవేశపెట్టారని.పేదవాని ఇంట్లో సన్న బియ్యం ఉండాలి.. పేదవాడి కడుపు నింపాలి ప్రతిరోజు పేదవాడికి పండగ కావాలీ అనేది బిజెపి ఆలోచన అని అన్నారు. ఉచిత రేషన్ సన్న బియ్యం ఇస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఊరుకొండ పేట నర్సంపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీజేవైఎం యువ నాయకులు టీ అరవింద్ గౌడ్,తెలంగాణ బిజెపి యువ నాయకుడు దివాకర్ గౌడ్. బిజెపి మండల సీనియర్ నాయకులు తాడెం చిన్న.నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాఘవేందర్ . బీజేవైఎం నాయకుడు హరీష్ యాదవ్ బిజెపి బీజేవైఎం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# పోడు భూములపై భూస్వాముల కన్ను !
# పేరుకే గిరిజనలు భూమంతా బడా బాబుల వశం ?

## - కష్టం ఒకరిది ప్రతిఫలం మరొకరిదిల కనిపిస్తున్న వైనం!-భారీ విద్యుత్ మోటార్లతో వాణిజ్య పంటలు !-పైసా ఆశ కల్పించి కౌలు కు తీసుకుంటున్న బడాబాబులు.

అశ్వరావుపేట ఏప్రిల్ 5 (తెలంగాణ పత్రిక) నియోజకవర్గానికి కేంద్ర బిందువు అయిన అశ్వరావుపేట మండల పరిధిలోని అమాయక గిరిజన మాటన కొందరు పోడు భూములపై భూస్వాములు కన్ను వేసి భారీ స్థాయిలో కార్పొరేట్ వ్యవసాయాలను కొనసాగిస్తున్నారు గిరిజనుల పేరుతో వందలాది ఎకరాల భూములను తమ సైజుల్లో వ్యవసాయం కొనసాగిస్తూ బాహుబలి మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ కోట్లను గడిస్తున్నారు అమాయక గిరిజనులకు మాత్రం అరకొర పైసలను అంటగట్టి భూములను వ్యవసాయానికి అనువుగా మార్చేస్తున్నారు ఫారెస్ట్ అధికారులతో సమస్యలు ఏర్పడితే తక్షణమే గిరిజనులను అధికారులపై దాడికి దిగే విధంగా ప్రేరేపిస్తూ అవసరమైతే దాడులు ప్రతి దాడులు సైతం నిర్వహించడానికి కూడా సిద్ధపడుతున్నారు. అంతేకాకుండా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్న సందర్భంలో ముందుగా పోలీస్ స్టేషన్ కు కూడా వీరే సమాచారం అందించి గిరిజనుల పక్షాన నిలబడి అధికారులను దోషులుగా తేల్చేందుకు రాజకీయాన్ని రంగు పోస్తున్నారు నిజానికి పోడు భూములలో వ్యవసాయాన్ని కొనసాగించేది కేవలం గిరిజనలే ఇటువంటి పోడు భూములలో ఎలాంటి యంత్రాలతో గాని వ్యవసాయం కొనసాగించరాదు అయినప్పటికీ భారీ యంత్రాలను రాత్రి సమయాలలో పోడు భూములలో ఉపయోగించి భూములను సదనం చేసి యదేచ్ఛగా కార్పొరేట్ వ్యవసాయానికి శ్రీకారం చుడుతున్నారు. ఎంతటి అగత్యానికి పాల్పడుతున్న వీరిని అధికారి యంత్రాంగం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉండటం ప్రధాన కారణం రాజకీయ నాయకుల ఒత్తుల్లే వేలకొద్దీ ఎకరాల భూములలో కార్పొరేట్ వ్యవసాయాలకు నాంది పలుకుతున్నారు.

**బాహుబలి విద్యుత్ మోటార్లతో నీరు సరఫరా !**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో పట్టణానికి చెందిన ఓ భూస్వామి వేల ఎకరాల భూముల్లో బాహుబలి విద్యుత్ మోటార్లను ద్వారా నీటిని సరఫరా చేసి వేల ఎకరాలలో వాణిజ్య పంట అయిన పొగాకు వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు పేరుకే పోడు భూములు కానీ భూములు మొత్తం పట్టణానికి చెందిన ఓ భూస్వామి చేతిలోనే కొనసాగించటం మండలంలోని సంచలన సూచిస్తుంది నిజానికి కార్పొరేట్ వ్యవసాయం చేయాలంటే లక్షలతో కూడుకున్న వ్యవస్థ కానీ ఆ భూస్వామి కోట్ల రూపాయలను దండుకునేందుకు కొత్త ప్రణాళికను రూపకల్పన






చేసి తమ సొంత వ్యవసాయ బావి నుండి భారీ పైప్ లైన్లు భూగర్భంలో ఏర్పాటు చేసి యదేచిగా పోటు భూములకు నీటిని సరఫరా చేసి కార్పొరేట్ వ్యవసాయాన్ని కొనసాగిస్తూ వాణి పంటైన పొగాకును వేల ఎకరాలలో పండించి యదేచ్ఛగా కోట్లు గడిస్తున్నారు.

**పేరుకే గిరిజనలు భూమంతా భూస్వామి చేతిలోనే ?**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో పోడు భూములు సుమారు వేల ఎకరాలు కలిగి ఉన్నాయి ఇటువంటి భూములు ఓట్లపల్లి, తిమ్మాపురం వంటి ప్రాంతాలే కాకుండా చుట్టుపక్కల ఉన్న గిరిజనుల సైతం ఫారెస్ట్ భూములను వ్యవసాయంత్ర భూమి గా మార్చేందుకు అనేక సంవత్సరాలుగా పోరాటం చేసి వ్యవసాయానికి అనువుగా మార్చడం జరిగింది. దీనిని అణువుగా చూసుకున్న ఓ భూస్వామి వేల ఎకరాల భూములకు నీటి సరఫరా చేసి వాణిజ్య పంట అయిన పొగాకును పండించేందుకు రంగం సిద్ధం చేశాడు దీనికి ఆయా గ్రామంలో ఉన్న గిరిజనుల చేత ఎకరానికి 2000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు అంటగట్టి వారి వద్ద నుంచి కౌలు రూపంలో భూములను లీజుకు తీసుకొని కార్పొరేట్ వ్యవసాయం కొనసాగించేందుకు భూములను తమ స్వాధీనంలోనే ఉంచుకోవడం కోసం మెరుపు.పొగాకు ఉడికించేందుకు అడవి కలపే వాడకం !

మండల పరిధిలోని ఓట్లపల్లి సమీపంలో ఉన్న తిమ్మాపురం గ్రామ సమీపంలో ఓ భూస్వామి కార్పొరేట్ వ్యవసాయంలో వాణిజ్య పంట పొగాకును పండించిన పిమ్మట ఉడికించేందుకు అడవి కలపనే వాడటం సంచలనం సృష్టిస్తుంది ముందస్తు ప్రణాళిక ప్రకారం పంట పండించిన పిమ్మట ఉడికించేందుకు వంట చెరుకు( అడవి కలప) ను గత ఎనిమిది నెలలుగా ఓ రహస్య ప్రదేశంలో భారీ స్థాయిలో నిల్వలు చేసి దానిని తరలించి వాణిజ్య పంటను ఉడికించేందుకు సిద్ధపడినట్లు తెలుస్తుంది.

**భూస్వామి పేరు చెబితే గ్రామాలలో ఆడలేనటా !**

తిమ్మాపురం గ్రామంలో చేస్తున్న అత్యాధునిక వ్యవసాయంపై అధికారి కానీ మీడియా కానీ విచారించేందుకు సాహసించే పరిస్థితి లేదని తెలుస్తుంది దీనికి ప్రధాన కారణం ఆ భూస్వామి రాజకీయ నాయకులతో సంబంధాలను ఏర్పాటు చేసుకొని చుట్టుపక్కల గిరిజనులనే కాకుండా ప్రభుత్వ అధికారులతో పాటు మీడియాని సైతం భయభ్రాంతులను గురి చేసేందుకు తొందర అనుచరులను సైతం ఏర్పాటు చేసుకొని కార్పొరేట్ వ్యవసాయం కొనసాగించడం కోసం నేర్పు అటువంటి సందర్భాలలో ఎవరైనా అట్టి ప్రదేశాన్ని సందర్శించిన సందర్భంలో ముందుగా తమ అనుచరులు ఆ భూస్వామి పేరు హోదా పనితనం తో పాటు రాజకీయ నాయకులు పేర్లు చెప్పటంతో బడాబాబులు పెద్దపెద్ద మంత్రులు ఉండటం చూసిన అధికారులు యంత్రాంగం గాని మీడియా ప్రతినిధులు కానీ అటువంటి వేలకొద్దీ పోడు భూములలో ఆధునిక వ్యవసాయం రంగాన్ని ప్రచురించే ప్రయత్నం గానీ విచారించే ప్రయత్నం గానీ చేసిన సందర్భం లేదని యావత్తు అశ్వరావుపేట మండలం మొత్తం కూడా ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల స్పందించి వేల ఎకరాల పోడు భూములలో కార్పొరేట్ వ్యవసాయం చేస్తున్న భూస్వామిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు

# వైభవంగా శ్రీసీతారామచంద్రస్వామిమాస కళ్యాణం

తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో సిరసనగండ్ల శ్రీసీతారామచంద్రస్వామి కీ మాస కళ్యాణ్ అర్చకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యులు కెవిన్ రెడ్డి దంపతులు మరియు మాజీ నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు, బిజెపి నాయకులు భరత్ పాల్గొన్నారు. సీతారాముని సిరసనగండ్ల గ్రామం నుండి సిరసనగండ్ల అయోధ్య గుట్ట వరకు జనసంద్రతతో భారీగా ర్యాలీ నిర్వహించి ఊరేగింపు చేశారు అనంతరం సీతారామ ఆలయంలో సీతారాముడికి మాస కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, మాజీ ఎంపీపీ బాధగొని సాంబయ్య గౌడ్, ఎమ్మార్వో సునీత దంపతులు, గవర్నమెంట్ అధికారులు ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈరోజు శ్రీరామనవమి సీతారామ కళ్యాణానికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు రానున్నారు. కల్వకుర్తి శాసనసభ్యులు నారాయణరెడ్డి సీతారామచంద్రస్వామి కళ్యాణా బాధ్యతలను నిర్వహించనున్నారు. అలాగే నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, సందర్భంగా భక్తులు ఎక్కువగా అధిక సంఖ్యలో వస్తారని పోలీస్ శాఖ సిబ్బంది ప్రతిష్టంగా భద్రతలను నిర్వహించారు. ఇవి రెండు సీసీ కెమెరాలతో పాటు తెలంగాణ రాష్ట్రం నుంచి నలు మూలల మంచి భక్తులు అధిక



సంఖ్యలో ఆర్టిసి బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నాయి. ఇంకా భక్తులు ఎవరు వస్తువులను భక్తులందరూ జాగ్రత్త పరుచుకోవాలి, బాధ్యతగా వర్ణించాలి దొంగలు ఉంటారు జాగ్రత్త గా ఉండాలి అంటూ పోలీస్ శాఖ తెలుపుతుంది. అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బంది శిరసనగండ్ల ఆలయం చుట్టూ ఏర్పాటు ఉంటారు ప్రయాణికులు పాస్ ఉన్న వారికి మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుంది, పాస్ లేని వారికి కాలినడకన అలిపిరి మెట్ల ద్వారా నడుచుకుంటూ వెళ్లాల్సి ఉంటుందని పోలీస్ శాఖ తెలిపింది.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ నివాళులర్పించిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక: స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కలిసి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడు, దార్శనికుడు బాబూ జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు. అలాంటి మహానుభావుని ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావడమే ఆయనకు మనం ఇచ్చే గొప్ప నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# పోలీస్ పెట్రోల్ బంకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లకు శంకుస్థాపన డీజీపీ జితేందర్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 తెలంగాణ పత్రిక: వనపర్తి మండలం రాజపేట గ్రామ సమీపన శుక్రవారం రోజు పోలీస్ పెట్రోల్ బంక్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ జితేందర్, (ఐపీఎస్) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, పాల్గొనడం జరిగింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిజీపి జితేందర్ కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, శాలువా కప్పి పూలబొకేతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లా సాయుధ పోలీస్ కార్యాలయం ప్రారంభించిన డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన జిల్లా సాయుధ దళ పోలీస్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రారంభించారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో మరింత ముందుకు దూసుకుపోవడం జరుగుతుందని త్వరలో అక్రమాలకు తెర పడనుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మెగా రెడ్డి, ఎక్సైజ్ శాఖ, పర్యాటశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, జిల్లా అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారిగా సన్న బియ్యం పంపిణీ చేసిన- తెలంగాణ ప్రభుత్వం

## -సన్నబియ్యం పంపిణీ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ-పేదలకు పెద్ద దిక్కుగా దేశానికి మార్గదర్శకంగా మారిన సన్న బియ్యం పంపిణీ పథకం

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం కేంద్రంలో చంద్రాయన్ పల్లి గ్రామంలో ఎర్ర బసవమ్మ డీలర్ షాప్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఉదయం 8 గంటల 30 నిమిషాలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సురేష్ కొత్ర,సన్న బియ్యం పంపిణీ చేయడానికి వచ్చి పేద ప్రజలకు లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం ప్రజలకు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధగోని సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాంగ చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం, తెలంగాణలో 84 శాతం పేదలకు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రజలకు అందించడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయం చాలా గొప్ప నిర్ణయం. పేద ప్రజలకు బడుగు బలహీనులకు ఎప్పుడు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. తొందర్లోనే రేషన్ కార్డులు, రైతుబంధు, రెండు లక్షల రుణమాఫీ జరుగుతుంది. అలాగే ఉప్పు పప్పు చింతపండు కూడా త్వరలో తెలంగాణ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.అలాగే కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షుడు నారయ్య, మరియు జమ్ముల బాలచంద్రి మాట్లాడుతూ పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని దొడ్డు బియ్యం ప్రజలు వండుకొని తినలేక అమ్ముకోవడం గమనించి దానివల్ల దళారిలో పాలు అవ్వడం పిడిఎఫ్ దొడ్డు బియ్యం



లో అక్రమాలు జరుగుతుండడంతో అది గమనించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దేశంలోనే ఏ రాష్ట్రంలో చేపట్టని సన్న బియ్యం కార్యక్రమం తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేపట్టిన ముఖ్యమంత్రి మన ప్రాంతం ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఆఫీసు లక్ష్మమ్మ,బాదగోని వీరయ్య , సోప్పరి వెంకటయ్య, చిలికేశ్వర శంకర్, రేపని సాహదేవ్, బాధగోని వెంకటయ్య, జమ్మల శంకర్, బాలస్వామి, నరసింహ, కిరణ్, నిరంజన్, గెలవయ్య, శంకర్, బాలకృష్ణ, రామస్వామి, రుకునమ్మ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
## - చిట్యాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని 36, 37వ రేషన్ షాపులలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న తలంపుతో ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు దారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఆధునిక నమూనాగృహాన్ని సందర్శించే ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొద్దుతిరుగుడు ధాన్యం కొంటరా..! కొనరా..!

## - సిద్దిపేట జిల్లాలో పొద్దుతిరుగుడు కొనుగోళ్లు బంద్- ఏడు కేంద్రాల్లో నిలిచిన సేకరణ- జిల్లావ్యాప్తంగా 17,928 క్వింటాళ్లు కొనుగోలు- కేంద్రం టార్గెట్ పూర్తి- సేకరణకు ముందుకు రాని రాష్ట్ర ప్రభుత్వం- ఆందోళనలో రైతులు

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లాలో అధికారులు పొద్దుతిరుగుడు పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో మార్చిలో ఏడు పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం విధించిన టార్గెట్ మేర మాత్రమే పంటను కొనుగోలు చేశారు. కానీ, ఇంకా చాలామంది రైతుల సన్‌ఫ్లవర్ పంట కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంది. కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి పలుచోట్ల పంట తడిసిపోయింది. ప్రభుత్వ నిర్ణయం కోసం రైతులు కేంద్రాల వద్ద ఎదురు చూస్తున్నారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, సిద్దిపేట, తొగుట, చిన్నకోడూరు, బెజ్జంకి, హుస్నాబాద్, కట్కూర్‌లో మార్చిలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. జిల్లాలో 2 వేల మంది రైతులు 12 వేల ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంట సాగుచేశారు. జిల్లాలో 18,360 క్వింటాళ్ల సేకరణకు కేంద్ర ప్రభుత్వం టార్గెట్ ఇచ్చింది. జిల్లాలోని గజ్వేల్, తొగుట, చిన్నకోడూరు. బెజ్జంకి, కట్కూర్‌ల్లో ఇచ్చిన టార్గెట్ పూర్తవడంతో కొనుగోళ్లను అధికారులు నిలిపివేశారు. సిద్దిపేట, హుస్నాబాద్ కేంద్రాల్లో శుక్రవారం కొనుగోళ్లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు జిల్లాలోని 7 కొనుగోలు కేంద్రాల ద్వారా 1653 మంది రైతుల నుంచి 17,928 క్వింటాళ్ల పొద్దుతిరుగుడును క్వింటాల్‌కు రూ. 7,280 ధరకు కొనుగోలు చేశారు. ఇంకా ఏడు కేంద్రాల్లో కొనుగోళ్లకు పొద్దుతిరుగుడు సిద్ధంగా ఉంది. అయినా అధికారులు కొనుగోళ్లు చేయకపోవడంతో రైతులు రోడ్ల పైకొచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇటీవల తొగుట మండల కేంద్రంలో రైతులు పొద్దుతిరుగుడును రోడ్డుపై పోసి వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో షెడ్ కింద రైతులు పొద్దుతిరుగుడును అమ్మేందుకు తీసుకొచ్చి పెట్టారు.



ఇటీవల కురిసిన భారీ వర్షంతో షెడ్ కిందకు నీళ్లు రావడంతో తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేకాని తిరిగి పొద్దుతిరుగుడు కొనుగోళ్లు చేసే పరిస్థితి కనిపించడం లేదు. కొద్ది రోజులుగా రైతులు పొద్దు తిరుగుడును కేంద్రాలకు తెచ్చి పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో మరో ఆరువేల క్వింటాళ్ల పొద్దుతిరుగుడు కొనుగోలు చేయాల్సి ఉంది. కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు లేకపోవడంతో చాలామంది రైతులు ఇంటి వద్దనే పంటను ఉంచారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి రాగానే రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేస్తామని, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేశామని, ఇంకా జిల్లాలో పొద్దుతిరుగుడు కొనుగోలుకు సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు ఉన్నతాధికారుల ఆదేశాలు వెలువడగానే పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేస్తామని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక): నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సునీత లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సునీత లక్ష్మారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిరంతరం ప్రజల కోసం ప్రజాసేవ చేస్తున్న ప్రజా నాయకురాలు నర్సాపూర్ ఎమ్మెల్యే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌడిపల్లి అధ్యక్షులు రామాగౌడ్, నాయకులు దుర్గారెడ్డి, ప్రవీణ్, మహిపాల్ రెడ్డి, నవీన్ గుప్తా, కవిత అమర్ సింగ్, అల్మాపేట ఎల్లం, రాజు నాయక్, నరహరి, కిషోర్ గౌడ్, పోల నవీన్, సందీప్, బిస పురుషోత్తం, రవి సాగర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్తివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగుర్ల.



నల్లబెల్లి, ఏప్రిల్ 05 (తెలంగాణ పత్రిక) : నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు పెద్ద బోయిన బిక్షపతి తండ్రి ఎర్ర ఓదెలు శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని రైతు రుణ విమోచన కమిటీ మాజీ చైర్మన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగూర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు ముందుగా పార్దిపదేశంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట పర్టిలైజర్స్ అసోసియేషన్ నల్లవెల్లి మండల అధ్యక్షుడు కాసం మదన్మోహన్ రెడ్డి. కార్యదర్శి ఎండి హైమద్. కోశాధికారి మామిండ్ల శ్రీనివాస్. సభ్యులు సుర కంటి తిరుపతిరెడ్డి. గోనె వీరస్వామి. గోనె రాంబాబు. కర్ర కృష్ణారెడ్డి. శివరాత్రి శ్రీనివాస్. నాగేల్లి శ్రీనివాస్. అజ్మీర శోభన్. వక్కల మాదన్న. బోయిన పాపయ్య.తోపాటు స్థానికులు మాజీ సర్పంచ్ నానబోయిన రాజారం. బత్తిని మల్లయ్య. సట్ల శ్రీనివాస్. కోల లింగయ్య. తదితరులు పాల్గొన్నారు..

# సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఎప్రిల్ 05 (తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం గొల్లపల్లి మండల కేంద్రంలో రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అధికారులు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ. గత 10 సంవత్సరాల బి.ఆఎస్.ఎస్ పాలకుల అరాచక పరిపాలనకు చరమ గీతం పడే విధంగా రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందని,రాష్ట్ర ప్రజల ఆశాలు ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను కొనసాగించడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏబియ్యమైతే తింటున్నారో రాష్ట్ర ప్రజానీకం కూడా అదే బియ్యం తినాలన్న సంకల్పం తో ఒక్కో రేషన్ కార్డు పైన ఎంత మంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని, తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వనికి ధన్యవాదాలు తెలిస్తున్నామని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,500 గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను



అమలు చేయడం జరిగిందని,గత ప్రభుత్వంలో పాలకులు ప్రజలకు సన్నబియ్యం అందించాలన్న ప్రయత్నం కూడా చేయలేదని,మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది ఆన్నార్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నిశాంత్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారులు నిత్యానందం, తాసిల్దార్ వరంధన్, నాయబ్ తాసిల్దార్ వినోద్,ఆర్ ఐ జీవన్, డీలర్ గాజింగి రాజేశ్వరి, లంబ లక్ష్మణ్, మాజీ సర్పంచులు ఉప సర్పంచులు హరికిరణ్, వెంకటేష్ గౌడ్ , నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్, దాసరి తిరుపతి, మండల డీలర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులు- శ్రద్ధాంజలి ఘటించిన అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తాలో శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, డిఎస్పీడిఓ యం హమీద్, డిడబ్ల్యుఓ లక్ష్మీకాంత్ రెడ్డి, తహసిల్దార్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# క్యాసారంలో జైబాపు జైభీమ్ జైసంవిధాన్ పాదయాత్ర



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 05, (తెలంగాణ పత్రిక):జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డ్ క్యాసారం గ్రామంలో ఘనంగా జరిగింది. జై బాపూ జై భీమ్ జై సంవిధాన పాదయాత్ర, ప్రతిజ్ఞ ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టౌన్ ప్రెసిడెంట్ మోహనన్నగారి రాజు, మండల ప్రెసిడెంట్ సుఖేందర్ రెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సయ్యద్ బాబా, కప్ప భాస్కర్, వ%శీ%టరి కొండల్రెడ్డి, కప్ప శంకర్, మామిడి కృష్ణ, గాడిపల్లి శ్రీను, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి సంఘం యువ నాయకుడు తలకోక్కుల ప్రేమ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అక్కారం యాదగిరి, లక్ష్మణ్, యాదగిరి, కప్ప బాలరాజు, తోక స్వామీ, సుందరయ్య, సిరియాల్, పెద్ద మల్లయ్య గ్రామ ప్రజలు, పెద్దలు, యువత అందరూ కలిసి జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ జై కాంగ్రెస్ అంటూ ఈ ప్రోగ్రాంను విజయవంతం చేశారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలన్న విషయాన్ని గ్రామ ప్రజలకు పెద్దలకు అందరికీ మనవి చేస్తూ మరొకసారి అందరికీ వినిపించారు.

# ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి



కామారెడ్డి, ఏప్రిల్ 5, తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధికామారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు మరువలేనివని, అణగారిన వర్గాలకు ఆయన ఎంతో మేలు చేశాడని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం హక్కులను వినియోగించుకొని ఉప ప్రధానిగా దేశానికి తినలేని సేవలు చేసిన ఘనత జగ్జీవన్ రావు దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లపు శ్రీనివాసు, మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఎండి షమ్మీ, శంకర్ రెడ్డి, నిమ్మశంకర్ , శేఖర్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రావ్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , ఏప్రిల్ 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 5, 1908 లో బీహార్ రాష్ట్రం లోని భోకపూర్ జిల్లా చంద్వా గ్రామంలో శోభి రామ్ వాసంతి పుణ్య దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన జీవితం రాజకీయంగా వృద్ధి చెందిందని, క్విట్ ఇండియా పోరాటం, గ్రీన్ రెవల్యూషన్ వంటి పోరాటాల్లో పాల్గొన్నారు తెలిపారు. 1952 .56 సమాచార మంత్రిత్వ శాఖ, 1956.62 లో రైల్వే మంత్రిత్వ శాఖ, 1962.63 లో రవాణా, కమ్యూనికేషన్ శాఖలు నిర్వహించారని తెలిపారు. 1967.70 కాలంలో గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా హరిత విప్లవానికి నాంది పలికారని తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంట్రియన్ గా, 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు రాజీవ్ యువ వికాసం క్రింద యువత, అర్హులైన వారు యూనిట్ల స్థాపనకు ఈ నెల 14 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత నాలుగు నేలల క్రితం ప్రభుత్వం వసతి గృహాల మేనూ 40 శాతం.పెంచిందని, తద్వారా మంచి భోజనం విద్యార్థులకు అందజేయడం జరుగుతున్నద్ తెలిపారు. ప్రతి ఇన్స్టిట్యూట్ కు ఒక అధికారిని నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించి నివేదికలు సమర్పించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని, జిల్లాలో 60 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఎంపీ గా, ఉప ప్రధానిగా పనిచేశారని, రాజకీయంగా ఉన్నతిదయ్యాడని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో శాఖ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పలువురు పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీఓ వీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుంది

## కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




కామారెడ్డి ఏప్రిల్ 5 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధిరాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు ముందుకు వెళ్లాలని బిజెపి కి లింగం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలిసే విధంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేపు ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో పార్టీ జండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అంతే కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పక పోటీ చేయాలనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలనీ సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారనీ, స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుందనీ అందుకే ప్రతి ఒక్కరూ పోటీ చేసి గెలిచి ప్రజలకు మరింత పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు.



# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి ఏప్రిల్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కమ్మరిగల్లి, బట్టు గల్లి, కాకర్ల గల్లి, కుంబాల గల్లీ నివాసులతో కామారెడ్డి పట్టణ %జ×% చంద్రశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పోలీసులు వార్డు ప్రజలకు నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ మోసాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేసి ప్రమాదంలో చిక్కుకొవద్దని బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని తెలిపారు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ల వల్ల యువత అప్పుల పాలై ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని తెలిపారు సైబర్ క్రైమ్, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ల వల్ల కలిగే నష్టాలను వార్డు ప్రజలకు, యువకులకు వివరిస్తూన్న పోలీసులు సిబ్బంది ప్రవీణ్ గౌడ్, అనిల్ రెడ్డి, మురళి కృష్ణ ఇట్టి కార్యక్రమంలో నాయకులు గెరిగంటి లక్ష్మీనారాయణ మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రంలో మల్టీలెవల్ మోసాల జోరు..



హైదరాబాద్: రాష్ట్రంలో మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలు మళ్లీ పెరుగుతున్నాయి. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్‌కేర్, గృహోపకరణాలు, క్రిప్టో కరెన్సీ అమ్మకాల పేరిట పిరమిడ్ తర హాలోఈ మోసాలు జరుగుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని, ఎంత మంది ఏజెంట్లను చేర్పిస్తే అన్ని రివార్డు లు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశచూపు తున్నారు. దీంతో ముందూ వెనుకా ఆలోచించకుండా ఎంతో మంది అత్యాశకు పోయి భారీగా నష్టపోతున్నారు. ఇలాంటి ఉదంతాలు నానాటికీ పెరుగుతుం డటంతో మల్టీలెవల్ మారెటింగ్ మోసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. సైబర్ మోసగాళ్ల కొత్త పన్నాగం: సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన గొలుసుకట్టు వ్యాపారం పేరుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు గుప్పించి అమాయకులను మోసగిస్తున్నట్టు తెలుస్తున్నది. మల్టీలెవల్ మారెటింగ్ సీములను నడిపే కేటుగాళ్లలో చాలా మంది విదేశాల్లోనే ఉండి పిరమిడ్ రాకెట్‌ను నడుపుతున్నారని, భారీ లాభాలతోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల వేస్తున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు చెప్తున్నారు.